ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, జూలై 19, 2007

12 వ శా. స. XI స. వాల్యూం -- VII నంబరు --4

శక సంవత్సరము - 1929, ఆషాఢం - 28

**THURSDAY, THE 18th JULY, 2007**

**12 L.A. XI S. VOL-- VII No. - 4**

28 - Ashadh, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

---------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదకొండవ సమావేశము : నాల్గవ రోజు)**

**గురువారము, జూలై 19, 2007**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)
5. ప్రభుత్వ బిల్లులు
    1. 2007, ఆంధ్రప్రదేశ్ ఆరాధన లేదా ప్రార్థన స్థలములలో అన్యమత ప్రచార (నిషేధం ) బిల్లు
    2. 2007, హైదరాబాద్, నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినవి)
6. లఘుచర్చ

    ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై

-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri N. Amarnath Reddy garu and others regarding rally by the Congress party workers on Tirumala against the regulations of the T.T.D., is disallowed.

Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding hardship of ryots due to non provision of remunerative price for sweet lemon crop in Telangana area, is disallowed.

Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding hardship of ryots for non provision of remunerative prices and marketing facilities for their fruit produce like sweet lemon, orange and other fruits, is disallowed.

Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding measures to be taken for provision of remunerative prices and marketing facilities for the agricultural produces like sweet lemon, orange, etc, is disallowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding lack of progress in the investigation and magisterial inquiry into the murder case registered against Ahmedabad Police Officer Narendra Kumar Amin, for shooting down a youth Mujahid Saleem Islahi in front of D.G.P's Office in Hyderabad on October, 31, 2004, is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding measures to be taken for provision of minimum facilities in various student hostels in the State, is disallowed.

Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding taking up of four lines road from Karimnagar to Nizamabad via Metpalli, is disallowed.

All the Hon'ble Members are requested to use the other option which are available.

(Interruptions from TDP Members)

‘‘ తిరుమలలో అపచారం, రాష్ట్రానికి కాంగ్రెస్సే గ్రహచారం

తిరుమలేశునికి శఠగోపం

కాంగ్రెస్‌కి బాసటగా నిలిచిన టిటిడి., ఛైర్మన్‌ని తొలగించాలి

తిరుమల దోషులను శిక్షించాలి

తిరుమల దైవసన్నిధి, కాంగ్రెస్ జాతరలకు వేదిక ‘‘

( పై విధంగా రాసిన ప్ల-కార్డులను పట్టుకొని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః జనార్ధనరెడ్డి గారూ, మీరు వినండి. మీరు ఇచ్చిన ఎడ్జెర్న్‌మెంట్ మోషన్‌ను డిస్‌అలౌ చేస్తున్నాను. అక్కడి పవిత్రత కాపాడే బాధ్యత వుంది. Yes, Minister garu, have you got anything to add on the issue?

( అంతరాయం )

( టిడిపి., ఛైర్మన్ మీద యాక్షన్ తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు నినాదాలు చేయసాగారు )

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః సర్, నిన్నటి రోజున తిరుమల వెళ్లేటప్పుడు అక్కడ క్రాకర్స్ పేల్చినారు అని, అక్కడి శాంక్టిటీ దెబ్బతిన్నదని మాకు ఇన్‌ఫర్‌మేషన్ వస్తూనే వెంటనే అక్కడ కేసు బుక్ చేయడం జరిగింది. ఆరుగురిని అరెస్ట్ చేయడం జరిగింది including that youth Congress President. దానిని ఏ మాత్రం ఎంకరేజ్ చేసే పరిస్థితి లేదు. వాటిని చట్టపరంగా తీసుకోవడం జరిగింది.

( అంతరాయం )

( టిడిపి., ఛైర్మన్ మీద యాక్షన్ తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు నినాదాలు చేయసాగారు )

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, ఈ సభకు ఎస్యూర్ చేస్తున్నాను. అక్కడ తిరుమలలో శాంక్టిటీ ఏదైతే వుందో, దానిని నూటికి నూరుపాళ్లూ ప్రొటెక్ట్ చేస్తాము. ఎవరినీ కూడా ఉపేక్షించే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకర్ ః వెంకట రెడ్డి గారూ, బత్తాయి పండ్ల గిట్టుబాటు ధరపై చర్చ కావాలని మీరు అంటున్నారు. You want a discussion on that. దానిపైన మీరు నాకు నోటీసు ఇవ్వండి, I will examine the provisions and take appropriate action.

(Interruptions)

You want to have a discussion on that. So to have a discussion on that, while your adjournment motion is disallowed, you always have the provision of other Rules wherein a discussion can be taken up. If you meet me under a different rule I will examine and see that it comes up for discussion.

(Interruptions)

విజయరామారావు గారూ, వెంకట రెడ్డి గారూ, నోముల నర్శింహయ్య గారూ ఈ అంశము పైన క్వొశ్చన్ అవర్ వుంటుంది. బత్తాయి పండ్లు, మిగతా హార్టికల్చర్ ప్రొడక్ట్స్ పైన మీరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. Whether you want a statement, whether you want a discussion, you meet me in my chambers I will sort it out. In what form the issue has to be taken up, I will sort it out.

(Interruptions)

Will you please listen to me. Whether you want a statement, whether you want a discussion, you please meet me I will sort it out. Now kindly cooperate. ఈ అంశం పైన మీరు చర్చ కావాలని అంటున్నారు. వెంకట రెడ్డి గారూ, నర్శింహయ్య గారూ ఇప్పుడు మీరు ఈ అంశం పైన చర్చ కావాలని అంటున్నారు. హార్టికల్చర్ ప్రొడక్ట్స్‌కు సంబంధించి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. Immediately on the adjournment motion understanding the gravity/sanctity of it, the Minister has responded. Now we will leave it there.

(Interruptions)

Whether it is a statement or discussion it has to be sorted out.

(Interruptions)

We will sort it out. I have acknowledged it. Now we will leave it there.

(Interruptions)

What form it has to be taken up we will decide.

(Interruptions)

Owaisi saab in your matter, you can give me a notice or if you want to raise it again in Zero Hour you have the option of raising it, for which the Minister will send the reply to it. You have the options available,

(Interruptions)

One minute. I have called the Minister.

(Interruptions)

Will you please listen to me. మీరు దయచేసి వినండి. హౌస్‌ను ఆర్డర్‌లో తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. తిరుమలలో జరిగిన సంఘటనపై మినిష్టరు గారు స్పందించి చెప్పారు. దానిపై చర్చ కావాలంటే, యాక్షన్ కావాలంటే మీరు నాకు నోటీసు ఇవ్వండి. దానిని చర్చకు తీసుకువద్దాము. Janardhan Reddy garu, I have asked the Minister to react to it. Minister garu anything more you want to add?

( బత్తాయి పండ్ల గిట్టుబాటు ధరలపై ప్రభుత్వం చేత స్టేట్‌మెంట్ ఇప్పించాలంటూ శ్రీ నోముల నర్సింహయ్య గారు డిమాండ్ చేయసాగారు )

ఇప్పుడు మీకు బత్తాయి పండ్ల పైన స్టేట్‌మెంట్ కావాలనా లేదా చర్చ కావాలనా? నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డి గారూ, విజయరామారావు గారూ ఇప్పుడు మీరు లేవనెత్తిన అంశాన్ని ఏ రూపంలో సభలో చర్చించాలనే దాని గురించి నేను మీతో మాట్లాడి I will decide. అది ఏ పద్ధతిలో టేకప్ చేయాలనేది నేను నిర్ణయం చేస్తాను.

(Interruptions)

శ్రీ యన్. రఘువీరారెడ్డి : ఇది నా అప్పీల్ సార్. చాలా ప్రముఖమైనటువంటి విషయాలు వున్నాయి. క్వొశ్చన్ అవర్ వుంది. భూములకు సంబంధించి ఇంకా డిస్కషన్ కొనసాగించవలసిన అవసరముంది. ఇంకా చాలా ఇస్యూలు వున్నాయి. ఈ విధంగా సభా సమయాన్ని వేస్ట్ చేసుకోవడం ఏ మాత్రం సరైంది కాదు సర్. అక్కడి దేవాలయం పవిత్రతను కాపాడే బాధ్యత మాదే అని ఇదివరకే చెప్పాను. దాని మీద చర్య కూడా తీసుకున్నాము. కనీసం దేవస్థానానికి సంబంధించి కూడా రాజకీయంగా లబ్ది పొందాలని వీళ్లు ఈ విధంగా చేయడం ఏ మాత్రం క్షంతవ్యం కాదు సర్. మేము ఇప్పటికే చర్య తీసుకున్నాము. ఆరుగురి మీద కేసు కూడా పెట్టాము, అరెస్ట్ కూడా చేశాము. They are in judicial custody. ఏమీ ఉపేక్షించే సమస్య లేదు. దీనివల్ల రాజకీయంగా లబ్ది పొందడానికి ప్రయత్నం చేయడం సరైంది కాదు.

( బత్తాయి రైతులను ఆదుకోవాలంటూ శ్రీ నాయిని నర్సింహారెడ్డి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు గవర్నమెంట్ యాక్షన్ తీసుకుందని చెప్పారు. Government said they have taken action. దీనిపైన ఫర్‌దర్‌గా చర్చ కావాలంటే మీరు నాకు నోటీసు ఇవ్వండి. I will allow. ప్రభుత్వం తీసుకున్న యాక్షన్ చెప్పారు. మీరు ఫర్‌దర్‌గా యాక్షన్ కావాలని అంటున్నారు. మీకు ఇంకా

ఫర్దర్‌గా ఏమి కావాలని అంటున్నారో మీరు నాకు నోటీసు ఇవ్వండి, we will take it up. ఇప్పుడు మీరు ఏమి కావాలని అనుకున్నారో అది ఒక నోటీసు ఇవ్వండి. నోటీసు ఇస్తే I will take it up. నేను తీసుకుంటాను.

(Interruptions)

Please go back to your seats. I request all of you kindly go back.

(Interruptions)

The House is adjourned for 15 minutes

(Then the House adjourned at 8.43 am for fifteen minutes)

(విరామానంతరం సభ ఉదయం 9.20 నిముషములకు తిరిగి ప్రారంభమైనది)
(గౌరవసభా పతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: You can avail this during the Zero hour. We will take it up then.

SRI AKBARUDDIN OWAISI (Chandrayan Gutta) Let a word come from the Government, Sir.

మిస్టర్ స్పీకర్: విజయరామారావు గారు, నోముల నర్సింహయ్య గారు, వెంకట్‌రెడ్డి గారు బత్తాయిపళ్ల గిట్టుబాటు ధర పై అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దాని పై ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది. అమర్‌నాథ్ రెడ్డి గారు టి.టి.డి లో జరిగిన సంఘటన మీద ఏదైతే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారో దాని పై కూడా ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది.

(అంతరాయం)

స్టేట్‌మెంట్ ఎప్పుడు ఇస్తారో మీకు చెప్పాను కదా. జనార్ధన్ రెడ్డి గారు, లోపల చెప్పాను నేను. We have decided. ఈ రెండు అంశాల పైన ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది. నేను చెప్పాను కదా. I said today or tomorrow. We have decided.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, వివరాలు తెప్పించుకొని మేము స్టేట్‌మెంట్ చేస్తాము. అలాగే, బత్తాయి పళ్ల గిట్టుబాటుధరకు సంబంధించి కూడా స్టేట్‌మెంట్ ఇస్తాము. తప్పకుండా స్టేట్‌మెంట్ ఇస్తాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: తెలుగు దేశం పార్టీ తరపున డిప్యూటి లీడర్ వచ్చి మాట్లాడారు. మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ చేస్తామని ఒప్పుకున్నారు. మీరు స్టేట్‌మెంట్ అడిగారు, వారు ఒప్పుకున్నారు. You wanted a Statement. స్టేట్‌మెంట్‌కి వారు రడీ అయ్యారు. At the earliest అని అన్నారు. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది. అన్ని వివరాలు తెప్పించుకొని స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

సభలో మంత్రి గారు చెప్పారు. స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు. ఇందులో రెండవ అభిప్రాయమే లేదు. మేరు స్టేట్‌మెంట్ కావాలని అన్నారు. వాళ్లు స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు. స్టేట్‌మెంట్‌కి సంబంధమున్న మంత్రి గారే చెప్పారు. ఏ శాఖకు సంబంధించినదో, ఆ ఇన్సిడెంట్ ఎవరి పరిధిలోకి వస్తుందో ఆ మంత్రి గారే చెప్పారు. పూర్తి వివరాలు తెప్పించుకొని స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు. వాళ్లు ఒప్పుకున్నారు. మీరు స్టేట్‌మెంట్ కావాలని చెప్పారు. ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపించారు. మంత్రి గారు మాట్లాడారు. He has agreed for a Statement.

అన్ని వివరాలు తెప్పించి స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. They will make a Statement. Please go back. That is enough. లోపల ఒక ఒప్పందం అయ్యింది. ఆ సంఘటన పై స్టేట్‌మెంట్ అడిగారు.

ప్రభుత్వం ఒప్పుకుంది. స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. ఇమ్మీడియేట్‌గా వివరాలు తెప్పించుకొని స్టేట్‌మెంట్ చేస్తామని అన్నారు. They have to get information.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: సార్, మేము తీసుకున్న చర్యల గురించిన వివరాలు సభలో పెట్టాము. వాళ్లు ఆందోళన చెందుతున్నారని మీరు లోపలకు పిలిచారు. వాళ్లు స్టేట్‌మెంట్ అడిగారు. స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పాము. వివరాలు తెప్పించుకొని స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పాము. ఈరోజు వీలైతే ఈరోజు లేదంటే రేపు స్టేట్‌మెంట్ ఇస్తామని క్లియర్‌గా చెప్పాము. అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. అక్కడ ఒప్పుకొని మళ్లీ రాద్ధాంతం చెయ్యడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్: That is fine now. ఇప్పుడే మినిస్టర్ గారు చెప్పారు. వివరాలు తెప్పించుకొని స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. Procedure has to be adopted. ఈరోజు వీలైతే ఈరోజు లేదంటే రేపు సబ్మిట్ చేస్తామని చెప్పారు. What more do you want? మీరు అడిగారు, వాళ్లు ఒప్పుకున్నారు. Let the House continue. ఈరోజే స్టేట్‌మెంట్ చేస్తామని అన్నారు. ఈ విధంగా పట్టింపు ఉంటే హౌస్ నడవదు. I am telling you. ఇష్యూ రెయిజ్ చేశారు. మినిస్టర్ గారు రియాక్ట్ అయ్యారు. ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచాము. స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. This will not be tolerated. ఒప్పందం అయ్యింది మనకు. వివరాలు వస్తే ఈరోజు లేదంటే రేపు చేస్తామని అన్నారు. You should be satisfied.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇష్యూ ఏమిటంటే, అత్యంత దురదృష్టకరమైన సంఘటన తిరుమల కొండ పై జరిగింది. దాంట్లో భిన్నమైన అభిప్రాయం లేదు. సంఘటన జరిగిన వెంటనే అక్కడున్నటువంటి పోలీసులు వారిని అరెస్ట్ చేసి, కేస్ బుక్ చెయ్యడం జరిగింది. రెండవది, పార్టీ పరంగా ఒక యువజన కాంగ్రెస్ నాయకుని గురించి ఏ విధమైన చర్య తీసుకోవాలని పార్టీ కూడా ఆలోచిస్తుంది. ఇలాంటివి జరగొచ్చు, ఇదివరకూ జరిగాయి, ఇక ముందు జరుగుతాయని పొలిటికల్ పార్టీస్ గాని, ప్రభుత్వం గాని షెల్టర్ తీసుకోవడం తప్పు. జరిగినటువంటి సంఘటను పార్టీకి అతీతంగా ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుంది.
ఉ.9-30

దయచేసి అర్థం చేసుకోండి. నేను మనవి చేసేదొకటే. మనకున్న కొద్ది సమయాన్ని ఇలా వృ థా చేసుకొని అంశాలు చర్చించడానికి సమయం, రోజులు చాలలేదని, ఇస్యూలు చర్చకు రాలేదని అనుకొని ఏమి ఉపయోగం? స్పీకర్ గారి ఛాంబర్‌లో నలుగురు కూర్చుని స్టేట్‌మెంట్ చేయాలనే అభిప్రాయానికి వచ్చారు. స్టేట్‌మెంట్ చేయాలి కానీ ఊరికే బేస్ లేకుండా ప్రెస్ రిపోర్టుల ఆధారంగా చేయడం కరెక్ట్ కాదు. సంబంధితుల నుంచి రిపోర్టు తెప్పించి, ఆ రిపోర్టు ఈవేళ వస్తే రేపటివరకు వాయిదా వేయవలసిన అవసరం లేదు. అలా వాయిదా వేయం .

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వారిని పూర్తి చేయనివ్వండి. Let him complete.

శ్రీ కె.రోశయ్య: సర్, ఒకరు మాట్లాడితే నేను ఏమైనా మాట్లాడగలుగుతాను గానీ.........

(కాపాడాలి, కాపాడాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్ః వారిని చెప్పనివ్వండి. Please go back to your seats. Let him inform the House. ఈ సభలో స్టేట్‌మెంట్ ఎప్పుడు, ఎలా చేయాలనే విషయంలో వివరాలు ఇచ్చే ప్రయత్నంలో మంత్రిగారున్నారు. Let him complete that. What is happening here? ఏం కావాలి మీకు. I am sorry it cannot go on like this. ఔనండీ, వారు స్టేట్‌మెంటే చేస్తామంటున్నారు. The statement should come with facts.

(కాపాడాలి, కాపాడాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు)

వివరాలన్నీ ఈ రోజే వస్తాయి, స్టేట్‌మెంట్ చేస్తామంటున్నారు. లేకపోతే రేపు చేస్తామంటున్నారు. If possible, today only.

(కాపాడాలి, కాపాడాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు)

ఛాంబర్‌లో అగ్రిమెంట్ అయిన తరువాత ఇంకా ఇబ్బంది ఏమిటి? మీరు మాట్లాడిన తరువాత వారు స్టేట్‌మెంట్ చేయడానికి ఒప్పుకున్నారు. చేస్తామంటున్నారు. వివరాలు వస్తే ఈరోజు చేస్తామంటున్నారు, లేకపోతే రేపు పొద్దున చేస్తామంటున్నారు.

(కాపాడాలి, కాపాడాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు)

What more do you want? I am sorry, this is not the way. You have agreed in fact. I will call all the Floor Leaders again and explain. ఈ విధంగా సభ నడవడం బాగుండదు. I will call all the Floor Leaders to my Chambers.

The House is adjourned for another fifteen minutes.

(The House adjourned at 9.33 a.m. for fifteen minutes.)

( సభ తిరిగి ఉదయం 9.53 నిముషములకు ప్రారంభమైనది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, సంబంధిత మంత్రిగారు ఇవాళ మధ్యాహ్నం స్టేట్‌మెంటు ఇస్తారు. ఆ స్టేట్‌మెంటు ప్రకారం చర్య తీసుకుంటాము.

جناب اکبرالدین اویسی۔ اسپیکر صاحب! کل ہم نے جو issue اٹھایا تھا اس کا کیا ہوا؟

MR. SPEAKER: Owaisi saheb, regarding your issue, I will request the Hon'ble Minister for Home to meet me in my chambers.

جناب اکبرالدین اویسی۔ اسپیکر صاحب! مسجد میں بم دھماکہ ہوا، ہوم منسٹر صاحب نے کوئی statement نہیں دیا۔

Then I will arrange a meeting and we will try to resolve the matter.

కిషన్‌రెడ్డిగారు, మీ హాస్టల్సు ఇస్యూ కూడా నేను మీకు లోపల చెప్పాను. You give me notice. దానిని ఏదో రూపంలో అడ్మిట్ చేయిస్తాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### బాలాజీ గిరిజన పబ్లిక్ పాఠశాలలను నెలకొల్పుట

ప్రశ్న నెం. 21(8005)

శ్రీ సిహెచ్.వంశీకృష్ణ (అచ్చంపేట) – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తిరుమల తిరుపతి దేవస్థానాల (టి.టి.డి.)ఆధ్వర్యంలో బాలాజి గిరిజన పబ్లిక్ పాఠశాలలు ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద వున్నాయా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ జె.రత్నాకరరావు):**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: వంశీకృష్ణ,

(సంబంధిత సభ్యుడు సభలో లేరు )

( No supplementaries )

**పటాన్ చెరువు మండలం, ఐలాపూర్ గ్రామంలోని**
**సర్ఫ్ –ఇ–ఖాజ్ భూమిని పరిరక్షించుట**

ప్రశ్న నెం .7741

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట) – గౌరవనీయులైన రెవెన్యూ సహాయ, పునరాంవాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) మెదక్ జిల్లా, పటాన్‌చెరు మండలం, ఐలాపూర్ గ్రామంలో సుమారు 1200 ఎకరాల సర్ఫ్-ఇ-ఖజ్ భూమి ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆ భూములను అనేక సంవత్సరాలుగా స్వాధీనంలో ఉంచుకున్న రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఎకరానికి సుమారు 50 లక్షల విలువగల ఆ భూములు ప్రస్తుతం ఏదశలో ఉన్నాయి?

ఈ ) ఆ భూములను సంరక్షించడానికి తీసుకుంటున్న చర్య లేమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ) అవునండీ, పటాన్‌చెరు మండలంలోని ఐలాపూర్ గ్రామం ఒక సర్ఫ్ ఐ ఖజ్ గ్రామం ఆ గ్రామం మొత్తం విస్తీర్ణం 1263.21 ఎకరాలు. ఇది సర్ఫ్ ఇ ఖస్ భూమి.

ఆ) ఐలాపూర్ గ్రామంలోని మొత్తం భూమి అంటే 1263.13 ఎకరాలను ప్రభుత్వ కస్టడీలోకి తేవలసిందిగా, చాలా కాలంగా భూములను సాగుచేస్తున్న వ్యక్తులకు పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయవలసిందిగా 11.3.2005 తేదీ గల ఉత్తరువు ఎఫ్/6027/03లో మెదక్ జాయింట్ కలెక్టరు ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, అర్హతను బట్టి కొంది మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయడమయింది. ఈలోగా, 11.3.2005 తేదీ గల మెదక్ జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కొన్ని రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి గౌరవ హైకోర్టు యదాస్థితి ఉత్తర్వులను జారీ చేసింది. గౌరవ హైకోర్టు యదాస్థితి ఉత్తర్వులను జారీ చేసినందున రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేసే ప్రక్రియను నిలిపి వేయడమయింది.

ఇ) ప్రస్తావనలోని భూమలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన యదాస్థితి ఉత్తర్వుల పరిధిలోకి వస్తాయి.

ఈ ) మొత్తం 1263.21 ఎకరాల భూమి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన యథాస్థితి ఉత్తర్వుల పరిధిలోకి వస్తుంది. అందువల్ల, భూముల చుట్టూరా కంచెవేయడం, సైన్‌బోర్డులను పెట్టడం ద్వారా ఆ భూములు ఆక్రమణలను గురి కాకుండా సంరక్షించడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడమవుతున్నది.

శ్రీ టి.హరీష్‌రావు: అధ్యక్షా, ఇది దాదాపు 1200 కోట్లరూపాయలు విలువైనటువంటి భూమి. మంత్రిగారు సమాధానం పూర్తిగా అవాస్తవంగాను ఈ సభ ను తప్పుదోవ పట్టించే విధంగా వున్నది.

మంత్రిగారు ఈ 1263 ఎకరాలు పూర్తిగా గవర్నమెంటు ల్యాండ్ ఇది గవర్నమెంటు హ్యాండ్ఓవర్ చేసుకోవాలి. గత 2 సార్లు హైకోర్టు జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది. 1994లో ఒకసారి తరువాత ఫుల్‌బెంచి 1998లో ల్యాండ్ మొత్తం గవర్నమెంటు హ్యాండ్ఓవర్ చేసుకోవాలని స్పష్టంగా రెండు సార్లు జడ్జిమెంటు ఇచ్చి డైరక్షన్ జాయింట్ కలక్టర్ గారికి ఇవ్వడం జరిగింది. దాని మీద జాయింట్ కలక్టర్ కూడా వారియొక్క వాదోపవాదాలు విన్న తరువాత ఈ మొత్తం భూమి ప్రభుత్వానిదే హ్యాండ్ఓవర్ చేసుకోవాలని తాసీల్ద్దార్‌కి చెప్పడం జరిగింది. అయితే మంత్రిగారు ఏమంటున్నారు అంటే భూమి మొత్తం కూడా మేము కంచెవేశాము హ్యాండ్ఓవర్ బోర్డు కూడా పెట్టామని చెబుతున్నారు. అసెంబ్లీ నుంచి కేవలం 25 కిలోమీటర్ల దూరంలో ఆ భూమి ఉన్నది. నేను మంత్రిగారిని కోరుతున్నాను ఇప్పుడు అసెంబ్లీ అయిన తరువాత ఈ రోజే మీతోబాటు వెళదాము, ఈ రోజు భూమి లో కబ్జాదారులు ఉన్నారు. అక్కడ గెస్టు హౌస్‌లు కట్టుకున్నారు. ప్రయివేటు వాళ్ల చేతుల్లో ఆ భూమి ఉన్నది. ఆ భూమిని ప్రభుత్వం రక్షించడంలో పూర్తిగా విఫలమై పోయింది. ఆ భూమిలో మొత్తం కబ్జాదారులు, కొంతమంది పెద్ద పెద్ద రాజకీయ నాయకులు అధికార పార్టీ, ప్రతిపక్షపార్టీకి చెందినటువంటి వాళ్లు, కబ్జాదారులు ఉన్నారు. భూమి మొత్తం కూడా ప్రభుత్వానిది, ప్రజలకు సంబంధించిన భూమి, 2 సార్లు హైకోర్టు చెప్పిన తరువాత జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన తరువాత కూడా ఏ మాత్రం ప్రభుత్వం నుంచి పట్టింపు లేకపోవడంవల్ల జాయింట కలక్టర్ ఆర్డర్‌ను వాళ్లు చాలెంజి చేస్తే కోర్టుకు పోయిన తరువాత భూమి గవర్నమెంటు కబ్జాలో ఉండాలి కాని ప్రభుత్వ చేతుల్లో ఒక ఎకరా భూమి కూడా లేదు. మొత్తం భూమి ప్రయివేటు కబ్జాదారుల చేతుల్లో వున్నది. నేను మంత్రిగారిని కోరుతున్నాను మీరు ప్రభుత్వం కబ్జాలో వుందని మీరు అంటున్నారు. ఈ రోజు ఆ భూమి దగ్గరకు వెళ్దాము, గెస్టుహౌస్ ప్రయివేటు వాళ్లు ఉన్నట్లయితే మంత్రిగారు దానికి ఏమిని చెబుతారు సూటిగా సమాధానం చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికైన 2 సంవత్సరాల నుంచి హైకోర్టు ఈ భూమిని స్టే వెకేట్ చేయడంలో ప్రభుత్వం పర్స్యూ చేయడం లేదు. స్టే వెకేట్ చేయించి ఈ 1200 ఎకరాలలో ఉన్న భూకబ్జాదారులను తొలగించి తక్షణమే హ్యాండ్ఓవర్ చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, 11.3.2005తేదీన మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ భూమి స్వాధీనం చేసుకోవలసిందిగా పటాన్‌చెరువు తాసీల్‌దార్‌గారిని ఆదేశిస్తూ 1992 పహానీ ఎవరైతే గ్రామస్థులు భూమిని కల్గిఉన్నారో వారికి పట్టా ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. తాసీల్‌దారు దానిని అమలు చేశారు. తాసీల్‌దారు172.12 ఎకరాల భూమి, 129.9 ఎకరాల భూమి, 121 మంది రైతులకు జి.ఒ.నెం .1724 ప్రకారంగా పట్టా ఇవ్వడమైనది. జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులుపై విద్యుత్ ఎంప్లాయిస్ కోపరేటివ్ సొసైటీ, హైద్రాబాదు, ఇతరులు హైకోర్టులో రిట్‌పిటీషన్ నెం .9510/5 అలాగే 1193/5 పిటీషన్లు వేయగా దీనితో మరో ఐదుగురు రిట్‌పిటీషన్‌లు వేస్తే అప్పుడు హైకోర్టు ఇచ్చిన స్టాటస్‌కో అమలు చేయమని ఇంటీరియం ఆర్డర్ హైకోర్టు ఇచ్చింది. ఆ ఇంటీరియం ఆర్డర్ ప్రకారం మెయిన్‌టైన్ చేయవలసిన అవసరం ఇప్పుడు ప్రభుత్వ అధికారుల మీద వున్నది. దాని మేరకు స్టేటస్‌కో అమలు చేయడానికి ఏమైనా ఇబ్బందలు వుంటే అవి అన్ని పరిశీలన చేయమని చెబితే స్టేటస్‌కో అమలుచేసే అటువంటి ప్రయత్నం ప్రభుత్వ అధికారులు చేస్తున్నారు. ఫర్దర్ జడ్జిమెంటు కోసం వెయిట్ చేస్తున్నాము. జడ్జిమెంటు వచ్చిన వెంటనే ఆ జడ్జిమెంటు ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది జడ్జిమెంటు అమలు చేసేటటువంటి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, 11.3.05 జాయింట్ కలక్టర్‌గారు ఇచ్చిన ఉత్తర్వులు మేరకు తాసీల్‌దార్‌గారు భూమిని హ్యాండ్ఓవర్‌చేసుకున్నారు. రైతులు అందరు ఎస్.సి., ఎస్.టిలు 129 ఎకరాలువాళ్లకు

ఇచ్చి మిగతా భూమి వాళ్లు హ్యాండ్ఓవర్ చేసుకున్నట్లయితే ఈరోజు స్టాట్స్కో ప్రకారం ఆ భూమి ప్రభుత్వ ఆదీనంలో ఉండాలి. నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. ఆ భూమి ప్రభుత్వ ఆధీనంలో వున్నదా, భూకబ్జాదారుల ఆధీనంలో వున్నదా. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వం హ్యాండ్ఓవర్ చేసుకుంది ప్రభుత్వ ఆధీనంలో వుంది అంటున్నారు. నేను అంటున్నాను ఆ భూమి ప్రభుత్వ ఆధీనంలో లేదు. అక్కడ గెస్టుహౌస్ కట్టుకొని కంచెలు వేసుకొని భూకబ్జాదారులు ఉన్నారు అని మేము అంటున్నాము. మళ్లీ మేము మంత్రిగారికి సవాలు విసురుతున్నాను. ఇప్పుడే ఇక్కడ నుంచే వెళదాము ఆ భూములు ప్రయివేటు వాళ్ల కబ్జాలో ఉన్నట్లయితే మంత్రిగారు దానిని ఎప్పటివరకు వెకేట్ చేయిస్తారు. దానికి బాధ్యులైన అధికారుల మీద చర్య తీసుకుంటారా? అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులు కొంతమంది అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై ఆ భూమిని వాళ్లకి కట్టబెట్టారు. మీకు చిత్తశుద్ధి ఉన్నట్లయితే తక్షణమే వాళ్లను ఖాళీ చేయించండి.

ఉ.**10.00**

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, హై కోర్టు స్టేటస్కో ఆర్డర్ ఇచ్చింది కాబట్టి ఆ నాటికి ఎవరి స్వాధీనంలో వుందో ఆ స్టేటస్కోను మెయిన్టైయిన్ చేయాల్సిన బాధ్యతఅధికారుల మీద వుంటుంది. అధికారులు ఆ విధంగా మెయిన్టెయిన్ చేస్తున్నారు. ఏమైనా వయొలేషన్స్ వుంటే తప్పకుండా వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులు ఏదైనా స్పెసిఫిక్గా తెలియజేస్తే దానిపై తగు చర్య తీసుకునే ప్రయత్నం చేస్తాము. ఇంప్లిమెంట్ చేయాలంటే హై కోర్టు ఆర్డర్ వున్నందున వారిని తొలగించటానికి వీలుపడదు. ఫర్దర్ డైరెక్షన్ ఎప్పుడు వస్తుందో అంతవరకు ఓపికపట్టాలని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెంబర్ 7884 (23) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేయబడింది.**

## పరిశ్రమల నుండి వసూలు చేసిన పన్నుల ఆదాయాన్ని స్థానిక సంస్థలకు బదలాయించుట

ప్రశ్న నెం. **23(8077)**

సర్వశ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), నోముల నర్సింహయ్య (నక్రెకల్),ఎం.ఎ.గఫూర్ (కర్నూల్),టి.వీరభద్రం (ఖమ్మం ), కె.వెంకట నర్సయ్య (మధిర), ఎం. నర్సింహ (ఇబ్రహీంపట్నం ), కె.లక్ష్మణ మూర్తి (నాగూరు)– గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) వివిధ పరిశ్రమల నుండి వసూలు చేసిన రెవిన్యూ నుండి స్థానిక సంస్థల వాటాను సంబంధిత స్థానిక సంస్థలకు సత్వరమే బదిలీ చేయడం లేదన్న విషయం వాస్తవమేనా? అయితే అందుకు గల కారణాలేమిటి?

ఆ) ఈ నిధులను బదిలీ చేయడానికి తీసుకునే సమయం ఎంత?

ఇ) నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గంలో వున్న పరిశ్రమల నుండి వసూలు చేసిన పన్నులను ఉద్దేశించిన విధంగా బదిలీ చేయడం జరిగిందా? అయితే అట్టి బదిలీ చేసిన నిధుల వివరాలేమిటి?

ఈ) అట్టి రెవిన్యూ వసూళ్లలో రోడ్లను మెరుగుపరచడానికి, ఇతర అభివృద్ధి కోసం కేటాయింపులు చేసి ఖర్చు చేయడం జరిగిందా? అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

గనులు, భూగర్భ శాఖా మంత్రి (శ్రీమతి పి.సబితా రెడ్డి) ః

అ) లేదండీ.

ఆ) ఆర్థిక శాఖ మూడు నెలలకొకసారి నిధులను బదిలీ చేస్తున్నది.

ఇ) అవునండీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) రోడ్లు, ఇతర అభివృద్ధిపై వ్యయం కోసం పంచాయతీరాజ్ శాఖచే కేటాయింపు కోసం అన్ని చిన్న తరహా ఖనిజాలపై ఖనిజ రెవిన్యూ నేరుగా సంచిత నిధి క్రింద ప్రభుత్వ ఖాతా పద్దుకు జమ చేయడవుతున్నది.

శ్రీ జె.రంగారెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు ప్రతి మూడు మాసాల కొకసారి నిధులు బదిలీ చేయడం జరుగుతుందని అంటున్నారు. కాని ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా స్థానిక సంస్థలకు నిధులు బదిలీ చేయడమనేద జరగలేదు. అయినా చేస్తున్నామని ఎందుకు చెబుతున్నారో నాకర్థం కావడం లేదు. నల్గొండ జిల్లాలోని నా కాన్స్టిట్యుయన్సీ అయిన మిర్యాలగూడ డివిజన్‌లో భారీ, చిన్న తరహా సిమెంట్ పరిశ్రమలు దాదాపు 18 వరకు వున్నాయి. వంద లక్షల మెట్రిక్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి అవుతున్నది. దాని వల్ల ప్రభుత్వానికి రకరకాల పన్నులు, సెంట్రల్ ఎక్సయిజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్ మరియు లైం స్టోన్ రాయల్టీల కింద మొత్తం కలిపి రు. 1080 కోట్ల ఆదయం సంవత్సరానికి వస్తున్నది. దానిలో పది శాతం కూడా జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీలకు క్షేటాయించడం లేదు. ఆయా ఫ్యాక్టరీల యాజమాన్యం మాత్రం లాభాలు పొందుతూ చుట్టుప్రక్కల వున్న గ్రామాలలో మౌలిక సదుపాయాలు కూడా లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కనీసం పది శాతమైనా స్థానిక సంస్థలకు ఇవ్వాలని హైకోర్టు డైరెక్షన్ కూడా వున్నది. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఎంతో కొంత కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది కాని ఆ డబ్బు ఇప్పటి వరకూ కేటాయించలేదు. సిమెంట్ లోడ్‌తో వున్న లారీలు ఆయా గ్రామాల గుండా ప్రయాణించడం జరుగుతున్న ఫలితంగా రోడ్లు పాడైపోయి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలలకొకసారి నిధులు కేటాయించకపోవడం వల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యమైపోయిన పరిస్థితి వున్నది. మినిస్టర్ గారు ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని ఆ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా రెడ్డిః అధ్యక్షా, మినరల్ సెస్‌కు సంబంధించి మేజర్ మినరల్ సెస్ మరియు మైనర్ మినరల్ సెస్ అని రెండురకాలుగా వుంటుంది. కేవలం మైనర్ మినరల్ సెస్ నుండి మాత్రమే స్థానిక సంస్థలకు కేటాయించడం జరుగుతుంది. ఈ మినరల్ సెస్ మొత్తాన్ని మా డిపార్ట్‌మెంట్ డైరెక్ట్‌గా ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది. ఆర్థిక శాఖ వారు వాటిని పంచాయతీరాజ్ శాఖ ద్వారా లోకల్ బాడీస్‌కు ప్రతి మూడు నెలలకొకసారి పంపించడం జరుగుతుంది. ఆ విధంగా ఇప్పటి వరకు కొన్ని నిధులు బదిలీ చేయడం జరిగింది. మిగతా నిధులు కూడా ఆర్థిక శాఖ ద్వారా పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ నుండి స్థానిక సంస్థలకు బదిలీచేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులన్నట్లు వాస్తవంగా సిమెంటు కంపెనీల వల్ల యాజమాన్యానికే తప్ప స్థానిక సంస్థల వాళ్లకు ఎటువంటి బెనిఫిట్ లేదన్న విషయాన్ని గుర్తించి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రత్యేక చొరవతో రాయల్టీల మీద సెస్ విధించి ఆ డబ్బును స్థానికి సంస్థలకు ఇచ్చి అక్కడ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది. అయితే ఆ నిర్ణయం విషయంలో కోర్టుకు వెళ్లడంతో అది ఈ మధ్య ఆగిపోయింది. ఆ సెస్ ద్వారా ఇప్పటి వరకు దాదాపు రు.13 కోట్లను వసూలు చేయడం జరిగింది. దానిని ఏ విధంగా ఖర్చు పెట్టాలనే విషయం కూడా నిర్ణయించడం జరిగింది. వచ్చిన రెవిన్యూ అంతా ఆర్థిక శాఖ వారు పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా లోకల్ బాడీస్‌కు అలాట్ చేయడం

జరుగుతుంది. కేవలం రెవిన్యూ కలెక్ట్ చేసి ఆర్థిక శాఖకు పంపించడం వరకే మా బాధ్యత అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఈ ప్రాసెస్ ఎక్స్‌పిడైట్ కావడానికి మూడు మూసాలకొకసారి జరుగుతుందంటున్నారు. వారేమో మూడు నెలలకొకసారి కాకుండా ఇంకా డిలే అవుతున్నదంటున్నారు. ఇది రెండు, మూడు డిపార్ట్‌మెంటులకు సంబంధించిన ఇస్యూ కాబట్టి let there be a coordination meeting with the concerned ministries and expedite the whole process.

శ్రీమతి పి. సబితా రెడ్డిః వారు నల్గొండ జిల్లాకు సంబంధించిన రెవిన్యూ గురించి ప్రస్తావించారు. వారి జిల్లాకు ఆ నిధులు బదిలీ అయ్యే విషయమై నేను తగు చర్య తీసుకుంటాను.

మిస్టర్ స్పీకర్ః నల్గొండ జిల్లాను ఉదాహరణగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా వున్న అన్ని జిల్లాల విషయంలో కూడా చేయండి.

శ్రీమతి పి.సబితా రెడ్డిః తప్పకుండా అన్ని జిల్లాలకు ఆ నిధులు పంపించడానికి ప్రత్యేకమైన చొరవ తీసుకుంటాము.

శ్రీ జె.రంగారెడ్డిః మంత్రి గారు ఇచ్చిన పట్టికలో 2006-07 సంవత్సరానికి జిల్లాపరిషత్, మండల పరిషత్, గ్రామాపంచాయతి లకు కలిపి మొత్తం 13.12 కోట్లు కేటాయించామని చెప్పారు. కాని ఈ ప్రశ్న వేసేవరకు ఆ నిధులు ఇంతవరకు ఎందుకివ్వలేదు? ఆ నిధులు పొందడం వారి హక్కు. ప్రజలు మౌలికసదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దయచేసి ఇప్పటికైనా ఆ శాఖలను గట్టిగా మందలించి ఆ నిధులను వెంటనే విడుదల చేయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు అదే చెప్పారు. Not only the Ministry of Mines but the Ministry of Finance and other Ministries are also involved in this process. The Minister has agreed for expediting the whole process.

శ్రీ జె.రంగారెడ్డి అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వటం లేదు. కాబట్టి అరియర్స్ కూడా ఇప్పించాలని కోరుతున్నాము. స్థానిక సంస్థలకు తగిన నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు.
ఉ.10.10

శ్రీమతి పి. సబితా రెడ్డి ః అధ్యక్షా, ఇది ఫైనాన్స్ డిపార్టుమెంటుకు సంబంధించిన ప్రశ్న. అయినా కూడా ఇంతకు ముందు గౌరవ సభ్యులు సూచించినట్లుగా మేము మా డిపార్టుమెంటు ద్వారా ఫైనాన్స్ డిపార్టుమెంటుతో సంప్రదిస్తాం . వారి నియోజకవర్గం ,మిర్యాలగూడ డివిజన్‌కు సంబంధించి వాస్తవంగా రూ. 1.36 కోట్ల రెవెన్యూ ఈ సంవత్సరం వసూలు వస్తే రూ. 1.13 కోట్లు ఆ రెవెన్యూ డివిజనుకు ఎలాట్ చేయాలని డిసైడ్ చేయడం జరిగింది. తప్పకుండా ఆర్థిక శాఖ మంత్రిగారితో సంప్రదించి ఆ విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాపరిషత్‌కు పోవలసిన రెవెన్యూ అందజేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మంత్రిగారి సమాధానం సరిగా లేదు. మేము ప్రొటెస్ట్ చేయదలుచుకున్నాం .

మిస్టర్ స్పీకర్ : దాంట్లో ప్రొటెస్ట్ చేయడానికి ఏముంది? మిర్యాలగూడతో ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఇంప్లిమెంటు చేస్తామని మంత్రిగారు అంగీకరించారు కదా . ఒక్క మిర్యాలగూడకే పరిమితం కాకుండా సీనరేజి సెస్ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇవ్వడానికి ఆర్థిక శాఖామంత్రిగారితో సమావేశమై ప్రాసెస్‌ను expedite చేస్తామని మినిష్టర్‌గారు హామీ ఇచ్చారు. దీనిపై ఫర్‌దర్‌గా నిరసన అవసరం లేదని నేను భావిస్తున్నాను. Now, we will leave it here.

శ్రీ నోముల నర్సింహయ్య : రోశయ్యగారిని చెప్పమనండి సార్.

మిస్టర్ స్పీకర్ : ఇది పద్ధతి కాదు. ఫైనాన్స్ మినిష్టర్‌గారితో సమావేశమై we will expedite the process అని మంత్రిగారు చెప్పారు, let us leave it here. That is fine.

శ్రీ నోముల నర్సింహయ్య : మేజర్ మినరల్స్ గురించి చెప్పడం లేదు.

MR. SPEAKER: The issue is seigniorage. It covers all aspects. ఇసుక కావచ్చు, ఇంకొకటి కావచ్చు . Whatever it is, the seigniorage cess is collected. ఫైనాన్స్ డిపార్టుమెంటుకు సెస్ పోయినా, ఫైనాన్స్ మినిష్టర్‌తో సంప్రదించి we will expedite అని చెప్పారు. Let us leave it here.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మీ డైరెక్షన్‌తో నేను నూటికి నూరు శాతం సంతృప్తి పడుతున్నాను. నా విచారం దేనికోసమంటే ఆ జిల్లాలో కంపెనీలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. సొమ్ములు తినేవాడొకడు, సోకులు పడేవాడొకడు అన్నట్లుగా వుంది పరిస్థితి అక్కడ . తమరు చెప్పిన సీనరేజీ ఛార్జెస్ మాత్రమే గాకుండా మేజర్ మినరల్స్‌కు సంబంధించి డబ్బులు వెయ్యి కోట్ల పైన వస్తే ఒక కోటి ఇస్తారా? తెలంగాణా జిల్లాలో ఒక సామెత వుంది, మీకు కూడా అది బాగా తెలుసు –తాగేవాడే కడతాడు తాళ్ల పన్ను – అని అంటారు. కానీ ఇక్కడ తాగేవాడొకడు, తాళ్ల పన్ను కడుతున్నదొకడు. మా జిల్లా గురించి ఆలోచించండి, అక్కడ రోడ్లు లేవు. కన్‌సర్న్డ్ ఎంఎల్ఏ ను తిట్టని తిట్టు లేదు సార్ అక్కడి లోకల్ పేపర్స్ . ఈరోజు రోడ్డు వేస్తే వారం రోజుల్లో పోతోంది, నాశనం అవుతున్నాయి . అసలు ఈ ప్రశ్నకు సంబంధించి సరైన రూపం తీసుకోకుండా ఫైనాన్స్‌కు సంబంధించిందని, ప్రాసెస్ చేయాలని అంటున్నారు. ముందు గీతారెడ్డి గార్కి పోయింది. ఆ తర్వాత ఖనిజాల మంత్రికి వచ్చింది, అసలు ఇది ఎవరికి సంబంధం సార్? గవర్నమెంటుకు సంబంధం . అసలు వాళ్లు ప్రాసెస్ చేసుకోవడంలో ఇంత నిర్లక్షం దేనికి? మాదగ్గర నుంచి డబ్బు వస్తోంది, డబ్బు మా ప్రాంతానికి ఖర్చు పెట్టడం లేదు. మిర్యాలగూడ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. వచ్చిన డబ్బును వారి ఖజానాలో వేసుకుని వారికి కావలసిన కార్యక్రమాలు చేస్తున్నారు. అక్కడ పేదలు మాత్రం కాలుష్యాన్ని మింగుతున్నారు. వారిని పట్టించుకునే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. మూడు నెలలన్నారు, మూడు సంవత్సరాలైంది, ఒక్క క్వార్టర్ కూడా రాలేదు. ఈ రకమైన పరిస్థితికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రొటెస్ట్ చేస్తూ మాపార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

(అనంతరం సిపిఐ-ఎం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీమతి పి. సబితా రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకు ముందే స్పష్టంగా చెప్పాను. మేజర్ మినరల్స్ మరియు మైనర్ మినరల్స్ అని రెండు రకాలుగా వుంటాయని చెప్పాను. మైనర్ మినరల్స్ ద్వారా వచ్చిన రెవెన్యూ మాత్రమే లోకల్ బాడీస్‌కు ఇవ్వడం జరుగుతుంది. మేజర్ మినరల్స్‌కు సంబంధించిన రెవెన్యూ ప్రభుత్వానికే వస్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆవిధంగా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టింది కాదు . అయినా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా చొరవ తీసుకుని మేజర్ మినరల్స్ కు సంబంధించిన రెవెన్యూను కూడా లోకల్ బాడీస్‌కు ఇస్తే బాగుంటుందని ఈ సెస్‌ను విధించడం జరిగింది. విధివిధానాల ప్రకారమే సెస్‌ను కలెక్ట్ చేయడం జరిగింది. పరిశ్రమలు, గనులు వున్న చుట్టు ప్రక్కల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదనే ఉద్దేశ్యంతో ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే దీని మీద కొంత మంది కోర్టుకెళ్లడం వల్ల ఈ సెస్‌ను కలెక్ట్ చేయడం ఆపుజేయడం జరిగింది. కోర్టు తీర్పు రాగానే ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఈ అంశాన్ని పెట్టి నిర్ణయం తీసుకుంటాం . ఏ జిల్లాల లోకల్ బాడీస్‌కైతే ఈ రెవెన్యూ రావాలో వాటికి సంబంధించి మా డిపార్టుమెంటు తప్పకుండా చొరవ తీసకుని ఆర్థిక శాఖతో సంప్రదించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## డిగ్రీ కళాశాలల్లో భాషా ప్రయోశాలలు

ప్రశ్న నెం.25( 7763)

సర్వశ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు), ద్రోణంరాజు శ్రీనివాసరావు (చెన్నూరు), బి. సారయ్య (వరంగల్), పి. వీరయ్య (ములుగు) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) గ్రామీణ ప్రాంతాలలో సమాచార నైపుణ్యాల లోటును తీర్చడానికి అన్ని డిగ్రీ కళాశాలల్లో భాషా ప్రయోగశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

**ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ డి. శ్రీనివాస్)ః**

అ) అవునండీ

ఆ) ఒక్కొక్క కళాశాలలో ఆంగ్లభాషా ప్రయోగశాలను నెలకొల్పడానికి సుమారు రూ. 20.00 లక్షల మొత్తం ఖర్చు చేయడమవుతుంది. ఇందుకోసం 2007-08 సంవత్సరం బడ్జెటులో రూ. 7.63 కోట్ల మొత్తాన్ని సమకూర్చడం జరిగింది.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ విద్యాశాఖా మంత్రిగారు కొన్ని వివరాలు తెలియజేశారు. ముఖ్యంగా డిగ్రీ కోర్సు పూర్తి అయ్యేలోగా విద్యార్థి అంగ్ల భాషపై పట్టు సాధించాలనే ఉద్దేశ్యంతో అన్ని కళాశాలల్లో ఇంగ్లీష్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం చాలా హర్షించదగ్గ విషయమని నేను భావిస్తూ, తమరి ద్వారా మరి కొన్ని వివరాలు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖా మంత్రిగారిని అడగదలుచుకున్నాను.

ముఖ్యంగా ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్ని డిగ్రీ కళాశాలల్లో ఇంగ్లీష్ ల్యాబులు ప్రారంభించారు ? ఎంత మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు? ఇంగ్లీష్ ల్యాబుల ఏర్పాటు,నిర్వహణ కోసం ఈ ఏడాది ఏమేరకు నిధులు మంజూరు చేశారు? ఇంగ్లీష్ ల్యాబులలో ఏఏ అంశాలపై విద్యార్థులకు తర్ఫీదును ఇస్తున్నారు? విద్యార్థులకు బోధించడానికి ఉపాధ్యాయులకు ఏమైన శిక్షణ నిర్వహిస్తున్నారా? అందుకోసం పాఠ్యాంశాలలో మార్పులు ఏమైనా ప్రతిపాదిస్తున్నారా? వీటితో బాటు ఉపాధికోసం వెళ్లే సమయంలో సవాళ్లను ఎదుర్కోవడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి 2005 లో ప్రారంభించిన Institute of Service Management (ISM) which was established for Career Awareness and Recruitment Drive ఫలితాలు ఎలా వున్నాయి? ఇంగ్లీష్ ల్యాబ్స్ విధానాన్ని ప్రవేశపెట్టకముందు డిగ్రీలో ఉత్తీర్ణులైన యువతీ యువకులకు ఈ తరహా సదుపాయాలు కలుగజేసే విషయాన్ని మీరు పరిశీలిస్తారా? డిగ్రీ పూర్తయిన నిరుద్యోగులకు, ఉత్సాహవంతులైన యువతీ యువకులకు ఇంగ్లీష్ ల్యాబ్స్‌లో క్రాష్ కోర్సు నిర్వహించే ఆలోచన ఏదైనా చేస్తారా? ఇంకొక వివరం కూడా మంత్రిగారిని అడగదలుచుకున్నాను. ఈ సంవత్సరం సకాలంలో కాలేజీలకు, విద్యార్థులకు సంబంధించినటువంటి పుస్తకాలను అందించగలుగుతున్నారా? దయచేసి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈరోజున్న పరిస్థితుల దృష్ట్యా, employment opportunities దృష్టిలో పెట్టుకుని, ఇంగ్లీష్ ప్రాధాన్యతను సంతరించుకున్నదనే విషయం మనకందరికీ తెలిసిందే. తెలుగుకు మనం ప్రాధాన్యం ఇస్తూ కూడా ఎంప్లాయిమెంట్ ఓరియంటేషన్‌కు అనుకూలంగా విద్యార్థులను తయారుచేయడానికి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని , employment opportunities కలిగే రకంగా, రాయడానికి గానీ, ధారాళంగా మాట్లాడడానికి Spoken English గానీ వీటిల్లో విద్యార్థులకు ట్రెయినింగ్ ఇవ్వడానికి ఈరోజు రాష్ట్రంలో జవహర్ నాలెడ్జ్ పార్కుల ద్వారా సుమారు 11 కాలేజీలలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇవే గాకుండా సుమారుగా ఇంకా 135 కాలేజీలున్నాయి, వీటిల్లో కూడా ఈ సంవత్సరం బడ్జెటు ద్వారా 44 కళాశాలల్లో ఇంగ్లీష్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయగలుగుతాం . అంతేగాకుండా ఇంకొక 31 కాలేజీలలో ఇంటర్నల్ రిసోర్సెస్ అవైలబుల్‌గా వున్నాయి కనుక మొత్తం 75 ల్యాబ్స్‌ను ఈ సంవత్సరంలో ఎస్టాబ్లిష్ చేసే అవకాశం వుంది. వాటికి తొందరలోనే ఎలక్ట్రానిక్ ఈక్విప్‌మెంటు కోసం టెండర్లు పిలవడం జరుగుతుంది. ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి అయ్యే లోపల ఈ 75 ల్యాబ్స్‌ను ఎస్టాబ్లిష్ చేయడం జరుగుతుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీనివాస్ గారు అడిగినట్లుగా బేసిక్‌గా ప్రభుత్వ ఉద్దేశ్యం ఇది. ఈనాడు Information Technology విస్తరణ ద్వారా ఏ ఎంప్లాయిమెంటు అవకాశాలు వస్తున్నాయో వాటికి అనుగుణంగా విద్యార్థులను తయారుచేయాలనే భావనతో ఈ రకమైన చర్యలు ప్రభుత్వం చేపడుతోంది.
ఉ. 10.20

ఇంకా రానున్న సంవత్సరాలలో అన్ని డిగ్రీ కళాశాలలో ఈ లాబరేటరీసును ఎస్టాబ్లిష్‌చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సభ్యులకు మనవి చేస్తున్నాను.

## మెట్‌పల్లి నియోజక వర్గంలో బాలికలకు జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం .26(7829)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)– గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లిలో బాలికల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ డి.శ్రీనివాస్ ):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి రాములుః గౌరవ మంత్రిగారు మా ప్రాంతానికి అల్లుడు. మా నియోజకవర్గంలో కొడుకు. I expect a lot from him through you Sir.

మిస్టర్ స్పీకర్ః మీ నియోజక వర్గానికి అల్లుడు, మా నియోజక వర్గానికి తల్లిగారి ఊరు.

శ్రీ కొమిరెడ్డి రాములుః అందుకని అయినా చేస్తాడని అనుకున్నాను. కాని 60 సంవత్సరాల ఇండిపెండిన్సు తరువాత మెట్‌పల్లికి ఒక జూనియర్ కాలేజీ అడిగాను. అప్పుడు జాగీర్ అడ్మినిస్ట్రేషన్‌లో జిల్లాగా ఉండేది. అంతకుముందు డిగ్రీ కాలేజీ అడిగాను. ఇక్కడ ప్రభుత్వ పరంగా ఎటువంటి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ లేదు. ఇంతకుముందు తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ ఉంటే దానిని హైదరాబాదుకు షిఫ్ట్ చేశారు. జెఎన్‌టియు వారు కూడా ఇక్కడ ఒక్క ఇంజనీరింగ్ కాలేజీ కూడా ఇక్కడ ఇవ్వలేదు. ఇక్కడున్న గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో పంతళ్లు, ప్రిన్సిపల్ లేరు. మంత్రిగారు శ్రద్ధ తీసుకొని డిగ్రీ కాలేజి ఇవ్వడం కోసం ప్రభుత్వ పాలసీని మార్చాలి. ఆయన హయ్యర్ ఎడ్యుకేషన్‌కు బిగ్‌బ్రదర్. నాలుగవ తరగతి ఉర్దూ పుస్తకంలో ప్రెసిడెంట్ అంటే శ్రీ శంకర్ దయాళ్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ శ్రీ కె.ఆర్. నారాయణన్, ప్రధానమంత్రి అంటే శ్రీ పి. వి. నర్సింహరావుగా ముద్రించారు. వాటిని మార్చాలి. బాగుంటుంది. తిరుమల ఇంజనీరింగ్ కాలేజిని మరల మెట్‌పల్లికి షిఫ్ట్ చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం హైదరాబాదుకు మార్చింది.

శ్రీ డి. శ్రీనివాస్ః కొమిరెడ్డి రాములుగారి భావనను అర్థం చేసుకున్నాను. ఆవేదనకు ఆస్కారం లేదు.

శ్రీ కొమిరెడ్డి రాములుః మీ దగ్గర 29 కాలేజీలున్నాయి. మాకు ఒక్క కాలేజి కూడా లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ః మెట్‌పల్లిలో ఒక గవర్నమెంట్ కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజి ఉంది. అక్కడ ఫస్ట్‌ఇయర్‌లో బాలురు 139 మంది, సెకండ్ ఇయర్‌లో 84 మంది మొత్తం 223 మంది విద్యార్థులు, బాలికలు ఫస్ట్ ఇయర్‌లో 28 మంది, సెకండ్ ఇయర్‌లో 21 మంది విద్యార్థినులున్నారు. ఇంకా ఐదు ప్రయివేటు జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో 1103 మంది విద్యార్థులున్నారు. వారిలో బాలురు 615 , బాలికలు 483 మంది ఉన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంతమంది బాలికలు వచ్చినా చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. స్టాఫ్ గురించి అడిగారు. దానికి తప్పకుండా చర్య తీసుకుంటాము. నాకు అత్తగారి ఊరు, మీ

ఊరికి వెళ్లాలంటే మెట్‌పల్లి వంతెన మీదుగా వెళ్లాలి. కనుక దానిపై తప్పకుండా శ్రద్ధ వహిస్తాను. ఇంజనీరింగ్ కాలేజీ గురించి, ఉర్దూ పుస్తకం గురించి సహచర మంత్రి వర్యుల దృష్టికి తెచ్చి తగు చర్య తీసుకుంటాము.

శ్రీ కొమిరెడ్డి రాములుః మంత్రిగారు గర్ల్స్‌ను ఎంతమందినైనా అడ్మిట్ చేసుకుంటామని అన్నారు. వారి చెప్పిన సమాధానం ప్రకారం గర్ల్స్ జూనియర్ కాలేజి ఉండవద్దని అన్నట్టు. ఇక్కడ లేదు కాబట్టి ప్రభుత్వ పరంగా పాలసీ తీసుకువచ్చి ఒక కాలేజీ ఇవ్వాలి. తిరుమల ఇంజనీరింగ్ కాలేజీని అన్యాయంగా తరలించారు. కాబట్టి దానిని వాపస్ తీసుకురావాలి.

శ్రీ డి. శ్రీనివాస్ః నేను క్లారిటీతో చెప్పాను. ఎంతమంది మహిళలున్నా అడ్మిట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. ఫాకల్టీ అసిస్టెన్సు ఇవ్వడం జరుగుతుంది. మా అధికారులు ఇక్కడే ఉన్నారు. ట్రైబల్ ఏరియాలలో తప్ప ఎక్కడా గవర్నమెంట్ కాలేజీలను శాంక్షన్ చేయడం లేదు. ప్రయివేటు జూనియర్ కాలేజీలు చాలా వచ్చాయి. ట్రైబల్ ఏరియాలలో 195 మండలాల్లో జూనియర్ కాలేజీలు అవసరమని ప్రభుత్వం ఫీల్ అయి, నోటిఫికేషన్ ఇస్తే 90 మండలాల నుండి అప్లికేషన్సు వచ్చాయి.

శ్రీ కొమిరెడ్డి రాములుః గత ప్రభుత్వం తిరుమల ఇంజనీరింగ్ కాలేజిని హైదరాబాదుకు మార్చింది. దానిని మరల మెట్‌పల్లికి వాపస్ చేయనందుకు నిరసనగా , మెట్‌పల్లిలో ఒక ఇంజనీరింగ్ కాలేజీ ఇవ్వనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ కొమిరెడ్డి రాములు సభ నుండి వాకౌట్ చేశారు.)

ఉ. 10.30

## పాఠ్య పుస్తకాలను ముద్రించుట

ప్రశ్న నెం.27( 7876 )

Notice given by Sri Nadendla Manohar (Tenali ), Sri D. Sridhar Babu (Manthani) and Smt V. Sunitha Laxma Reddy (Narsapur)- Will the Minister for School Education be pleased to state :

a) the steps taken by the Government in the matter of printing of text books in time keeping in view the problems faced in the matter during the last year, and

b) if so, the details thereof?

**MINISTER FOR SCHOOL EDUCATION ( SRI C. DAMODAR RAJANARASIMHA) :**

The steps taken by the Government in the matter of printing of text books in time is given below Sir:

a & b) By 12-6-2007 nearly 80% of the free text books were printed and distributed. The rest were printed and distributed by June $30^{th}$. There was a delay of 20 days. On the day of opening of the schools Sir, we have distributed free text books to the extent of 80%. The next 20% by the end of June we have completed. As far as the free text books were concerned, since last 15 years the job was entrusted on nomination basis. For the first time, the department has called for tenders at national level. Negotiations with various contractors took some time. Ultimately, this is the first time we have called tenders at the national level and we have successfully completed the job. Every year there will be

tenders at the national level. We are going to call tenders in the month of August for the next year.

శ్రీ ఎన్. మనోహర్: అధ్యక్షా, ఈ పాఠ్యపుస్తకాల ముద్రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవను తప్పకుండా అప్రీషియేట్ చెయ్యాలి. ఇంతకు ముందు మంత్రి గారు అన్నట్లు నామినేషన్ బేసిస్ మీద గతంలో జరిగేది. ఇప్పుడు ట్రాన్స్‌పరెంట్ విధానంతో నేషనల్ బేసిస్ మీద టెండర్స్‌ని పిలిచినందుకు కొంత జాప్యం జరిగిందని మంత్రి గారు చెప్పారు. అయితే 80 పర్సెంట్ అంటున్నారు. ఎన్ని పుస్తకాలు మన రాష్ట్రంలోని పేద ప్రజలకు పంపిణీ చేస్తున్నారు? అదే విధంగా ఈ డిలే వల్ల విద్యార్థులకు ఇబ్బంది ఉంది. కొన్ని జిల్లాలలో కొన్ని పుస్తకాలు ఇంకా చేరలేదు. కొన్ని జిల్లాలలో కంప్లీట్ సెట్ అఫ్ బుక్స్ చేరలేదని మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్. దయచేసి, జిల్లాల వారీగా సమీక్షించి ఆయన దగ్గర దీని గురించి డేటా ఉంటే మాకు అందజెయ్యమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దామోదర్ రాజ నర్సింహ: అధ్యక్షా, మొత్తం ఆరు కోట్ల యాభై లక్షల టెక్ట్స్ బుక్స్ అవసరం అవుతుంది. ఇవి పంపించడం జరిగింది. ఏ జిల్లాలో అయినా ఎక్కువ తక్కువలుంటే I will call for a review meeting and take necessary action.

శ్రీ ఎన్. మనోహర్: సార్, ప్రతి సంవత్సరం ఈ పుస్తకాలు సకాలంలో అందడం లేదు. కనీసం రాబోయే సంవత్సరంలో మనం అందచేసేటట్లు రాష్ట్రప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? దీనికి మంత్రి గారు డెడ్‌లైన్ ఏమైనా పెట్టుకున్నారా, ఏ విధంగా దీనిని ముందుకు తీసుకెళ్తున్నారు అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దామోదర్ రాజ నర్సింహ: అధ్యక్షా, గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకొని any imperfections, any deficiencies అవన్నీ దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్‌లో ప్రతి జిల్లాలో రెవ్యూ చేసి ఇలాంటి గతంలో జరిగితే అవన్నీ కరెక్ట్ చేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

## పలు నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులైన వారికి నష్టపరిహారం చెల్లింపులో అవకతవకలు

ప్రశ్న నెం .28(7990)

సర్వశ్రీ ఎస్ . మారుతి( చొప్పదండి), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), ఇ. దయాకర రావు (వర్ధన్నపేట), కె. హరీశ్వర రెడ్డి(పరిగి) , యన్. జనార్ధనరెడ్డి, ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు)– గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కర్నూలు లోని హంద్రీ – నీవా, సుజల స్రవంతి ప్రాజెక్ట్, కరీంనగర్ జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుల నిర్మాణంలోను, రాష్ట్రంలోని అనేక ఇతర ప్రాజెక్టుల నిర్మాణార్థం భూములను కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారాలను చెల్లించడంలో అనేక అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) కొంతమంది మధ్యవర్తులు ప్రభుత్వ భూములను తమ స్వంత భూములుగా చూపించి, నష్టపరిహారం పొందిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ)	అయితే , అవకతవకలకు పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య)! అధ్యక్షా,**

అ)	కర్నూలు లోని హంద్రీ – నీవా, సుజల స్రవంతి ప్రాజెక్టు, కరీంనగర్ జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుల నిర్మాణానికి తమ భూములను కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఫిర్యాదులు ఏవీ అందలేదు.

ఆ)	లేదండీ.

ఇ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: అధ్యక్షా, మంత్రి గారి సమాధానం పూర్తిగా సత్యదూరం అని చెప్పడానికి విచారిస్తున్నాను. ప్రశ్నలో కూడా స్పష్టంగా చెప్పారు. హంద్రీనీవా, ఎల్లంపల్లి రాష్ట్రంలో ఇతరత్రా ప్రాజెక్ట్స్ అని చెప్పడం జరిగింది. కాబట్టి సమగ్రంగా ప్రశ్న ఉంది. ఏ ప్రాజెక్టుకు సంబంధించిన ఏ సమస్యలు మీ దృష్టికి వచ్చాయో వాటి గురించి చెప్పడం మీ బాధ్యత. దాదాపు సమాధానం ఏమి లేనట్లుగా ఉత్పన్నం కాదని చెప్పారు. మొదటి విషయం, కర్నూలు జిల్లాలో హంద్రీనీవ సుజల స్రవంతి ప్రధాన కాలువ, దానికి సంబంధించినటువంటి రిజర్వాయర్ కన్స్ట్రక్షన్‌కి సంబంధించి భూసేకరణ జరిగింది. 150 ఎకరాలలో 60 ఎకరాల భూమి ప్రభుత్వ భూమి. టి.కె.టి పట్టా భూమి. ఈ విషయం గురించి వాళ్లు మొదట పంపించారు. తరువాత ఎం.ఆర్.ఒ ముఖ్యంగా ఆయన క్రింద సిబ్బంది ఏమి చేశారంటే, తప్పు జరిగింది, మోసం జరిగింది, దీనికి నష్టపరిహారం అక్కరలేదని స్పష్టమైన ఉదాహరణతో కలెక్టర్ గారికి, ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్‌కి ఉత్తరాలు రాసారు. మాకు ఫలానా ఫలానా వారి నుండి బెదిరింపులు వస్తున్నాయి, చంపుతామంటున్నారు, ఈ భూములు కూడా మేము చెప్పిన పేర్లను మాత్రమే పట్టాదారులుగా భావించి నష్టపరిహారం ఇవ్వాలని చెప్పి స్పష్టంగా అందులో రాసారు. స్థానికులే కాదు, పెద్ద పెద్ద వారు చెబుతున్నారు, రాజకీయ నాయకులు చెబుతున్నారు అని రాసారు. ఇది అభియోగమే కావచ్చు. నేను చెప్పదలచుకోలేను గాని స్థానిక శాసనసభ్యులు జోక్యం చేసుకున్నారనే పద్ధతిలో వారు కలెక్టర్ గారికి రాసారు. ఇది అవాస్తవమా, కలెక్టర్ గారికి చెప్పలేదా? దానిని తిరిగి పరిశీలించకుండానే పేమెంట్ కూడా చేసారు. లక్షల రూపాయల పేమెంట్ జరిగిన తరువాత, రెండవ విడత పేమెంట్ సందర్భంగా అక్కడ స్థానిక తెలుగు దేశం నాయకులు కృష్ణ మూర్తి గారు జోక్యం చేసుకుంటే రెండవ భూసేకరణ కార్యక్రమాన్ని నిలుపుదల చేసారు. మొదటి దశ పూర్తి అయిపోయింది. ఇంత పెద్ద కుంభకోణం జరిగితే, జిల్లా వ్యాప్తంగా పత్రికలలో ప్రచారం జరిగితే, చంపుతావా, చస్తావా, ఇస్తావా అని అడుగుతుంటే అది మా దృష్టికి రాలేదని చెబుతున్నారంటే మీకు దృష్టి లేదా? కళ్లున్న కబోదులైపోయారా? ఇదే విధంగా రాజ్యమంతా బ్యాడ్ గవర్నెన్స్ తయారవుతుంటే సవరించుకునే బాధ్యత లేదా? శాసనసభలో మాకు తెలియదు అని చెప్పడం అర్థం ఏమిటని అడుగుతున్నాను. ఇది ఒకటే కాదు. దీని తరువాత ఆర్.ఆర్. ప్యాకేజ్ క్రింద రిహాబిలిటేషన్, రీసెటిల్‌మెంట్ గురించి చెప్పారు. నష్టపరిహారం ఇచ్చే విషయంలో, నా కాన్స్‌టిట్యుయెన్సీలో మిడ్‌మానేరుకు సంబంధించి అప్లికేషన్ ఇస్తే తప్పకుండా స్పెషల్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయించి నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. హామి ఇచ్చి ఆరు మాసాలు అయ్యింది. దాని గురించి చర్య తీసుకోవడం లేదు. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ చాలా పురాతనమైనదని పార్లమెంట్‌లో ఘోషిస్తున్నారు. సవరించాలని చెబుతున్నారు. భారతదేశమంతా

దానికి వ్యతిరేకంగా ఉంటే తప్పకుండా సవరిస్తామని చెప్పారు. అది అక్కడ సవరించకపోయినా రాష్ట్రానికి అధికరం ఉంది. కనీసం ముప్పై శాతమో, నలభై శాతమో పెంచవచ్చు కదా. పెంచుతామని వాగ్దానం చేశారు కాని పెంచలేదు. ఇది హ్యూమన ప్రాబ్లం. కొన్ని వేల కుటుంబాలు బజారున పడుతున్నారు. ఎకరానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. కాబట్టి నష్టపరిహారం విషయంలో కూడా ఆలోచించాలని కోరుతున్నాను. మంత్రి గారు దృష్టిలో పెట్టుకొని తగిన సమాధానం ఇస్తారని అనుకుంటున్నాను. ఆర్.ఆర్ ప్యాకేజ్ అన్నారు. రీసెటిల్‌మెంట్ అండ్ రిహాబిలిటేషన్ అన్నారు, బాగానే ఉంది. దాంట్లో చాలా కొత్త విషయాలు తీసుకొచ్చారు. కాని, పక్క గ్రామాలు మునిగిపోతుంటే దాని పక్క గ్రామంలో ఉన్నటువంటి చిన్న, సన్న కారు రైతులు, ఎకరం, రెండు, మూడు ఎకరాల వారికి కూడా నోటీసులు ఇస్తున్నారు. ఈ భూములు ప్రభుత్వం, భూసేకరణ చట్టం క్రింద ఎసెన్షియల్ యాక్ట్ దానిని ఇన్వోక్ చేసి స్వాధీనం చేసుకుంటున్నామని నోటీసులిచ్చారు. ఇది ఎక్కడి అన్యాయం. నష్టపరిహారం ఇవ్వడం లేదు. ప్రూవ్ చేసే పద్ధతిలో నోటిఫికేషన్ అవుతుంది, గెజిట్ వస్తుంది. ఈ విధంగా వాళ్లకు రీహాబిలిటేషన్ చెయ్యడానికి కొత్తగా మనుషులందరినీ అప్రూవ్ చేసే పద్ధతి గవర్నమెంట్ పాలసీ అయితే చాలా దురదృష్టకరం. అందుకే గవర్నమెంట్ ల్యాండ్స్ ఏమైనా ఉంటే ఇవ్వండి. ఫారెస్ట్ భూములు తీసుకోగలిగితే సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి ఆ మేరకు తీసుకోండి. కాని, ఉన్న రెండు ఎకరాలు, మూడె కరాలు సన్నకారు, చిన్నకారు రైతులను అప్రూవ్ చేస్తున్నారు. వారికి లక్ష రూపాయలిచ్చి, రెండు లక్షల రూపాయలిచ్చిఎక్కడికి పొమ్మంటారు.

ఉ.10-40

అందు కొరకు మీరు అనుసరిస్తున్న ల్యాండ్ అక్విజిషన్ విధానం పూర్తిగా ల్యాండ్ అక్విజిషన్ యొక్క చట్టాని అమలుచేసే పద్ధతి, నష్టపరిహారం నిర్ణయించే పద్ధతి మంచిది కాదు. ఆ తరువాత హంద్రీ నీవా సుజల స్రవంతికి సంబంధించి పూర్తిగా వందల, వేల ఎకరాలు బెదిరించి, అదిరించి, చంపుతామని బెదిరించి చేస్తున్నారు. రహస్య కేంద్రాలకు పట్టుకెళ్లి బెదిరిస్తున్నారు. ఇలాంటి అక్రమాలతో కూడిన విధానం ఇప్పుడు అక్కడ నడుస్తున్నది. దయచేసి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని సంబంధిత ప్రాంతాలలో ప్రత్యేక అధికారులను పంపించి ఎంక్వయిరీ చేపించి ఈ సమస్యను పరిష్కారం చేస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, స్పెసిఫిక్ కంప్లైంట్, ఆరోపణలు ప్రభుత్వానికి రాలేదని నేను సమధానమిచ్చాను. వారు కూడా ఈనాడైనా ఈ సభలో కూడా వారే కాదు ఎవరైనా రుజువులతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే చర్య తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే మాట ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. కానీ, ఇప్పటివరకు గౌరవసభ్యుల ద్వారా గానీ, బాధిత కుటుంబాల నుంచి గానీ, వ్యక్తుల నుంచి గానీ ప్రభుత్వానికి ఫిర్యాధులు అందలేదని అంటే కబోదులని, కళ్లులేవని అన్నారు న్యాయమా? అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచించండి. నేను చాలా స్పష్టంగా ఫిర్యాదులు రాలేదని చెప్పాను. ఫిర్యాదులుంటే, ప్రభుత్వం పరిశీలించకపోతే, ఎంక్వయిరీ చేయకపోతే, తప్పుడు విధానం అవలంబిస్తే, చర్యలు తీసుకోకపోతే మమ్మల్ని అంటే పడతాము. మా దృష్టికి అటువంటివి తీసుకొస్తే సవరించడానికి ప్రయత్నం చేస్తాం. కానీ పెద్దలు ఈ రకంగా అనడం భావ్యం కాదు. అయినా పత్రికల్లో వచ్చిన వార్తా కథనాల మీదనే ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఉదాహరణకు హంద్రీ నీవా 26వ ప్యాకేజీలో 8354 ఎకరాలకు, అసైన్డ్ ల్యాండ్ కు 35.6 ఎకరాలకు అట్లాగే చాలా డీటైల్స్ ఉన్నాయి. వీటిలో ఏ ఒక్క విషయంలో కూడా ప్రభుత్వం తప్పుడు విధానాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వలేదని నేను స్పష్టంగా, అధికారికంగా, బాధ్యతాయుతంగా తెలియజేస్తున్ననాను. ఇందులో ముఖ్యంగా

నష్టపరిహారంగా ఇచ్చిన మొత్తం కూడా క్రాస్డ్ చెక్కుల రూపంలో అందజేశాం. ఇంకా కొన్ని విషయాలు కూడా ఉన్నాయి.

రెవిన్యూ అధికారులు ఇచ్చిన రుజువుల మేరకు భూసేకరణ విషయంలో నష్టపరిహారం చెల్లిస్తున్నారు. రెవిన్యూ అధికారులిచ్చిన రుజువులలో అవకతవకలు ఉన్నట్లయితే ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. ఈ విషయంలో కర్నూలు కలెక్టరు ఎంక్వయిరీ వేశారు. దానిమీద చర్య కూడా తీసుకున్నారు. అది భూసేకరణ అంశం కావున మా శాఖకు సంబంధించింది కాదని చెబుతున్నాను. చెల్లింపులు అక్రమంగా జరిగితే దానికి బాధ్యత వహించాల్సి ఉంది మేమే. కానీ అటువంటిది ఎక్కడా జరగలేదు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో గతంలో ఇచ్చిన జీవో నంబర్లు 1307 మరియు 135/2004లో ఇచ్చిన మేరకే జరుగుతున్నాయి. హంద్రీ నీవాలో ఎక్కడ కూడా తప్పుడు చెల్లింపులు జరగలేదని స్వయంగా తెలియజేస్తున్నాను.

ఇక రెండో అంశంగా ఎల్లంపల్లి విషయం వారు మాట్లాడారు. ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో లిబరల్‌గా ఉండాలని వారు కోరారు. వారు చాలా సార్లు నా దృష్టికి తీసుకొచ్చారు. ఎల్లంపల్లి విషయంలో రైతులకు కనీసం మూడు లక్షలైనా ఇవ్వాలనే మాట ఈ సభలో కాకపోయినా ప్రత్యేకంగా నాతో ప్రస్తావించారు. పెద్దలు, గౌరవసభ్యులు మూడు లక్షల చొప్పున అడిగినారు. ఇప్పుడు సమస్య గురించి సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నాకు రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి అంతకన్నా లేదు. అదేరోజు శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఎకరాకు నాలుగు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవైపు గౌరవసభ్యులు, పెద్దలు మూడు లక్షలు ఇప్పిస్తే బాగుంటుంది, చూడండి అంటే, వారి నాయకులు రెచ్చగొట్టే విధంగా నాలుగు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయుచున్నందున జలయజ్ఞంలో పనులు ఆగిపోతున్నాయి. అక్కడి కలెక్టర్, రెవిన్యూ అధికారులు నానా యాతనలు పడి చాలారోజులు కష్టపడి భూసేకరణ పూర్తి చేశారు. ఇంకా ఏమైనా అవకాశాలుంటే వారికి తప్పకుండా చేస్తాం.

ఇక మూడవది ఆర్ ఆండ్ ఆర్ ప్యాకేజీ గురించి ప్రస్తావించారు. ఇక్కడ ప్రత్యేకంగా చిన్న రైతుల దగ్గరనుండి అనగా రెండు, మూడు ఎకరాలున్న రైతుల నుంచి తీసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ విషయం నా దృష్టికి రాలేదు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటుచేసే విషయంలో మొదట బాధితుల ఒప్పందం మేరకే, వారి సమ్మతి మేరకే ఆర్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటుచేస్తాం కానీ ప్రభుత్వం ఎప్పుడూ ఫోర్స్ చేయలేదు, ఇక ముందు కూడా చేయదు. అటువంటివేమైనా ఉంటే మా అధికారులను ఆదేశించి చిన్న రైతులకు నష్టం కాకుండా నిర్వాసితుల ప్రమేయం మేరకే నిర్వాసితులు ఎక్కడ ఉంటామంటే అక్కడి ప్రదేశాలలోనే భూసేకరణ జరిపించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఉంది. అందులో ఏమైనా ఇబ్బందులుంటే తప్పకుండా పరిశీలిస్తామని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారి సమాధానాన్ని మొత్తం సభలోని వారంతా విన్నాం. వారికి నేను మరోసారి మనవిచేస్తున్నాను. దీనిలో రాజకీయ ప్రమేయం కానీ, లబ్ధి కొరకు కానీ కాదు. సమస్యలు అనేకం ఉన్నాయి. చాలా మంది సన్న, చిన్నకారు రైతులలో లాభం పొందేవారు అలాగే ఉండవచ్చు. నష్టపోయే వారు ప్రధానంగా మన కళ్లముందు కనిపిస్తున్నారు. వారి సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించవలసి ఉంది కాబట్టే ఖచ్చితంగా చెబుతున్నాను. కండ్లు ఉన్న కబోది అన్నాను తప్ప కబోది అంటే అర్థం కాని విషయం కాదు. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. సత్యాన్ని మనం చూడలేకపోతున్నాం. సత్యాన్ని వక్రీకరించేవారి మాటలు

నమ్ముతున్నాం. వారు అధికారులు కావచ్చు, అనధికారులు కావచ్చు. ఉదాహరణకు మొదట విషయం మంత్రిగారు చెప్పారు. హంద్రీ నీవాకు సంబంధించి ఏమి లేదని చెప్పారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం చేసుకున్నారు. మీకు పంపిస్తున్నాను. ఎమ్మార్వోగారు కలెక్టరు గారికి మొరపెట్టుకుంటున్నారు. దీనికి సంబంధించి ఒక వాస్తవాన్ని, సత్యాన్ని చెప్పినందుకు ఎమ్మార్వో ఇప్పుడు సస్పెండ్ అయి ఉన్నారు. గవర్నమెంట్ అసైన్డ్ ల్యాండ్ రిజిస్టర్‌లో వందల, వేల పేజీలున్నాయి. అయిదు సంవత్సరాలకు, పది సంవత్సరాలకు రిజిస్టర్లు ఉంటాయి. అలాంటి మూడు పుస్తకాలలోని ఒక పుస్తకంలో పది పేజీలు, యాభై పేజీలు, వంద పేజీలు చించి వాటి స్థానే కొత్త పేజీలు పెట్టి, కొత్త మనుషుల పేర్లు పెట్టి వారందరికీ నష్టపరిహారం చెల్లించారు. ఇంత అన్యాయం, అక్రమం జరుగుతుందని చెప్పిన ఎమ్మార్వోను పదవినుంచి సస్పెండ్ చేశారు. జాయింట్ కలెక్టర్ వారి స్థాయిలో ఎంక్వయిరీ వేశారు తప్ప, దీనిలో ప్రభుత్వానికి బాధ్యత లేదా? ప్రభుత్వాన్ని అడగవలసిన బాధ్యత మాకు లేదా? దీనిలో రాజకీయాలు ఏమి ఉన్నాయి. అందుకోసం ఈ సమాచారం మీకు పంపిస్తున్నాను. ఆ ఎమ్మార్వోగారు తాను పడుతున్న బాధలు, చంపుతామనే బెదిరింపుల గురించి ఉద్యోగ సంఘాలకు రాసుకున్నారు. కావున నేను పంపిస్తున్న పేపర్లను ప్రభుత్వానికి అందించండి. ఎంక్వయిరీ ఈ విషయంలో వేయించండి. తప్పకుండా హంద్రీ నీవా సుజల స్రవంతి కాలువలు, రిజర్వాయర్లలో పెద్దఎత్తున కుంభకోణం జరిగింది. 60 ఎకరాలకు సంబంధించిన సాక్ష్యం మా దగ్గరుంది. ఎన్ని పేజీలు చించారు, ఎందుకు చించారు, ఎలా దిద్దారని అధికారులు రాశారు. ఆ అధికారిని సస్పెండ్ చేశారు. ఎవరి కొరకు అంటే మీకే తెలుసు. మాకు తెలియదు.

రెండోది, నష్టపరిహారం విషయం. మిడ్ మానేరు నష్టపరిహారం విషయంలో గానీ, ఇతర విషయాలలో గానీ మేం చెప్పిన విషయం వాస్తవం. ఇంతవరకు చెప్పారు. ల్యాండ్ అక్విజిషన్ యాక్టు మాంధాతల కాలం నాటిది అన్నారు. గత శతాబ్దంలో రచించిన చట్టం అది. చిన్న సవరణలు చేసినారు కానీ పెద్ద సవరణలు చేయలేదు. దేశంలో భూసమస్య ప్రధానంగా ఉంది. సన్నకారు, సన్నకారు రైతులకు ప్రత్యేకించి సహాయం చేయాలని కేంద్ర పార్లమెంట్‌లో చర్చించారు, కొన్ని సవరణలు ప్రతిపాదించారు. అది అయ్యేంతవరకు మీరు చేయవచ్చు కదా. అధికారం ఉందని మధ్యే మార్గం చెప్పారు.

శ్రీ చంద్రబాబు నాయుడుగారు ఎలాంటి పరిస్థితుల్లో నాలుగు లక్షలకు తక్కువ నష్టపరిహారం ఇవ్వడానికి వీలు లేదని చెప్పారు. ఆ విషయం మీకందరికీ తెలుసు. నాలుగు లక్షలు కూడా సరిపోదు. కనీసం ఐదు, ఆరు, ఏడు లక్షలు ఎంతైనా సరే. వారిచ్చిన భూమి విలువకన్నా మీరిచ్చే నష్టపరిహారం చాలా తక్కువ. మీరిచ్చే నష్టపరిహారానికి అర ఎకరం కాదు దొరకదు. నాలుగు లక్షలు ఇవ్వాలని కోరడం న్యాయసమ్మతమైనది. కానీ అధికారులు రెండు లక్షల పది వేలు మాత్రమే ఇస్తామంటున్నారు. కనీసం మూడు లక్షలకు అయినా పెంచండి అని పది సార్లు అడిగాను. ప్రజల వినతిపత్రాలు, మహజర్లు ఇచ్చాను. ముఖ్యమంత్రిని కూడా బాధితులు అడిగారు. వారు, వీరు అందరూ వాగ్దానం చేశారు. ఇప్పుడు భూమి గుంజుకున్నారు, పని ప్రారంభమైంది. అక్కడికెళ్లి యుద్ధం చేస్తామా? ఎదిరించి పోరాటం చేస్తామా? మీ అధికారులు చేసిన నిర్ణయాలను అమలుచేస్తున్నారు. ప్రశాంతంగా జరిగిపోతుందని, ప్రజలు ఒప్పుకున్నారని అన్నారు. ప్రజలు ఒప్పుకోవడం కాదు. ప్రజలను రంగంలోకి తీసుకొచ్చి మీ కార్యక్రమాలను అడ్డుకొనే అవసరం మాకు లేదు. పనికి రాదని, ఒక అభివృద్ధి కార్యక్రమని నేను స్వయంగా నిలబడి చెబుతున్నాను. అయితే నేను చెప్పే సహకారాన్ని మీరు అపార్థం చేసుకుంటున్నారా? అర్థం చేసుకోడానికి మీరు ప్రయత్నించడంలేదు. మీరన్నట్లుగా రెండు లక్షల యాభై వేలు అయినా ఇవ్వడంలేదు.

ఇకపోతే మూడవది వారు చెప్పిన గ్రామాలు చెబుతున్నాను. మిడ్ మానేరు చుట్టూ ఉన్న గ్రామాలు నా నియోజకవర్గంలో ఉన్నాయి. వారందరికీ నోటీసులిచ్చారు. కొన్ని వందల నోటీసులిచ్చారు. రెండు, మూడు ఎకరాలు, అర ఎకరం ఉన్నవారికి కూడా నోటీసులిచ్చారు. భూమి సేకరిస్తూ పోతున్నారు. వెంటనే ప్రభుత్వం వాటిని ఉపసంహరించి పెద్ద భూస్వాముల సీలింగ్ చట్టాన్ని బట్టి తీసుకోండి. బంజరు భూములంటే తీసుకోండి. లేదంటే కేంద్రంతో మాట్లాడి అటవీ భూములు తీసుకోండి కానీ సామాన్య రైతుల నుంచి భూములను సేకరించడానికి వీలులేదు. Penny wise Poundwise poolish పరిస్థితి తెస్తున్నారు.

ఉ.10.50

అది పనికి రాదు, దేశానికి పనికి రాదు, మీకు పనికి రాదు, మేము అది కళ్లారా చూస్తు కూర్చొంటే న్యాయం కాదు. దయచేసి ప్రభుత్వ పాలసిని మళ్లీ సమీక్ష చేయండి. హంద్రీ నీవా ప్రాజెక్టుపైన ఖచ్చితంగా చర్యలు తీసుకొని ఎవరెవరు మోసం చేశారో వాళ్ల మీద క్రిమినల్ కేసు పెట్టండి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా భూ సేకరణ విషయంలో శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమం గురించి చెప్పాను. భూమి కోల్పోయిన వారికి ఇప్పటివరకు హంద్రీ నీవాలో ఇచ్చిన నష్టపరిహారం మీద ఏక్కడైనా పొరపాట్లు జరిగివుంటే మేము ఇచ్చిన దాని మీద పొరపాట్లు వ్యక్తులకు లేకుండా ఎవరికైతే నష్టపరిహారం చెందాలో చెందకుండా వేరే వాళ్లకి చెందినట్లయితే మేము పరిశీలించి తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటామని మాట చెప్పాను. ఈ రెవెన్యూ అధికారులు రికార్డ్సు మారుస్తున్నారు, ఈ రుజువులు మారిపోతున్నాయి అనే అంశం ఈ నష్ట పరిహారం చెల్లింపు సంబందాలను ఒకటి. ఈ పత్రికల ద్వారా వచ్చిన వెంటనే సంబంధిత జిల్లా కలక్టరు ఇప్పటికే వారి మీద ఎంక్వైరీ చేయించి నష్టపరిహారం ఇతర వ్యక్తులకు ఇచ్చినది అనేది అటువంటిది బేస్‌లెస్ ఆరోపణ. ఇది నమ్మశక్యం కానిది, క్రాస్డు చక్‌తో ఇచ్చింది. రికార్డ్సు మారుస్తున్నారన్నది, రెవెన్యూ అధికారులు ఇప్పటికే ఆ జిల్లాలో యాక్షన్ తీసుకున్నారు. కలక్టరు ఆర్డర్ చేసి తప్పు చేసిన 4గురిని సప్పెండు చేశారు. వారు తాసీల్‌దారు, సీనియర్ అసిస్టెంటు, మండల్ సర్వేయర్, విలేజి రెవెన్యూ ఆఫీసర్. ఈ ఆరోపణలు రాకముందే శాఖ పరంగా వచ్చిన ఈ విషయలు దృష్టిలో పెట్టుకొని జిల్లా కలక్టరు ఎంక్వైరీ చేయించి సస్పెండు చేసిన విషయాన్ని గౌరవ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. చెల్లింపుల విషయంలో కూడా ఎక్కడ అక్రమంగా చెల్లింపులు జరగలేదని చాలా స్పష్టంగా చెప్పాను. మీ దృష్టికి ఏదైన అంశం, అన్ని అంశాలను, వేరే వాళ్లకు ఇచ్చినట్లు వుంటే తప్పనిసరిగా దానిని సవరించడానికి ప్రభుత్వ వున్నది, యాక్షన్ తీసుకోడానికి వుంది. ఈ ప్రాంతం లోపల నేను ఒక మాట చాలా బాధతో మాట్లాడుతున్నాను. మీరు సమస్యకు పరిష్కారం కావాలని మంచి ఉద్దేశ్యంతోటి మీరు మీ నియోజకవర్గం కాబట్టి 3 లక్షల రూపాయలు అడిగినారు. చాల మంచి మాట. తన ఏరియా, తన రైతులకు నష్టపరిహారం పెంచాలి, కాని ఇది దురిదేశ్యపూర్వకం కాదు సరే మిమ్ములను మేము అనడం లేదు. అదే రోజు కరీంనగర్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని వాళ్ల నాయకుడు ఎకరానికి 4 లక్షలరూపాయలు అడుగుతారు. అంటే నిజంగా మీరు సమస్య పరిష్కారం కావాలనా లేకపోతే రెచ్చగొట్టడానికా, అక్కడేమో ఒకవైపు 2 లక్షలు, 2 లక్షల 10 వేల రూపాయలు నష్టపరిహారం పంచమని మాట్లాడతున్నారు. ఈ రకంగా వుంటే ఇక్కడ ఆరోపణలుతోటి ఈకార్యక్రమం . నష్టపరిహారం చెల్లించే దాంట్లో మేము ఇప్పటికి కూడా కట్టుబడి ఉన్నాము. ఏ ఒక్క నష్టపరిహారం చెల్లింపులో కూడా అవకతవకలు జరిగినట్టు ఈ శాఖ ద్వారా నిరూపిస్తే మేము దానికి కట్టుబడి ఉన్నామనే మాట

చెబుతున్నాను. రెవెన్యూ రికార్డ్సుకి సంబంధించి, రెవెన్యూకి సంబంధించిన విషయం . అందుకే ఆర్ ఆర్ ప్యాకేజి పునరావాస పథకంలో కూడా మేము పునరావాసం సంబంధించి నిర్వాసితుల కోరిక మేరకే నిర్వాసుతుల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాము. ఒక్కరు ఇక్కడ కావాలని అక్కడ కావాలని కాని డిమాండ్ చేయడం లేదు. దయచేసి ఇందులో ఆవేశాలకు తావులేదు. ప్రభుత్వం చేసే సంకల్పం ఇప్పటివరకు మీరు అంటున్నారు. లక్షా, 30 వేలు, లక్షా 40 వేల ఎకరాలు 2004 నాటికి భూసేకరణ జరిగితే ఈ మూడు సంవత్సరాల కాలంలో లక్షా 70 వేల ఎకరాలు, మేము ఈ రకంగా కన్‌సెంట్ ఎవార్డు, జిల్లా స్థాయిలో ఒక కమిటి, రాష్ట్ర స్థాయిలో ఒక కమిటి , ఆ రకంగా కన్‌సెంట్ అవార్డు కూడా చేస్తావున్నాము. ఏమైన పొరపాట్లు జరిగితే తప్పనిసరిగా ప్రభుత్వం సరిదిద్దుకోడానికి తయారుగా వున్నది. పేద వాళ్లకి న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం వున్నది. నిర్వాసితులకు మానవతా దృక్పదంతో చేయడానికి ఈ కార్యక్రమలు మేము మొదలు పెడుతున్నాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, వారు ఎంతో కష్టపడి సమాధానం చెప్పినందుకు ఎంతో గొంతు చించుకొని మిమ్ములను ప్రాధేయపడ్డందుకు మంచి కన్‌క్లూజన్‌కు రండి, మొదటిది హంద్రీ నీవా సంబంధించి దానిని మరొకసారి నేను ఇచ్చిన కాగితాలను దృష్టిలో పెట్టుకొని అక్రమంగా డికెడి పట్టా భూములకు నష్టపరిహారం ఇచ్చింది వాస్తవమా? కాదా? అది తెలుసు కొని అసెంబ్లీకి రిపోర్టు ఇవ్వండి. ఆర్ ఆర్ ప్యాకేజి ఎట్టి పరిస్థితులలో కూడా సన్నకారు, చిన్నకారు రైతులకు, వాళ్లకు ఇష్టం ఉన్నా లేకున్నా వాళ్ల భూమి ముట్టుకోకుండా ప్రభుత్వం తరుపున ఉత్తర్వు జారీ చేస్తారా? నా నియెజకవర్గంలో చంద్రబాబునాయుడుగారు 4 లక్షల రూపాయలు అన్నారు రాజకీయం చేశారని అన్నారు తప్పకుండా ఈ నాటి పరిస్థితులలో అవసరమని మనస్పూర్తిగా చెప్పారు. అయినప్పటికి మీ ప్రభుత్వం మీరు 3 లక్షలు రూపాయలని ఇప్పుడు అన్నారు. మీరు 3 లక్షలు అంటే, వారు 4 లక్షలు అన్నారని వారి మీద అపనింద వేశారు. పోనీ మీరు అన్న 3 లక్షలు అయినా మీరు సిద్ధమేనా, అదైనా ఇప్పిస్తారా? ఇప్పించకపోతే వాళ్లు బ్రతకలేరు. ప్రభుత్వ నష్ట పరిహారం ఇప్పిస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, పెద్దలు రాజశ్వేరరావుగారు హంద్రీ నీవా డికెడి పట్టాలు ఇచ్చి నష్టపరిహారం అక్రమంగా ఇచ్చారని అన్నారు. ఇది మీరు స్పెషల్ ఆఫీసర్‌తో ఇన్‌వెస్టిగేషన్ చేస్తారా అని, ఇప్పటివరకు అటువంటిది జరగలేదని నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు ఇచ్చిన కాగితాలు ఏవైతే ఉన్నాయో దాని మీద పూర్తిగా పరిశీలించి ఎంక్వైరీ చేయించి మళ్లీ మీకు సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తాను. ఎక్కడ ఏమైనా లోటుపాట్లు అయితే ఆ అధికారుల మీద చర్య తప్పనిసరిగా తీసుకుంటాము. ప్యాకేజిలో చిన్న రైతులు భూములు కోల్పోతున్నారు కాబట్టి అలా చేయక మీరు ఏమైనా ఆదేశాలు ఇస్తారా?

**ఉ.11.00**

సాధ్యమైనంతవరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు కోసం నష్టపోతున్న ముంపుకు గురవుతున్న ప్రజల కోరిక మేకు పునరావాస కేంద్రాలకు కావలసిన భూమిని కొనుగోలు చేయటం జరిగింది. ఈ విషయంలో చిన్న, సన్నకారు రైతులకు సమస్యలు వచ్చివుంటే మళ్లీ అటువంటివి రాకుండా ప్రత్యామ్నాయ పునరావాస కేంద్రాలకు భూమిని తీసుకొనే విషయంలో నిర్వాసితులకు ఇప్పించే ప్రయత్నం చేస్తాము. నేను మూడు లక్షల, నాలుగు లక్షల విషయం జోలికి వెళ్లడం లేదు. వాళ్లు మూడు లక్షలు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు దశలుగా భూసేకరణ కార్యక్రమాన్ని చేపడుతుంది. ముందుగా ల్యాండ్ అక్విజిషన్ అధికారులను, రైతులను కూర్చోబెట్టి వారు ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఆ నిర్ణయం ప్రకారం అమలు చేస్తుంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన తరువాత ఎన్నో ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణం చేపట్టి ఇంతవరకు లక్షా 30 వేల ఎకరాలు కన్సెంట్

అవార్డ్ క్రింద చేపట్టగా ఈ ప్రభుత్వం వచ్చిన ఈ మూడు సంవత్సరాల కాలంలో లక్షా 70 వేల పైచిలుకు కన్సెంట్ అవార్డ్ క్రింద చేపట్టడం జరిగింది. ఈ కన్సెంట్ అవార్డ్‌కు సంబంధించి ఇంతవరకూ ఎక్కడా ప్రాబ్లం రాలేదు. ఒకవేళ ప్రాథమిక దశలో ఏవైనా సమస్యలొస్తే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతనవున్న ప్రజాప్రతినిధులతో కూడిన కమిటీ ఆ నష్ట పరిహారం పెంచటానికి కృషి చేస్తుంది. ఒకవేళ అదీ సరిపోకపోతే రాష్ట్ర స్థాయిలోని కమిటీ పెంచటానికి ప్రయత్నం చేస్తుంది. నాకున్న అవగాహన మేరకు ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయి కమిటీకి వచ్చిన కేసులు ఏ ఐదారు మాత్రమే వుంటాయి. రాష్ట్ర స్థాయిలో కూడా ఇష్టం లేకపోతే న్యాయస్థానాలున్నాయి. ప్రభుత్వం వుంది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

కన్సెంట్ అవార్డ్ అనేది ఇవ్వాళ నేను మొదలుపెట్టింది కాదు. కన్సెంట్ అవార్డ్ దేనికి? నష్టపోతున్న రైతులకు బాధ కలుగకుండా వారి ప్రమేయంతోనే వాళ్ల ఒప్పందం మేరకే చేసే ప్రయత్నం. ఏవైనా ప్రాజెక్టులకొరకు, మిగతా వాటి కొరకు భూసేకరణ నిమిత్తం ప్రభుత్వానికి నిర్బంధ భూసేకరణ చట్ట వున్నప్పటికీ ఈ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో ఎక్కడా ఆ చట్టాన్ని ఉపయోగించలేదని నేను ప్రస్తావిస్తున్నాను. ఈ భూసేకరణకు సంబంధించిమూడు దశల ద్వారా భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేసేవిధంగాచట్టంలోని ప్రక్రియ మేరకు వారికి పరిహారం అందించటం జరుగుతుంది. ఈ విషయంలో వారిని న్యాయస్థానాలకు పొమ్మనడం లేదు. జిల్లా స్థాయిలో రైతుల సమ్మతితోనే వారికి నష్టపరిహారాన్ని సాధ్యమైనంత ఎక్కువగా ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్నాము.

**క్వశ్చన్ నెంబర్29( 7946) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేయడమైనది.**

## పత్రికా స్వేచ్ఛ ఉల్లంఘన

**ప్రశ్న నెం.30( 7975)**

సర్వశ్రీ కె.కళావెంకటరావు(వనుకూరు) ,కె.బలరామకృష్ణ మూర్తి(అద్దంకి) ,యనమనల రామకృష్ణుడు (తుని ), కె.అచ్చన్నాయుడు,(హరిశ్చంద్రాపురం) సిహెచ్.రాజేశ్వర రావు, కె.మోహన రావు (పాతపట్నం )-గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నదిగా భావించిన నెం. 938 జీవోను పూర్తిగా రద్దు పరచడమైందా?

ఆ. అయితే, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా సరళిని గమనించడానికి వేరే ఇతర విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నదా?

ఇ. అయితే, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలు ఏమిటి? ఆ వివరాలు ఏమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరపున) (శ్రీ డి. శ్రీనివాస్,)**

అ. అవునండీ పత్రికా స్వేచ్ఛను హరించాలన్నది ఆ జీవో ఉద్దేశం కాదు.

ఆ. లేదండీ.

ఇ. పత్రికా స్వేచ్ఛకు ప్రభుత్వం అత్యంత గౌరవాన్ని ఇస్తున్నది.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, భారత దేశ ప్రజాస్వామ్యం నాలుగు స్థలంభాల మీద ఆధారపడివుందని చెప్పి మనమందరం అనుకుంటున్నాము. అందులో పత్రికలది నాలుగవ స్థంభం అని మనం అంగీకరించినా అది అమలు జరగటం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షనాయకుకులుగా వున్నప్పుడు పత్రికల్లో రాసిన ఆరోపణలు కాని ప్రజా సమస్యలు కాని పవిత్రంగా భావించాలని చెప్పడం ఒకసారి ఈ సభలోగుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం చేస్తున్న అవినీతి కార్యక్రమాలు, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, విధానాలను పత్రికల్లో స్పష్టంగా బయటపెడుతున్నాయనే ఉద్దేశంతోనే.......

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలురావటంతో మాట్లాడకుండా కూర్చున్నారు.)

Mr. Speaker : This is question hour, you cannot deviate........

శ్రీ కె.అచ్చన్నాయుడుః ఈ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను స్పష్టంగా బయటపెడుతున్నాయనే ఉద్దేశంతోఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక....... ఏదో నేను విమర్శించాలని చెప్పటం లేదు......... మీరు కూడా చూశారు......... రాష్ట్రంలో పత్రికా విలేకరుల మీద దాడులు కాని, పత్రికా సంపాదకుల మీద దాడులు అలాగే పత్రికాధిపతుల మీద కూడా దాడులు ఈ మూడు సంవత్సరాల్లో జరిగినట్లుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదని అందరికీ తెలుసు. ఈ రోజు మనం ఒకసారి ఆలోచన చేయాలి.

మిస్టర్ స్పీకర్ః సప్లిమెంటరీ అడగండి........

శ్రీ కె.అచ్చన్నాయుడుః ముఖ్యమంత్రి గారు మొదటి నుంచీ పత్రికలను చదవొద్దు, చూడొద్దు, మన పని మనం చేసుకుందాం అని ముఖ్యమంత్రి గారు ఎక్కడికి వెళ్లినా మాట్లాడడం చాలా దురదృష్టకరం.నేను మంత్రి గారిని అడుగుతున్నాను. పత్రికలలో వెలుగు చూసే వాస్తవాలను తట్టు కోలేకే ఈ ప్రభుత్వం జీవో 938ని తీసుకురావలసిన అవసరం వచ్చిందా కాదా చెప్పాలని కోరుతున్నాను. ఆ రోజున ముఖ్యమంత్రి గారు పవిత్రమైన ఈ శాసనసభలో జీవో 938ని తీసుకొచ్చిన విషయం నాకు తెలియదని చెప్పారు. ఆ జీవో వచ్చిన వెంటనే నేను అధికారులకు నిలుపుదల చేయమని చెప్పినట్లు కూడా తెలియజేశారు. మేము రైట్ టు ఇన్‌ఫర్మేషన్ చట్టం క్రింద ఆ సమాచారాన్ని సేకరించి తెలుసుకోవటం జరిగింది. ఆ జీవో ప్రధాన కార్యదర్శి సంతకం అయిన తరువాత ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టిన తరువాత కూడా ఈ సభలో అవాస్తవాలు పలకటం ఎంతవరకు సబబు అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారి సంతకంతో విడుదలైన ఆ జీవో విషయంలో ముఖ్యమంత్రి గారు ఈ నిండు సభలో నాకు తెలియదని అవాస్తవాలు మాట్లాడటం ఎంతవరకు సబబు అని మంత్రి గారు తెలియజేయాలి. ఇప్పటికైనా సరే ముఖ్యమంత్రి గారు ఆ విధానం మార్చుకోవాలి. ఏ ముఖ్యమంత్రి అయితే పత్రికల మీద, పత్రికా సంపాదకుల మీద పత్రికా యజమానుల మీద దాడులు చేయిస్తున్నారో ఆ ముఖ్యమంత్రే స్వయంగా ఒక పత్రికను పెట్టటం ఎంతవరకు సబబు అని నేను ఈ సభలో అడుగుతున్నాను.(మైక్‌కట్ అయ్యింది)

మిస్టర్ స్పీకర్‌ః అచ్చెన్నాయుడు గారూ, మీరు వేసిన స్పెసిఫిక్ ప్రశ్నకు మినిస్టర్‌గారు సమాధానమిచ్చారు. దానిపైన ఉప ప్రశ్న అడగాలి తప్ప మీరు ప్రశ్నోత్తరాల సమయంలో జనరల్ డిబేట్ చేస్తే ఎలా? ఇప్పటికే 11.10 అయ్యింది. ప్రశ్నోత్తరాల సమయంలో జనరలైజ్ చేసి మాట్లాడితే ఇది కేవలం అల్లరి చేయటం తప్ప మరొకటి కాదు. మీరు ఉప ప్రశ్న స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ కె.అచ్చన్నాయుడుః జీవొ 838 విడుదలైన రోజు ముఖ్యమంత్రి గారు ఆ జీవో విడుదలైన విషయం నాకు తెలియదు. నాకు తెలిసిన వెంటనే దానిని నిలుపుదల చేయమని అధికారులకు ఆదేశించానని చెప్పారు. నేను మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ప్రధాన కార్యదర్శి సంతకంతో మరియు ముఖ్యమంత్రి గారి సంతకంతో ఆ జీవో విడుదలైన విషయం వాస్తవమా కాదా చెప్పాలని నేను అడుగుతున్నాను.
ఉ.11.10

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, అంశాలు లేవనెత్తాలనుకుంటే, ప్రభుత్వాన్ని విమర్శించాలనుకుంటే ...... నాకు దీన్ని బట్టి అర్థమైందేమంటే వారికి ఏ అంశాలు దొరకడం లేదు. ప్రభుత్వం బ్రహ్మాండంగా పని చేసుకుంటూ పోతోంది. వీళ్లు ఈ విధంగా మాట్లాడడంలో ఏమైనా అర్థం వుందా? నేను జీఓ యొక్క మెరిట్స్, డీమెరిట్స్ లోకి పోదలుచుకోలేదు. అలా నేను పోదలుచుకుంటే అసలు మీకు వాయిస్సే ఉండదు. మా ముఖ్యమంత్రిగారు అవసరమైన దానికంటె ఎక్కువగా ఉదార స్వభావంతో జీఓ ను విత్‌డ్రా చేశారు. వాస్తవంగా చెబుతున్నాను నేను, ఫిబ్రవరి 20 నాడు ఆ జీఓ జారీ అయితే 22 నాడు జీఓ ఆర్‌టి నెం . 980 ద్వారా అది రద్దయిపోయింది కూడా . దాని మీద చర్చించవలసిన అవసరం ఏమాత్రం కూడా కనబడడం లేదు. అందుకే దాని డీటెయిల్స్‌లోకి పోదలుచుకోలేదు. ఈ జీఓ లో వున్న సారాంశం ఏమిటి? ఎక్కడైనా ప్రభుత్వానికి సంబంధించి అధికారులపైనా గాని , ప్రభుత్వానికి సంబంధించిన పెద్దలకు గాని వారియొక్క కార్యక్రమాలను నిర్వహించడంలో వాస్తవంగా ఏవైనా తప్పులైతే ఖచ్చితంగా పత్రికలే కాదు, ఎవరైనా ప్రజల దృష్టికి తీసుకపోవచ్చు. కానీ అనవసరంగా ఆరోపణలు చేయడం ద్వారా, అది వాస్తవం అన్న రకంగా చిత్రీకరణ జరపడం రాజ్యాంగబద్దంగా Under sub section (4) of Section 199 of Cr. P.C. and Chapter 21 of I.P.C., 1973 laid down the provisions under which a Government Servant while discharging official duties can seek protection under law by filing cases in the civil court through Public Prosecutor against the false allegation aimed at them. False allegations వచ్చినపుడు, ఈవిధంగా చేసే హక్కును మనకు రాజ్యాంగం నిర్ణయించింది. దీని మేరకు చాలా పర్యాయాలు ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు గానీ , ప్రభుత్వానికి సంబంధించిన ఇతర పెద్దలు గానీ కోర్టులకు వెళ్లడం చాలాసార్లు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాదు, తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా వెళ్లారు. కనుక ఈ హక్కును ఎవ్వరూ కాజేయలేరు. అయితే ఒక్క ప్రభుత్వమన్నది ట్రాన్స్‌పరెంటుగా పని చేస్తున్న సందర్భంలో ... we are more committed in working for the upliftment of the weaker sections and development of the state. ప్రతి అధికారికి వస్తున్న వార్తల గురించి, వాస్తవాస్తవాలను చూసే సమయం కూడా ఉండకపోవచ్చు . ఈరోజు మనం అసెంబ్లీకి వస్తున్నాం, ఉదయం 8.30 గంటలలోపు మనం ఇక్కడ వుండాలి, పేపర్లు చదివే అవకాశం కూడా లభించడం లేదు. కనుక ఎక్కడైనా అవాస్తవాలు ప్రచురించబడితే వారికున్న రైట్‌ఫుల్ హక్కు ప్రకారం దాన్ని ఛాలెంజ్ చేసే అధికారాన్ని ఎవ్వరూ కూడా కాజేయలేరు. అయితే కొన్ని సమయాలలో ఏమి జరుగుతోందంటే కొన్ని డిపార్టుమెంట్లలో దాన్ని పట్టించుకోవడం లేదు. అధికారులు ఎవరైనప్పటికీ ఫైనల్‌గా రెస్పాన్సిబిలిటీ

ప్రభుత్వానికి ఉంటుంది గనుక ఆ అంశాన్ని కమిషనర్ (ఐ అండ్ పిఆర్)కు అప్పజెప్పారు. వారి ప్రధానమైన లక్ష్యం ఏమంటే, న్యూస్‌పేపర్లలో ఏమి వస్తోంది, ఏమిటి కథ, ఏమి ఆరోపణలు వస్తున్నాయి తదితర విషయాలను వాచ్ చేయడం . వారి ప్రభుత్వంలో ఏమి జరిగిందో మాకు తెలియదు గానీ, ఏదైనా ఒక పర్టిక్యులర్ శాఖకు సంబంధించి న్యూస్ ఐటెమ్ వస్తే మాప్రభుత్వంలో డెయిలీ దాన్ని సంబంధిత మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీకి పరిశీలన కొరకు పంపడం జరుగుతోంది. That is what the Commissioner, I & P.R., is doing. ఆయన్ను ఆథరైజ్ చేసి ఏమైనా వుంటే వాటిని సక్రమంగా, కరెక్టుగా పరిశీలించుకుని వాటిపై కేసులు వేసే అధికారం ఇచ్చారు. అది suo motu without the intervention of the concerned officer, if the Public Prosecutor feels necessity straight away వాళ్లే కోర్టులో డైరెక్టుగా ఫైలు చేసే అధికారం వుంది. ఎవరైనా కానీయండి, ఏ ప్రభుత్వమైనా ఉండనీయండి, వారిపై అవాస్తవాలు, gobels compaign జరుగుతుంటే వారికి చట్టబద్ధంగా వుండే హక్కును వినియోగించుకోవడం తప్పా? అది ఎవరికైనా వర్తించవచ్చు . కనుక దీనిపై అనవసరమైన చర్చ చేయడం సమంజసం కాదు. మేము అవినీతిపరులమైతే, మేము అన్యాయం చేసివుంటే, ఈ రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుంటే, వ్యవసాయం ఒట్టి దండగని అని వుంటే, ఇరిగేషన్‌ను పట్టించుకోకుండా ఉంటే , ఈరోజు అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వకుండా వుంటే, మేము చేసేవి పొరపాట్లయితే ప్రజలు మమ్ములను దండిస్తారు, దానికి ఎవ్వరూ ఏమీ చేయలేరు. ఫైనల్‌గా ఎవరు రాంగ్, ఎవరు రైట్ అని ప్రకటించే హక్కు ప్రజలకు వుంది. సమయం, సందర్భం వచ్చినపుడు నిర్ణయిస్తారు. ఊరకే భుజాలు ఎగరేయడం కాదు, మేము చాలా పవిత్రమైన మనుష్యులం అని చెప్పడం కాదు. మిత్రులు అచ్చన్నాయుడు గారిని నేను అభినందిస్తున్నాను. పవిత్రమైన అసెంబ్లీ అని అన్నారు, దాన్ని యాక్సెప్ట్ చేసినందుకు సంతోష పడుతున్నాను. సభను పవిత్రంగా ఉంచడానికి ప్రయత్నం చేద్దాం అందరం కలిసి. పవిత్రంగా నడుచుకునే విధంగా వ్యవహరిద్దాం . స్పీకర్‌గారిని గౌరవిద్దాం . ప్రజలు మన మీద దృష్టి సారిస్తున్నారు, చూస్తున్నారు, కావున వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని పవిత్రంగా వ్యవహరిద్దామనే మాట మీద్వారా మనవి చేస్తూ, జీఓ కు సంబంధించి చర్చించవలసిన అంశం ఏ మాత్రం లేదనే భావనను నేను వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. జీఓ చాలా చక్కగా వుందని మంత్రిగారు చెబుతున్నపుడు మరెందుకు దాన్ని మీరు ఉపసంహరించుకున్నారని అడుగుతున్నాను. రెండు – అన్ని ప్రతిపక్షాలు అడుగుతున్నపుడు ఆ జీఓ వచ్చిన తర్వాతే నేను దాన్ని చూశాను, ముందు అది నా దృష్టికి రాలేదని ముఖ్యమంత్రిగారే స్వయంగా హౌస్‌లో ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రిగారు నోట్ ఫైలు మీద సంతకం చేశారా లేదా చెప్పాలని మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాం, అది చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఆ జీఓ చాలా చక్కగా వుంది, బాగా వుందనో, ఇంకొక విధంగా వుందనో న్నే దాన్ని praise చేయలేదు. కాని దాన్ని ఒకటికి పదిసార్లు చదివి , ఒక్కొక్క సెంటెన్స్‌ను క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ ఇది కేవలం ప్రతి డిపార్టుమెంటు అధికారి పత్రికలను పరిశీలించి, మీడియాను పరిశీలించి వారి సమయాన్ని వృధా చేసుకునే దానికంటే Commissioner of I & P.R., who is authorized officer to watch the media. ప్రభుత్వంపై వచ్చే అన్యాయమైన ఆరోపణలు, అసత్యాలు వచ్చినపుడు వారి హక్కును వినియోగించుకుని న్యాయాన్ని కోరడానికి ఈ జీఓ. సంకల్పించింది. అంతేగానీ దాన్ని ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారో నేను ముందే చెప్పాను కదా ! ముఖ్యమంత్రిగారు అవసరమైన దానికంటె ఎక్కువ ఉదారంగా వ్యవహరించి దాన్ని విత్‌డ్రా చేశారు. ఇక దాని మీద పేచీయే లేదు. That's done. ఈ హక్కైతే

పోలేదు కదా, ఐపిసి క్రింద ఏ హక్కైతే వుందో దాన్ని ఎవరూ కాజేయలేరు కదా ! మీరూ చేశారు, మేమూ చేశాం, మీ టైములో ఆఫీసర్లు వేసిన కేసులు, రికార్డులు నాదగ్గర వున్నాయి. కనుక ఒకరి హక్కులను మరొకరు హరించలేరు. ఎవరి హక్కులు వారికి వుంటాయి. రాజ్యాంగం వుంది, దాని ప్రకారమే మనం నడుచుకుందాం .

(INTERRUPTIONS)

MR. SPEAKER: The Papers to be laid on the Table are deemed to be laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy in each of Twenty Sixth; Twenty Seventh and Twenty Eighth Annual Reports of the Andhra Pradesh Meat Development Corporation Limited for the years 2002-2003; 2003-2004 and 2004-2005, in compliance with Section 619-A of the Companies Act, 1956 along with reasons for delay.

2. A copy of the 30th Annual Report of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2004-2005, in compliance with Section 619-A of the Companies Act, 1956.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

ప్ర. నం . 7975 (30) కం .

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్) ః స్పీకర్ సార్, మంత్రిగారి మొత్తం వివరణ విన్న తర్వాత మేము అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాలేదని భావిస్తున్నాం . 938 జీఓ ఈరోజు చర్చకు వచ్చినపుడు, ముఖ్యమంత్రిగారు నాకు తెలియకుండా జీఓ వచ్చింది గనుక విత్‌డ్రా చేస్తున్నాం, ఈ జీఓ ఇవ్వడం పొరపాటు అనే పద్ధతిలో వారు ఆరోజు మాట్లాడి, జీఓ గురించి నాకు తెలియదన్న విషయం వాస్తవం కాదని సభ దృష్టికి తీసుకరావడానికి మేము ఈ ప్రశ్న వేశాం .

ఉ.11.20

ఇన్ఫర్మేషన్ చట్టం ప్రకారం ఆ జిఒ పైన ముఖ్యమంత్రిగారి సంతకం ఉంది. వారు సభను తప్పు దోవ పట్టించారని మేము ప్రశ్న వేస్తే మంత్రిగారు సమాధానం విన్న తరువాత చాలా స్పష్టంగా దీనిని పూర్తిగా సమర్థిస్తున్నారు. అవును పత్రికా స్వేచ్ఛపైన మీడియా వాచ్ పెట్టామని అని అది కరెక్టని అంటున్నారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తామనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. జిఒ ముసుగులో చేస్తున్న తప్పును కప్పి పుచ్చుకోవడానికి పత్రికా స్వేచ్ఛపై దాడి చేస్తామనే మంత్రిగారి సమాధానానికి మా నిరసన తెలియ చేస్తున్నాము. దీనికి ముఖ్యమంత్రికి ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి. కాబట్టి దీనికి నిరసన తెలియచేస్తూ తెలుగుదేశం పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(టిడిపి సభ్యులు సభ నుండి నిష్క్రమించారు. )

శ్రీ డి. శ్రీనివాస్ః మేము పత్రికా స్వేచ్ఛకు వ్యతిరేకం కాదు. పత్రికా స్వేచ్ఛను పూర్తిగా గౌరవిస్తాము. స్వేచ్ఛ అంటే వాస్తవాలను వివరంగా వ్రాయవచ్చు. వ్యక్తులు అయినా, ప్రభుత్వం అయినా చేసిన పొరపాట్లను ప్రచురించవచ్చు. అందరికీ జ్ఞానోదయం కలుగుతుంది. కాని సంబంధం లేని విషయాలు వ్రాసి అనవసరమైన రీతిలో బురద చల్లే కార్యక్రమం చేస్తే , క్యారెక్టర్ అసాసినేషన్ చేస్తే అది ఎవరైనా అటువంటి సంఘటన జరిగితే పత్రికా స్వేచ్ఛ ఎలా ఉందో , అదే విధంగా ప్రజలందరూ కూడా ఐపిసి ప్రకారం న్యాయం కోరవచ్చు. డిఫర్మేషన్ ఫైల్ చేయవచ్చు. ఐపిసిలో ఈ క్లాజ్ ఎందుకు పెట్టారు. మేము మాట్లాడే ప్రతి అంశాన్ని డిజ్ ఇంటరప్ట్ చేసి మేము సమర్థిస్తున్నాములంటే ఎలా? పత్రికలకు ఇంకా పూర్తి స్వేచ్ఛ ఉండాలని అంటున్నాము. ఏ ఎడిటర్ కాని పత్రికా యాజమాన్యాన్ని మా ఇష్టానుసారంగా వ్రాస్తాము కొంతమంది జీవితాన్ని చెడగొడతాము అనే భావనతో పత్రికా అధినేతలుంటారని నేను అనుకోవడం లేదు. క్రింది స్థాయిలో కొన్ని వార్తలు వస్తాయి. అది వారి దృష్టిలో ఉంటుందో లేదో తెలియదు. అవి తప్పు అయితే వ్యక్తిని కాని డిపార్ట్మెంట్ను కాని నష్టపరిచే విధంగా వ్రాస్తే దాని గురించి న్యాయం కోరడం తప్పా అధ్యక్షా? లిస్టు ఉంది. వారి హయాంలో కొన్ని కేసులు బుక్ అయ్యాయి. వారు దానిని అర్థం చేసుకొని ఆరు నెలల క్రింద అయిన దానిగురించి ప్రశ్న వేసి ఇలా మాట్లాడడం మంచిది కాదు. Once again, I would like to submit that this Government believes in the total freedom of the Press and not only the Government but also the Congress Party as such committed to the freedom of Press. కనుక దానిలో రెండవ ఆలోచన లేనే లేదు. I want to make it amply clear.

## ప్రభుత్వ బిల్లులు

## 2007, ఆంధ్రప్రదేశ్ ఆరాధన లేదా ప్రార్థనా స్థలములలో అన్యమత ప్రచార (నిషేధం) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI J. RATNAKAR RAO: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Propagation of other religion in the places of worship or prayer (Prohibition) Bill, 2007. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Propagation of other religion in the places of worship or prayer (Prohibition) Bill, 2007. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

శ్రీ నోములనర్సింహయ్యః మన రాజ్యాంగం మత ప్రసక్తి లేని లౌకిక రాజ్యాంగం . అయినా కొన్నిటికి నిషేధం పెట్టవలసిన , కర్బ్ చేయవలసిన అవసరం ఏమి ఉంది? రాజ్యాంగంలోనే ఆ స్పిరిట్ ఉంది. ఒక మతం ఇంకొక మతాన్ని కర్బ్ చేయకూడదని ఉంది. ఉన్న చట్టాలు సరిపోతాయి. మరల చట్టాలు చేసి కాంట్రడిక్ట్ చేయడానికి పనికి వస్తుంది. ఇప్పటికే రెలీజియస్ స్పిరిట్ లేక రకరకాలు డామేజ్ జరుగుతుంది. Our C.P.I.(M) Party is opposing the introduction of this Bill.

## 2007, హైదరాబాద్, నగర పాలక సంస్థల (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI DHARMANA PRASADA RAO: (DEPUTIZING THE HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2007. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2007. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

SRI AKBARUDDIN OWAISI: Sir, today kindly take up the zero hour.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు 11.30 అయింది. ఇంకా ఇష్యూస్ పైన చర్చ జరగాలి. We will have tea break for ten minutes and then we will take up the discussion on the land issue. I will take up zero hour from tomorrow onwards.

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 11.26 a.m., for ten minutes for Tea break )

(The House re-assembled at 11.39 AM with Sri N. Manohar in the Chair)

...

CHAIRMAN: Let us continue with Short Discussion.

SRI AKBARUDDIN OWAISI: Sir, Zero Hour has to be taken up now.

CHAIRMAN: Tomorrow it will be taken up.

ఉ. 11.40

## లఘుచర్చ
## ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: (వాయల్పాడు) ఈరోజు ...

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,

ఛైర్మన్: నోముల నర్సింహయ్య గారు, టైం చాలా తక్కువ ఉంది. Even before he starts .......

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు కిరణ్‌కుమార్ రెడ్డి గారికి చెప్పదలచుకుందేమిటంటే, రెవెన్యూ మినిస్టర్ గారు నోట్ ఇచ్చారు. నోట్‌కి సంబంధించిన అంశాలకు సంబంధించి వారు ఎంత సేపు మాట్లాడినా, ఏది మాట్లాడినా నాకు అభ్యంతరం లేదు. కాని, నోట్‌లో లేని అంశాల గురించి, మన రాష్ట్రానికి సంబంధం లేని అంశాల గురించి మాట్లాడడం బాగుండదు. వారు పదే పదే మార్క్సిస్ట్ పార్టీ కోసం, ఈ భూములకు సంబంధించి ప్రభుత్వం చర్చ పెట్టినట్లు అనుకుంటున్నారు. మాకు కూడా మీరు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారి సజెషన్ తీసుకుంటున్నాను. ఆ ఛాప్టర్ అయిపోయింది. వెస్ట్ బెంగాల్ జోలికి ఈరోజు రాను. నేను చెప్పిన వాటిల్లో ఏమైనా పొరపాటు ఉంటే వాళ్లను ప్రెస్ ద్వారా చెప్పమనండి. లేకపోతే, బయట దానికి చర్చ పెట్టుకుందాము. ఈరోజు వారి జోలికి వెళ్లను.

(శ్రీ నోముల నర్సింహయ్య చే అంతరాయం)

CHAIRMAN: Let him complete .... నర్సింహయ్య గారు మీరు దయచేసి వినండి. Let him continue. దాని తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: నిన్న, మా పెద్దలు రామయ్య గారు మాట్లాడుతూ వాయిల్పాడు మండలంలో ఇంపాల పల్లి అనే కాలనీలో ....

(శ్రీ నోముల నర్సింహయ్య చే అంతరాయం)

కూర్చోండి సార్. వాస్తవాలు మాట్లాడితే చురకలు పడతాయి. ఏమి చేసేది?

CHAIRMAN: నర్సింహయ్య గారు, సభ ప్రారంభం కాగానే నేను మీకే అవకాశం ఇచ్చాను. Let him start అండి. ఇంటరప్షన్స్ ఇస్తే వారు ఎలా కంటిన్యూ చేస్తారు? Please sit down. I will give you opportunity. Please sit down.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వారు చాలా తెలివైన లెక్కలు చెప్పారు. ఏదీ పొరపాటుగా చెప్పలేదంటున్నారు. వారు, భూములు పంచిన చోట రెండు లక్షల డెబ్బై అయిదు వేల చదరపు కిలో మీటర్లు ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన భూ విస్తీర్ణం. బెంగాల్‌కు సంబంధించి ఎనభై ఎనిమిది వేల 752 చదరపు కిలో మీటర్ల భూ విస్తీర్ణం. దాదాపు రెండంతలు ఎక్కువ ఉంది. ఇది నేను చెబుతున్నది కాదు. అమార్త్యసేన్ అన్నటువంటిది. అన్ని రకాలుగా భూసంస్కర్ణలు చెయ్యడం వల్లనే బెంగాల్‌లో కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. రోశయ్య గారు అమార్త్యసేన్‌ని కీర్తించి, కీర్తించి వెళ్లారు. మన దగ్గర జనసాంద్రత 275 ఒక కిలోమీటరుకు. వాళ్ల దగ్గర 970 సార్. చీఫ్ విప్ గారు నేల విడిచి సాము చేస్తే ఎట్లా?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఇంతకూ నేను చెప్పింది తప్పు అని చెప్పలేదు వారు. చర్చ మనం బయట పెట్టుకుందాము. పెద్దలు రామయ్య గారు మాట్లాడుతూ ఇంపాల్ పల్లి అనే గ్రామంలో ఒక 200 ఇళ్లు ఇచ్చారు మళ్లీ 100 ఇళ్లు క్యాన్సిల్ చేసారని చెప్పారు. నా నియోజకవర్గంలో అటువంటి గ్రామం లేదు. ఒక వేళ వారి దగ్గర సమాచారం ఉంటే దయచేసి ఇవ్వమనండి. నా నియోజక వర్గమే కాదు, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో అయినా సరే బినామి పేరు పై కాని లేక అర్హత లేని వారికి ఇళ్లు ఉంటే ఈ ప్రభుత్వం క్యాన్సిల్ చెయ్యడానికి సిద్ధంగా ఉంది. అసలు గ్రామం పేరే లేనిది నూరు ఇళ్లు ఎట్లా శాంక్షన్ చేసారని అడుగుతున్నారు. వారి దగ్గర సమాచారం ఉంటే ఇవ్వండి. లాకునాస్ ఉంటే రెవెన్యూ మినిస్టర్ గారికి, హౌసింగ్ మినిస్టర్ గారికి ఇవ్వమనండి. ఖచ్చితంగా అటువంటివి క్యాన్సిల్ చెయ్యాలి. అటువంటి పల్లె అయితే నా నియోజకవర్గంలో లేదు.

ఇతర డిమాండ్స్‌లో ఏమున్నాయంటే, గుడిసెలు వేసుకున్న వారికి హౌస్ సైట్ పట్టా ఇవ్వాలని అంటున్నారు. ఈ ప్రభుత్వం హౌస్ సైట్ వరకే నిలిచిపోలేదు. ప్రతి ఒక్కరికీ పర్మెనెంట్ హౌస్ కట్టించాలని ప్రభుత్వం లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో మూడు సంవత్సరాలలో గుడిసె లేని ఆంధ్రప్రదేశ్‌గా దేశంలోనే మొట్ట మొదట రాష్ట్రం, ఒక్క గుడిసె కూడా లేకుండా చెయ్యాలని మా లక్ష్యం. ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించే కార్యక్రమమే మా ప్రభుత్వ లక్ష్యం. అది ఖచ్చితంగా నెరవేరుతుంది. మనం ఇళ్లు ఇస్తున్నాము. 500, 1000 ఇళ్లు ఇచ్చేది నేను కూడా విన్నాను. ఎం.ఎల్.ఏకి 500, ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌కి 500 మొత్తం వెయ్యి ఇళ్లు వస్తాయి ఒక నియోజకవర్గానికి. అది కూడా ఏ పార్టీ ఎం.ఎల్.ఏ అయితే వారి వ్యక్తులను సెలక్ట్ చేసుకుంటారు. మంత్రి అయితే వాళ్ల పార్టీని సెలక్ట్ చేసుకుంటారు. ఆ పద్ధతిలో ఉండేది. దానిని పూర్తిగా తీసి వేసి, కులం, మతం,

పార్టీ ఏమి లేకుండా, ఏ బయాస్ లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వం ఇళ్లు ఇస్తుంది. ఇదే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం.

(INTERRUPTIONS)

CHAIRMAN: I request the Members to please co-operate.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: వాస్తవాలు చెబితే ఎందుకు ఉలిక్కి పడతారు. హౌసింగ్‌కి అయిదు వందల కోట్ల రూపాయలకు పైగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. హౌస్ సైట్స్‌కి 500 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఇవన్నీ పెద్ద ఎత్తున చేయడం జరుగుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు 22,500/- రూపాయలు యూనిట్ కాస్ట్ ఉండేది. అటువంటిది ఇప్పుడు 41,200/- రూపాయలు మొబిలైజ్ చేసి ఇవ్వడం జరుగుతుంది. లూస్ సాయిల్ ఉంటే, ఫౌండేషన్ ఇబ్బందిగా ఉంటే 46,200/- రూపాయలు మనం ఆ ఇంటికి ఇస్తున్నాము. రెండు లక్షల ఇళ్లు ఉంటే అలా అనగానే ఇరవై లక్షల ఇళ్లు అవడానికి ఇది విఠలాచార్య సినిమా కాదు. ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ చాలా వచ్చాయి. మొట్ట మొదటి సంవత్సరం స్టాఫ్‌ను పెంచలేదు. వారికి రేషన్ కార్డ్స్ లేవు. ఇవన్నీ అధిగమించి, హౌస్ సైట్స్ ఒక పక్క, సెలెక్ట్ చేసేది ఒక పక్క ఈ విధంగా ఉంది. స్టాఫ్ పెంచుకోవడం ఒకటి. ఈ విధంగా 1800 వర్క్ ఇన్స్‌పెక్టర్స్‌ని కొత్తగా తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా 1100 కంప్యూటర్ ఆపరేటర్స్‌ని తీసుకోవడం జరిగింది. సిమెంట్ గోడౌన్స్ రెట్టింపు చెయ్యడం జరిగింది. బ్యాంకులలో 3,400 మంది ఖాతాలు తెరవడం జరిగింది. మొట్ట మొదటి సంవత్సరం కాబట్టి మా లక్ష్యం ఇరవై లక్షలు ఏదైతే ఉందో అది పూర్తి కాలేదు. ఆ స్పిల్ ఓవర్, ఇప్పుడొచ్చే 18 లక్షలో, 19 లక్షలో వచ్చే సంవత్సరం పూర్తి చేస్తాము. ముఖ్యంగా గుడిసెలు ఉండేవారికి హౌస్ సైట్స్ ఇవ్వడమే మా ఉద్దేశ్యం కాదు. వారికి ఇళ్లు ఇవ్వడం మా ఉద్దేశ్యమని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంబూస్పాన్ గురించి మాట్లాడారు. నేను డిక్షనరీలోచూడడం జరిగింది. అంబూస్పాన్ అంటే అర్థం ఏమిటి Government official - whose job is to examine and report complaint made by ordinary people about Government or public authority. గవర్నమెంట్ అఫీషియర్ అంటే ఇప్పుడు ఆల్‌రెడీ కలెక్టర్, జె.సి, సబ్ కలెక్టర్ ఉన్నారు. దానితోబాటు హౌసింగ్ ఎం.డి ఉన్నారు. వారు కంప్లెయింట్స్ ఇవ్వాలి. సక్రమంగా జరగడం లేదంటే, రిపోర్ట్ చెయ్యడానికి కలెక్టరేట్‌లో ఒక సెల్ పెట్టవచ్చు. వాటిని రెక్టిఫై చెయ్యడానికి మనం ప్రయత్నం చెయ్యవచ్చు. దానికి కొత్త సంస్థ పెట్టవలసిన అవసరం లేదని నా అభిప్రాయం. ఇంత పెద్ద ఎత్తున జరిగేటప్పుడు మూడు సమస్యలున్నాయి. సెలక్షన్‌లో ఎలిజిబిలిటీ పీపుల్‌ని సెలక్ట్ చెయ్యడం గ్రామాలలో ఇబ్బంది లేదు.

ఉ.11-50

గ్రామాలలో ఇబ్బంది లేదు. పట్టణ ప్రాంతాలలో, నగరాలలో ఇబ్బంది ఉంది. ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదని అప్లికేషన్‌లు కూడా థర్డ్ పార్టీచే ఎంక్వయిరీ చేయించడం జరుగుతోంది. ఈ విధంగా ఇండ్లు కట్టబోతున్నాం. ఒకవేల మైగ్రేషన్ వల్ల కానీ, వేరే ఇతర కారణాల వల్ల గాని మిస్ అయి ఉంటే వారిగురించి ప్రభుత్వం మరోసారి అవకాశం ఇస్తుంది. ప్రతి వార్డులో, పంచాయితీలో ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడం జరుగుతుంది. ఏదైనా ఓవర్‌సైట్‌వల్ల గానీ, ఇతరేతర కారణాలవల్ల గాని ఇల్లు రాకుండా ఉంటే దానికి మంత్రిగారు వారి సమాధానంలో తెలియజేస్తారనుకుంటాను. ఖచ్చితంగా అందరికీ ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది.

ఇక రెండో అంశం ఉద్యోగుల్లో ఉన్న అవినీతి గురించి. అధికార్లు అవినీతికి పాల్పడుతున్నట్లు తేలితే వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం, ఖచ్చితంగా శిక్షించడం జరుగుతుందని చెబుతున్నాను. ప్రతి ఒక ఉద్యోగి

కూడా డేటాను ఆధారంగా చేసుకొని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమంలో అవినీతి లేకుండా చూడడం ప్రభుత్వం బాధ్యత. అవినీతి అధికారులను ఖచ్చితంగా శిక్షించడం జరుగుతుంది. ఏదైనా అవకతవకలు జరుగుతుంటే వాటిని పిన్ పాయింట్ చేసి చూపించండి. ప్రభుత్వం వాటిని రెక్టిఫై చేసి అర్హత ఉంటే వారికి ఇంకా డబ్బు కావాలంటే ఇచ్చి, అవినీతికి పాల్పడ్డ అధికారుల మీద తగిన చర్య తీసుకొనడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

(శ్రీ నాగం జనార్ధనరెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ నాగం జనార్ధనరెడ్డిగారు చిత్తూరు జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నారు. అప్పుడే అవినీతి గురించి మాట్లాడలేదు. తాను కౌంటర్ చేయాల్సిన అవసరంలేదు. వారు చేపట్టిన కార్యక్రమమైన రెండు లక్షల ఇండ్లలోనే పెద్దఎత్తున అవినీతి జరిగింది. ఇప్పుడు నిర్మిస్తున్న ఇరవై లక్షల ఇండ్లలో ఎక్కడైనా అవినీతి ఉంటే ఖచ్చితంగా వాటినన్నింటిని సరిచేసి ప్రతి పేదవానికి ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ఈ ప్రభుత్వం చేస్తుందని చెబుతున్నాను. అర్బన్ ఏరియాలలోనే కొంచెం ఇబ్బంది ఉంది. కేటాయింపుల్లో ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరముంది. ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచించి థర్డ్ పార్టీచే ఎంక్వయిరీ చేయించడం జరుగుతోంది. రేషన్ కార్డులను గురించి కూడా ఎంక్వయిరీ చేస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండ్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

వీటితోబాటు ఇక మూడవ అంశం అసైన్డ్ చట్టాన్ని సవరించాలని చెప్పారు. కోనేరు రంగారావు కమిటీ కూడా రెకమెండేషన్స్ చేశారు. ఒకసారి మీరు కూడా ఆ విషయం గమనించాలి.

(శ్రీ కొత్తపల్లి సుబ్బరాయుడు నుంచి అంతరాయం)

కూర్చోవయ్యా, నీకు ఏమీ సబ్జెక్ట్ లేదు. కూర్చో. పబ్లిక్ పర్పస్ కోసం నోటిఫై చేసుకున్న తర్వాత వ్యవసాయానికి అనుకూలంగా లేని భూమిని, వ్యవసాయం చేయడానికి వీలులేని భూమిని ప్రభుత్వం తీసుకోవచ్చని చెప్పడం జరిగింది. దీనికి ఒక ఉదాహరణ చెబుతాను. మా సొంత గ్రామం చిత్తూరు జిల్లాలో కలికిరి మండలంలో 55 ఎకరాలు గృహ నిర్మాణంకోసం సేకరించడం జరిగింది. ఆ భూమి అంతా మెట్టభూమి. వాన వస్తేనే ఆ భూమిలో పంటలు పండుతాయి. వర్షాలు కూడా రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి వస్తాయి. వర్షాలు కురిస్తే ఎకరాకు రెండున్నర వేయి, మూడు వేల రూపాయల ఆదాయం వస్తుంది. అక్కడ సేకరించిన భూమికి ఎకరాకు ఎనభై వేల రూపాయల నుంచి అరవై వేల రూపాయలవరకు చెల్లించడం జరిగింది. ఆ భూమిని 36 కుటుంబాల నుంచి సేకరించి, వారికి కూడా గృహాలు కేటాయించడం జరిగింది. అక్కడ వారు చాలా సంతోషంగా ఉన్నారు. అక్కడ సుమారు వేయి గృహాలు పూర్తి అవుతున్నాయి. ప్రభుత్వం ఏమీ పొరపాటు చేయడంలేదు. వ్యవసాయానికి రంగారెడ్డి జిల్లాలో అనుకూలంగా లేకపోయిన అసైన్డ్ భూములను అమ్ముకోడానికి వీలులేదు. అటువంటప్పుడు ప్రభుత్వం తిరిగి ఆ భూములను తీసుకొని పరిశ్రమలకు, గృహాలకు, ప్రజావసరాలకు తీసుకొని వారికి మార్కెట్ ధర ప్రకారం చెల్లించినపుడు దానిలో ఇబ్బంది ఏమిటి? ఆ భూమి ఎప్పటికైనా ప్రభుత్వ భూమే. ఆ భూమిని ఎవరూ కొనుకోవడానికి అవకాశముండదు. దయచేసి మీరు డెప్త్ ఆఫ్ ద మూవ్ చేశామో ఆ జీవో చూడండి. వీటిని ఖచ్చితంగా ప్రభుత్వం నోటిఫై చేసిన భూములలోనే తీసుకోవడం జరుగుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం డెబ్బై లక్షల ఎకరాల భూమి ఉందని అంటున్నారు. అర్హతకలిగిన వ్యవసాయదారులకు పంచగలిగిన భూమి ఇప్పుడు ఇచ్చిన 54 లక్షల ఎకరాలకు...........

(శ్రీ నాగం జనార్ధనరెడ్డి నుంచి అంతరాయం)

మీరు తొమ్మిది సంవత్సరాల నుంచి నిద్ర పోతున్నారా? ఎందుకు గమ్మునున్నారు. ఇప్పుడు 70 లక్షల ఎకరాలంటున్నారు. ఇంకొకరు 40 లక్షల ఎకరాలంటున్నారు. ఎక్కడున్నాయి ఈ భూములు? ఈ ప్రభుత్వ ముఖ్యోద్దేశం ప్రతి ఒక్కరికి కూడా పంచగలిగింది, వ్యవసాయానికి యోగ్యంగా ఉండేది, పేదలకు ఇచ్చేదాన్నే లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికి మూడు దశల్లో ఇంచు మంచి నాలుగు లక్షల ముప్పై ఏడు వేల ఎకరాలు పంచడం జరిగింది. నాల్గవ దశలో పంచడానికి 37 వేల ఎకరాలను గుర్తించడం జరిగింది. భూపోరాటంలో ఎవరు జెండాలు నాటారో ఆ భూముల వివరాల గురించి మంత్రిగారు ఆదేశాలిచ్చారు. పంచడానికి అర్హత ఉండే భూములను పంచడమే మా ముఖ్యోద్దేశం . దానికి వెనకాడేది లేదు. మీరు పోరాటం చేయకున్నా కూడా మీరు భూమి ఎక్కడుందో దయచేసి అధికారులకు గానీ, రెవిన్యూ మంత్రిగారికి పూర్తి వివరాలతో ఇవ్వండి. వాటిని వెరిఫై చేసి ప్రభుత్వం పంచడం జరుగుతుంది. లిటిగేషన్ లేని భూములను అర్హత ఉన్న పేదలందరికీ పంచే లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుంది. పేదలకు భూముల పంపకం గురించి కమీషన్ కావాలన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అధ్యక్షతన నియోజకవర్గాలలో అసైన్డ్ కమిటీలున్నాయి. ఆ కమిటీలో జడ్పీటీసీలు, మండల అధ్యక్షులు సభ్యులుగా ఉన్నారు. అన్ని పక్షాలవారిని సభ్యులుగా వేయవచ్చు. నియోజకవర్గంలో ఎలా కమిటీలో ఉన్నాయో, జిల్లా స్థాయిలో కూడా అసైన్డ్ కమిటీలను వేయవచ్చు కావున దానికి ప్రత్యేక శాఖ అనవసరమనుకొంటాను. ఇప్పుడున్న సిస్టంలో కొన్ని నియోజకవర్గాలలో కమిటీ సమావేశాలు సరిగా జరగడంలేదు. వారు సమావేశాలు జరిపి నిర్ణయాలు తీసుకొనే స్థితిలో లేరు. అలాగే జిల్లా స్థాయిలో కూడా మీటింగ్‌లు పెట్టుకుని నిర్ణయం తీసుకోవడానికి వీలుంటుంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులను, శాసనసభ్యులను ఇన్‌వాల్వ్ చేసి చిన్న పొరపాటు కూడా చేయకుండా ప్రతి మూడు నెలలకొకసారి కాకుండా ప్రతి నెలా సమావేశాలు నిర్వహించుకోవచ్చు. సమావేశాల్లో వివాదాలు ఉంటే పరిష్కరించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి. ఖచ్చితంగా రెండు మూడు నెలలకొకసారి ప్రాంతాన్ని బట్టి, సమస్యలను బట్టి సమావేశాలు జరిపి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఫిజికల్ వెరిఫికేషన్‌లో 54 లక్షల ఎకరాలుంటే మీరు ప్రభుత్వాన్ని ఖచ్చితంగా అభినందించాలి. ఇంత చేసిన తరువాత కూడా ఫిగర్స్‌లో ఎక్కడైనా తేడాలంటే ఖచ్చితంగా పిన్ పాయింట్ చేసి చూపించండి. ఎమ్మార్వో ఆఫీసులోనో, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే పెట్టమని కోరదాం. ఎన్ని ఎకరాలున్నాయని వారు చెబుతున్నారో, ఏ సర్వే ఆధారంగా చెబుతున్నారో నాకు అర్థం కావడంలేదు. ఆ ఫిగర్ వారికి ఎలా వచ్చింది? ఏ సర్వే ద్వారా వచ్చింది? మీరెవరైనా మాట్లాడే సమయంలో ఆ ఫిగర్ ఎలా వచ్చిందో చెబుతారా? ఎంతో పెద్ద యంత్రాగం ఉన్న రెవిన్యూ శాఖ వద్దలేని ఫిగర్ వారికెలా వచ్చిందో, ఎక్కడినుంచి వచ్చిందో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

మ.12.00

ఇది చాలా ముఖ్యమైనది కాంగ్రేస్ పార్టీ లక్ష్యం , ప్రతి ఒక ఎకరం పంచుట ప్రతి ఒక పేద వారికి ఇళ్లు ఇచ్చుట, మా లక్ష్యాన్ని మీరు శంకించ అవసరం లేదు. ఖచ్చితంగా మీ ఉద్యమం మాకు తోడ్పడింది. కాని దయచేసి పేదల ప్రాణాలతో మీరు చెలగాటం ఆడవద్దు అండీ, రామయ్యగారు దానికి మీరే బాధ్యత వహించాలని ఎంతోమంది పైన కేసులు పెట్టారని ఒక లిస్టు ఇచ్చారు, అవసరం లేని దగ్గర ప్రజలను రెచ్చగొట్టి కేసులు పెట్టే విధంగా, కొందరి దగ్గర అడిగారట కేసులు పెట్టేంతవరకు మేము పోమని, అది వద్దు. ఈ ప్రభుత్వం సక్రమంగా భూపోరాటానికి మీరు చూపించే ప్రతి ఒక ఎకరా పంచుతుంది, మా కాంగ్రేసు పార్టి మ్యానిఫెస్టులో పెట్టాము. ఖచ్చితంగా దీనిని అమలు చేస్తాము. నాకు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:అధ్యక్షా, కిరణ్‌కుమార్‌రెడ్డికి లెక్కలు దొరకక కాదు. ఇప్పుడు వారు ఇటు పార్టీ అటు పార్టీ అంగట్లో దెబ్బతిని ఇంటికి పోయి ఆలీని దెబ్బలు కొట్టినట్లుగా మార్క్సిస్టు పార్టీ లెక్కలు దొరకక వారేదో మా మీద కేసులు పెట్టమని చెప్పామని అంటున్నారు. నేను ఒకటి అడుగుతున్నాను. మీరు మండలం వారిగా అన్ని పార్టీల వారిని పిలవండి. ముందు గ్రామల్లో స్టార్టు చేయండి, ఒకొక్కరి దగ్గర వందల ఎకరాలు వున్నది. నల్గొండ జిల్లాలో మెయినిద్దీన్ 129 ఎకరాలు ఉత్తగా రియల్ ఎస్టేట్ పెట్టాడు. వాడు అడ్డం పెట్టుకొని కూర్చొంటే ప్రభుత్వానికి కళ్లు కనిపించడం లేదు. ఘాటుకంచ వెయ్యి ఎకరాలు,హైద్రాబాదుకు దగ్గర ఉన్నది ప్రభుత్వానికి కళ్లు కనిపించడం లేదా? ఈ రకంగా 88 లక్షల ఎకరాల పైచిలుకు భూమి ఉన్నది. మొన్న రంగారెడ్డి జిల్లా కలక్టరు హైకోర్టు ముందు ఒక ఎఫిడవిట్‌లో లక్షలాది ఎకరాలు ఫలానా దగ్గర వున్నదని చెప్పినారు. మీకు ఎక్కడ అవపడుతుంది దేవతావస్త్రాలు కట్టుకొని తిరుగుతావుంటే మీకు ఏమి కనిపిస్తుంది. దేవతా వస్త్రాలను విడవండి, మీరు ఒకసారి ఆలోచించండి మీకు లెక్క తెలుస్తుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి):అధ్యక్షా, ఈ భూ సమస్యకు సంబందించి నిన్న పెద్దలు దేవేందర్‌గౌడ్‌గారు చర్చను ప్రారంభించారు.పాతూరి రామయ్యగారు, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడి కొన్ని ప్రశ్నలు వామ పక్షాలపైన సంధించారు. ప్రధానంగా భూమి ఎక్కడ ఉన్నది లెక్కలు కూడా చెప్పమంటున్నారు. అలాగే మేము ఉద్యమం చేస్తూ కేసులు పెట్టమన్నామని అంటున్నారు. అసలు ఉద్యమం చేస్తూ కేసులు పెట్టమని చెప్పవలసిన దిగజారి ఉంటుందని చెప్పి అనుకోవడం అనేది సిగ్గుచేటు అని చెప్పి నేను అభిప్రాయపడుతున్నాను. ఇది చాలా పొరపాటు. ఈ భూ సమస్య కాంగ్రేస్ పార్టీ వచ్చిన తరువాత వచ్చిందని అనుకుంటే అంతకంటే పొరపాటు ఇంకొకటి కాదు. ఈ భూ సమస్య నిన్న, ఇవాళ పుట్టుకొచ్చిన సమస్య కాదు.గత చరిత్ర ఒకసారి పునరావృత్తం చేసుకుంటే పరిశీలిస్తే వాస్తవం బయటకు వస్తుంది. ఈ సమస్య మీద దేవేందర్‌గౌడ్‌గారు కొంత వివరించారు. ఈ సమస్య అనేది తెలంగాణాలో, ఆంధ్ర, రాయలసీమలో కూడా 1946 నుంచి పుట్టుకొచ్చింది. ఆ రోజునే దున్నే వానికి భూమి కావాలని పేద వాళ్లకి ఇళ్ల స్థలం కావాలని, భూమి కొరకు, భుక్తి కొరకు దాశ్యశృంఖలాలు తెంచుకొని విముక్తి కొరకు కనీస హక్కుల కొరకు సాగినటువంటి ఒక మహోద్యమం . ఆ రోజు ఆ ఉద్యమంలో దాదాపుగా 4లక్షల 50 వేలమంది పాల్గొన్నారు. అది తెలంగాణాలో 10 లక్షల ఎకరాలు పంచి మూడు వేల గ్రామాలను విముక్తి చేసే పరిస్థితి వున్నది. దానికి చారిత్రాత్మకమైనటువంటి పరిస్థితి వున్నది. అది చరిత్ర పుటల్లో లిఖించుకోదల్చిన పోరాటం అది. అందువల్ల ఇవాళ వచ్చినటువంటి పోరాటం కాదు అది. అయితే దాని తరువాత అనేక పోరాటాలు వచ్చాయి. కౌలుదారు చట్టానికి సంబంధించిన పోరాటాలు వచ్చాయి. అనేక హక్కులు సాధించాము. ఎవరు అధికారంలో వుంటే వాళ్లు చట్టాలు తీసుకొని వస్తారు. చట్టాలు తీసుకొచ్చేది మీరు కావచ్చు. కాని మీ దృష్టికి తీసుకొని వచ్చింది ఎవరని నేను అడుగుతున్నాను. అసలు ప్రభుత్వ దృష్టి కి తీసుకొని వచ్చింది మేము, ఆనాడు నుంచి ఈ నాటి వరకు కూడా ప్రశ్నిస్తున్నాము. ఇవాళ ఎందుకు వచ్చింది ఈ సమస్య. ఈ 2,3 సంవత్సరాల నుంచి మరింత ఎందుకు వచ్చిందో చూసుకోండి. గతంలో ఉన్నటువంటి భూస్వామ్య వ్యవస్థ పటాపంచలైన తరువాత కొన్ని భూములు వికేంద్రీకరణ అయిన తరువాత ఇవాళ మళ్లా గత భూస్వామ్య విధానం స్థానంలో రియల్ ఎస్టేట్ విధానం ముందుకు వస్తావున్నది. ఇవాళ ఎక్కడ చూసినా నగరాల చుట్టూ అంతా రియల్ ఎస్టేట్ , మొత్తం కంచెలు వేస్తు, ప్లాట్లు చేసుకొని ఎక్కడ చూసిన 10, 20 కిలో మీటర్లు దూరం వాళ్ల పరిగణన లోకి పెట్టి తీసుకున్నారు. అందువల్ల మధ్యతరగతి, దళితులకు, బలహీ నవర్గాల వారికి, పేదవానికి ఇళ్ల స్థలాలు దొరికే పరిస్థితి లేకుండా పోయింది. నగరాలలో, పట్టణాలలో చూసుకుంటే అందువల్ల భూ సమస్య ఇవాళ ఒక రకంగాస్టేటస్ సమస్య,

నాకు స్టేటస్ సంబందించిన సమస్య  నాకు ఇంత ఇళ్ల స్థలం వున్నది, నాకు ఇల్లు వున్నది, నేను సమాజంలో బ్రతకడానికి నేను వ్యక్తిగా  ఉన్నాను  చెప్పే వీలు వుంటుంది.సమాజంలో ఒక వ్యక్తిగా ఉన్నాను చెప్పే వీలువుంటుంది.  అందువల్ల ఇవాళ భూపోరాటం  పేద ప్రజల హృదయాంతరాల నుంచి వచ్చిన పోరాటమే తప్ప ఎవరో రెచ్చగొడితే వచ్చినటువంటి పోరాటం కాదని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. తెలంగాణాలో రైతాంగ సాయుధ పోరాటం ద్వారా వస్తే, ఆంధ్ర, రాయలసీమ కూడా నాడు జమిందారి భూస్వాముల వ్యతిరేకంగా పోరటమే.  అనేక లక్షల ఎకరాలు భూమిని సాధించుకున్న  పరిస్థితి వున్నది.  ఇవాళ భూములు కూడా ఎన్ని రకాలైన భూములు ఉన్నాయో చాలా మందికి తెలియకపోవచ్చు. 34 రకాల భూములు ఉన్నాయి. ప్రభుత్వ భూములు,  బంజర భూములు,  అడవి బంజర్లు , లంక భూములు అనేక భూములు ఉన్నాయి.  ఇవి అన్ని కూడా కేవలం ఉద్యమాలు ఎన్నో ఆంధోళనలు  ఇవి అన్ని చేసిన మీదటనే నిజంగా చట్టాలు వచ్చాయి.  ఆ చట్టాలు కూడా ప్రధానంగా చెప్పాలంటే  కాంగ్రేస్ గవర్నమెంటు కాలంలోనే ఎక్కువ వచ్చాయని చెప్పకతప్పదు. ప్రధానంగా శ్రీమతి ఇందిరాగాంది ప్రధాని మంత్రిగా  ఉన్నప్పుడు ఇక్కడ పి.వి. నరసింహరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1971లో వచ్చినటువంటి చట్టానికి 1973లో  దానిని మార్పులు చేస్తూ భూసంస్కరణల చట్టానికి, మంచి చట్టం తెచ్చారు దానికి మేము అభినందనలు చెబుతున్నాము.  ఆ చట్టానికి వున్న  లొసుగులను ఆసరాగా తీసుకొని చాలామంది భూస్వాములు 1976లో హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టులో పేద ప్రజలకు  వ్యతిరేకమైన తీర్పు వచ్చింది. అంటే దస్తావేజులు తెల్లకాగితం మీరు రాసుకున్నవి అన్ని చెల్లుతాయని చెప్పి తీర్పు ఇచ్చిన మీదట  చాలా మంది ఆశించారు, భూసంస్కరణల చట్టం ద్వారా కనీసం ఈరాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాలు పంపిణి జరుగుతుందని ఆశిస్తే అది ఆశాభగం జరిగింది. ఆశించన వాళ్లకి ఆశాభంగం ఏర్పడినటువంటి పరిస్థితి.  ఆ తరువాత చాలామంది హైకోర్టు తీర్పుకు వ్యతిరేకతను, తిరస్కారాన్ని సుప్రీం కోర్టులో వాళ్లు అపీల్ చేస్తే 1982లో సుప్రీం కోర్టు తెల్లకాగితం మీద రాసినవి చెల్లుతాయని చెప్పి చాలా స్పష్టంగా తీర్పు ఇచ్చింది. అప్పుడు 1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్.టి.రామారావుగారిని ప్రత్యేకంగా  కోరితే ఆయన చట్టానికి సవరణనకు తీసుకురావడానికి ప్రయత్నం చేసి ఆయన సవరణ తీసుకొచ్చి అసెంబ్లీలో  చట్టాన్ని దానిని తిరస్కరించి ఆయన చట్టానికి సవరణ తీసుకురాకుండా వెళ్లిపోయారు పరిస్థితి ఏర్పడింది.  ఎందుకో అర్ధాంతరంగా ఆయన ఆలోచన విరిమించుకొనేటటువంటి పరిస్థితి.  తీర్పు కూడా అమలకు నోచుకోలేదు.  మళ్లీ తిరిగి సుప్రీం కోర్టుకు కొల్లా వెంకయ్య గ్రామీణ ప్రజల సంఘం, వెల్లారు.  1990లో మరొకసారి తీర్పు వచ్చింది. రెండు సార్లు సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా కూడా ఆ చట్టానికి సవరణ రాలేదు. భూసంస్కరణ చట్టాన్ని సక్రమంగా అమలు చేయగల్గితే  15 నుంచి 20 లక్షల  ఎకరాలు పంపిణి అయ్యేటటువంటి అవకాశం వుండేది. అవో పంపిణి జరగకుండా ఆగిపోయాయి. ఆ తరువాత ఇవాళ కమతాలు  చాలా వరకు 54 ఎకరాలు మన ఇరిగేషన్ భూమి మార్పు వచ్చింది.  క్యాటగిరైజేషన్ ల్యాండ్ అనేటటువంటి ఛేంజి వచ్చింది. వర్గీకరణాలలో మార్పు వచ్చింది.ఇవాళ కూడా చూసుకుంటే ఈ భూస్వాములు చాలా మంది కూడా 1976 నుంచి వచ్చినటువంటి భూకమతాలు ఉన్న వాళ్లు బినామి పేర్లు రాసుకొని అమ్మే పరిస్థితి వచ్చింది. అన్యాక్రాంతమైన పరిస్థితి వున్నది. భూ కేంద్రీకరణ అయిపోయింది. దీనికి సంబంధించి భూస్వాములు చాలామంది  పట్టణాలలో సెటిల్ అయిపోయి వ్యాపారాలు చేసుకుంటూ కోటీశ్వర్లు అయ్యే పరిస్థితి.  అయితే ఈ భూసంస్కరణలు చట్టం ఏమి లాభం అయినది ఒకసారి చూసుకుంటూ కోర్టులలో ఇప్పటికి కూడా 2293 కేసులు ఉన్నాయి.

మ.**12.10**

నేను ఇదే శాసనసభలోగౌరవ ముఖ్యమంత్రిగారి, రెవిన్యూ మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చాను. ఎల్ఆర్టీలు, ఏఎల్ఆర్టీలు,హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో 2293 కేసులున్నాయి. లక్షా 36 వేల,138 ఎకరాలు లిటిగేషన్‌లో వున్నాయి. అంటే ఇప్పటికి ఎన్ని సవంత్సరాలైంది? 1976 నుంచి 2007 వరకు 31 సంవత్సరాలైంది. మీరేంచేస్తున్నారు? ప్రభుత్వాలు మారినా ప్రక్రియ ఎటువైపు? అయితే-ఈ చట్టం వచ్చిన తరువాత దాని ద్వారా పంపిణీ చేసినది6 లక్షల 51 వేల876 ఎకరాలు. అంటే 15 నుంచి 20 లక్షల ఎకరాలు అనుకుంటే చేసింది అంత తక్కువ వుంటే ఇది ఎటువైపు అని మనం అర్థం చేసుకోవాలి? అలాగేగత డిసెంబర్ సీతాకాల సమావేశాల్లోనూ అంతకుముందు బడ్జెట్‌సమావేశాల్లోనూ మనం ఈ అసైన్డ్ ల్యాండ్స్ గురించి చర్చించుకున్నాం . అసైన్డ్ ల్యాండ్స్ ఎన్ని వున్నాయి, ఎన్నిఅన్యాక్రాంతమయ్యాయన్న దానిలో కొంత క్లారిటీ లేని పరిస్థితి ఇవ్వాల్టికీ వుంది. 54 లక్షల ఎకరాలకు సంబంధించిన భూముల విషయంలో పెండింగ్‌కేసులు ఉన్నాయని అన్నారు. ఇంతకుముందు రెవిన్యూ మంత్రి గారి సమక్షంలో మా సిపిఐ, సిపిఎం పార్టీలు వారు సమావేశం జరిపినప్పుడు యాభై లక్షల ఎకరాలు ఉందని చెప్పారు. అయితే, దానిలో అన్యాక్రాంతం అయినవి నాలుగు లక్షల పదమూడు వేల అయిదు వందల పన్నెండు ఎకరాలు. అయితే, ఇప్పుడు నోట్‌లో మంత్రి గారు చెప్పింది 45 లక్షల 96 వేల ఎకరాలు అందులో అన్యాక్రాంతం అయినది 5 లక్షల 15 ఎకరాలు. అంటే ఇవి చూస్తుంటే, ఈ రెవెన్యూ లెక్కలు తప్పులు తడకలుగా ఉన్నాయి. ఇవి కాకి లెక్కలని చెప్పక తప్పదు. ముఖ్యమంత్రి గారు ఇదే సభలో స్వయంగా దాదాపు 9 లక్షల ఎకరాలున్నాయని చెప్పారు. ఇప్పుడు గవర్నమెంట్ లెక్కలు 65 లక్షల పైబడి అంటున్నారు. మిగతావి ఏమైపోయాయి. క్రిందివి క్రింద మీదవి మీద ఉంటే మధ్యలోని మాయం అయ్యాయి. కొంత మందికి నోటీసులు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఇటువంటి గందరగోళ పరిస్థితులలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి చాలా దారుణంగా ఉంది. రెవెన్యూ శాఖలో గ్రామ కార్యదర్శి వ్యవస్థ వచ్చిన తరువాత ఇలాంటి లెక్కలన్నీ తప్పుల తడకలుగా తయారయ్యాయి. అలాగే, 9/77 కి సవరణ తీసుకొచ్చారు. ఇది కోర్టులో పెండింగ్‌లో ఉంది. సరే, ముఖ్యమంత్రి గారు వారి ఇడుపుల పాయలో భూములున్నాయని స్వయంగా ప్రభుత్వానికి స్వాధీన పరిచారు. మంచిదే. వారు ఆ రోజు అందరికీ అపీల్ చేశారు. ఎవరి దగ్గరైనా ఇలాంటి భూములుంటే 90 రోజుల లోపల స్వాధీన పరిస్తే చట్టపరమైన చర్యలు ఉండవని చెప్పారు. కాని, 3700 ఎకరాలు మాత్రమే స్వాధీనపరిచారు. వారి పిలుపు ఏమయ్యిందని అడుగుతున్నాను. మిగతా వారు ఎందుకు స్పందించలేకపోతున్నారు. అంటే, భూదాహం పెరిగిపోయిన పరిస్థితి ఉంది. స్వార్థం పెరిగిపోయిన ఒక సమాజంలో మనం ఉన్నాము. అందువల్ల మేము ముఖ్యమంత్రి గారి పిలుపు నిర్వీర్యం అయిన పరిస్థితులలో ఉండి ఏమి చెయ్యలేకపోతున్నామని బాధ పడుతున్నాము. ఈ భూపంపిణీకి సంబంధించి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాన్ని వేరే ఉద్దేశ్యంతో ఆలోచించడం లేదు. మూడు విడతలుగా పంపిణీ చేశారు. ఆ పంపిణీ చేసిన భూమి కూడా మంచిదే. ఎవరి ఆక్రమణలో ఉంచుకొని సాగుచేసుకుంటున్నారో ఆ భూమిని దాదాపు నాలుగు లక్షల ఎకరాలు పంచారు. ఇంకొక విడత పంచుతామంటున్నారు. మంచిదే. అయితే, మీరు ఎంత స్వాధీనం చేసుకున్నారు? అది ఎందుకు చెప్పలేకపోతున్నారు? . గత ప్రభుత్వం అది కూడా చెయ్యలేని మాట తప్పనిసరిగా చెబుతాము.

అయితే, మీరు ఈ రకమైన పద్ధతిలో కోనేరు రంగారావు గారి కమిటీని వేశారు. వారు సిఫారసు చేసి ఇప్పటికీ ఏడెనిమిది మాసాలు గడిచినా దాని అమలు గురించి పట్టించుకోవడం లేదు. అలాగే, 9/77కి సంబంధించి కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. ఈ యాక్ట్ ఎందుకు అమలు చెయ్యలేకపోయారు. అన్యాక్రాంతం అయిన భూమిని ఏమి చేస్తున్నట్లు? అన్యాక్రాంతం అయిన భూమి విషయంలో ఎంతమందిని జైలులో పెట్టారు. అయితే, ఈ చట్టం వచ్చిన తరువాత మీరు చేసింది ఏమి లేదు. ఇప్పుడు భూయజ్ఞం అంటున్నారు. ఈ

భూయజ్ఞం ఇంతకు ముందు జలయజ్ఞం లాగే చేపడుతున్నారు. మంచిదే. ఈ భూయజ్ఞంలో ఎన్ని లక్షల ఎకరాలు భూములను సేకరించారు. అదికూడా మేము పోరాటం చేస్తుంటే దానిని చాలా మంది శాంతిభద్రతల పోరాటం అని అంటున్నారు. ఎవరికైనా మేము అశాంతి కలిగించామా? ఎవరి పట్టాభూములనైనా ఆక్రమించామా? ఎవరికో ఇచ్చింది తీసుకున్నామా? ఎక్కడైతే ప్రభుత్వ భూములున్నాయో, ఎవరైతే భూసంస్కరణల చట్టాన్ని దిక్కరించి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల చేతుల్లోకి పోయాయో అ భూములను మేము ఆక్రమణ చేసుకున్నాము. ఈ విషయాలను ప్రభుత్వం గమనించడం మంచిది. కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, మీరు పోరాటం చెయ్యవలసిన అవసరం లేదు, పేదలకు భూములు పంచడానికి గవర్నమెంట్ చిత్తశుద్ధితో ఉందని అంటున్నారు. మీకు పంపిణీ చేసే చిత్తశుద్ధి ఉంటే మేము పోరాటం చెయ్యవలసిన అవసరం ఎందుకు వస్తుంది? ప్రజలు మా దగ్గరకు రావలసిన అవసరం ఎందుకు వస్తుంది? ఒక ఉదాహరణ చెబుతాను. రంగారెడ్డి జిల్లాలోని కీసర గ్రామంలో భూదాన భూములున్నాయి. ఆ భూదాన బోర్డుడు సి.వి.చారి గారు అధ్యక్షులుగా ఉన్నారు. ఈ భూధాన బోర్డు కార్యాలయం గాంధిభవన్ కార్యాలయంలోనే ఉన్నది. ఆ భూదాన బోర్డు అధ్యక్షులు స్వయంగా మా సురవరం సుధాకర్ రెడ్డి గారికి కీసర గ్రామంలోని సర్వే నంబర్లు 170,213 లకు సంబంధించి అన్యాక్రాంతం అయ్యాయని వాటికి సంబంధించి జి. పాండురంగారెడ్డి గారు నలుగురికి పట్టాలిచ్చారు. రెవెన్యూ అధికారులు వాటికి ఎలా పట్టాలు ఇచ్చారు. వారికి పాస్ పుస్తకాలు కూడా ఇచ్చారు. మొత్తం 21 ఎకరాలు ఆ విధంగా ఇవ్వడం జరిగింది. అటువంటి పరిస్థితిలో భూదాన బోర్డు నోటీసులిచ్చింది. ఆ భూమి మాది అని అంటున్నారు. వారు ఆ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల చేతుల్లోకి పోయిందని అంటున్నారు. అక్కడ పేద వారికే నివసించడానికి ఇళ్ల స్థలాలు లేవు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి భూములు వెళ్లిపోయాయి. అక్కడికి కాంగ్రెస్, టి.డి.పి, టి.ఆర్.ఎస్, బి.జె.పితో సహా, సి.పి.ఐ పార్టీని ఆహ్వానించారు. మా సి.పి.ఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.బి. బర్ధన్ నాయకత్వం వహించి మూడు వేల మంది పేద వారి చేత అక్కడ గుడిసెలు వేయించారు. అక్కడున్న అమాయకులైన నీడ లేని నిరుపేదలకు గుడిసెలు వేయించటం చట్టాన్ని ధిక్కరించడమా? అది నేరమా? ప్రస్తుతం పేదలకు ఉపయోగపడని చట్టం సక్రమంగా అమలు చెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. చట్టాలను ధిక్కరించినపెద్ద వాళ్లు చాలామంది వున్నారు. పేదలు గుడిసెలు వేసకున్న వారిపై అక్కడ కేసులు పెట్టారు. కాని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న పెద్దలు ఎంత మంది పైన చర్యలు తీసుకున్నారు? గుడిసెలు వేసుకొని నివసించే బడుగు, బలహీన వర్గాల నిరుపేదల పైన కేసులు పెడతారు. కాని, పెద్దల పైన ఎలాంటి కేసులు పెట్టడం లేదు. మేము గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని స్వయంగా తీసుకురావడం జరిగింది. అందువల్ల మన ప్రభుత్వం అటువైపు ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ఈ విషయంలో మేము చేసింది తప్పో కాదో మీరే నిర్ణయించుకోండి. భూదా యజ్ఞబోర్డులు లేఖతో సహా మొత్తం సమాచారం ఇస్తున్నాము.

మ.12.20

మేము ఏమాత్రం తప్పుగా వ్యవహరించినా దానికి సంబంధించిన ఛాలెంజెస్‌ను ఫేస్ చేయడానికి సిద్ధంగా వున్నాం . తప్పు చేస్తే అంగీకరించడానికి సిద్ధంగా వున్నామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం . పశ్చిమ గోదావరి జిల్లా, కొయ్యలగూడెం మండలం, రాజవరం గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన సర్వే నెంబరు-402 లో 2ఎకరాల 29 గుంటలలో 2002 సంవత్సరంలో ఇళ్ల స్థలాలకోసం గుడిసెలు వేసుకున్నారు. అప్పుడు అక్కడి ఎమ్మార్వో తిరుపతి రావు . అప్పుడు వంకధార కృష్ణమూర్తి టిడిపి నాయకులు . ఆయన ఆ భూమిని బినామీ పేరుతో కాజేయడానికి ప్రయత్నం చేశారు, విఫలమయ్యారు. ప్రభుత్వం మారింది, ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలోకి మారాడు . ప్రభుత్వం మారింది కాబట్టి టిడిపి లోంచి

కాంగ్రెస్‌లోకి మారిపోయాడు. అప్పుడు ఎమ్మార్వో గా వున్న తిరుపతిరావు మళ్లీ ఇక్కడికి వచ్చేశారు. ఆయన ఇప్పుడు తహసీల్దారు. అక్కడ 70 కుటుంబాల వారు గుడిసెలు వేసుకున్నారు. అదే తిరుపతిరావు, అదే వంకధార కృష్ణమూర్తి ప్రోద్బలంతో, ప్రోత్సాహంతో చాలా ఉత్సాహంగా బుల్డోజర్లను తీసుకెళ్లి గుడిసెలను కూల్చేస్తుంటే మాపార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణగారు మరికొంత మంది అక్కడికి వెళ్లి ఆపుజేయడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో నారాయణగారు తహశీల్దార్ కాలర్ గట్టిగా పట్టుకుని వుండవచ్చు, అంతమాత్రం చేత అక్కడ జరిగిన పరిస్థితి చూస్తే – 124(ఎ) రాజద్రోహం, 71 క్రిమినల్ అమెండ్‌మెంట్ యాక్ట్ , ఐపిసి సెక్షన్ –354 క్రింద 17 మంది మీద కేసులు బనాయించారు. ఇంకెక్కడి రాజులు? ఇక్కడ రాజులు ఎవరు? రాజద్రోహం అంటే ఏమిటి? తెల్లవాళ్లు పోయి మనం వచ్చిన తర్వాత మళ్లీ రాజులేమిటి? ఎక్కడికి పోతున్నాం మనం ? మన ప్రభుత్వం ఎటువైపు పోతోంది? మన ప్రభుత్వం ఎలా పని చేస్తోంది? పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్/ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌గా వున్న దుర్గాదాస్ అనే ఆయన ఒక స్టేటుమెంటు ఇచ్చాడు. ' చెయ్యి తెగుద్ది ' అని ఆయన హెచ్చరించే పరిస్థితి వస్తే అది ఉద్యోగ ధర్మమా? చెయ్యి తెగుద్దని ఆయన being incharge collector of the West Godavari District అంటారా? దీనికి సంబంధించి చర్చ జరుగుతోంది. చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే చెయ్యి తీస్తారా? అని చర్చ జరుగుతోంది. ఆ రకమైన అధికారం ఇచ్చారా మీరు? ఉద్యోగులకు కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుంది. దాన్ని విస్మరించి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడానికి వీలులేదు. అలాంటపుడు ఆ ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మీద విచారణ జరిపించారా? అతనిపై ఏమి చర్యలు తీసుకున్నారు ? తెల్లారిన తర్వాత ఆయన – నేను అలా అనలేదు, ఇలా అనలేదు – అని స్టేటుమెంటు ఇచ్చారు . అది సరిపోతుందా? చెయ్యి తెగుద్ది అనే స్టేటుమెంటుకు ఆ తర్వాత జరిగిన పరిణామాలను అర్థం చేసుకోవాలి. ఆ రకమైన పరిస్థితుల్లో ఇప్పటి వరకు ఆయన మీద ఏమి చర్యలు తీసుకున్నారు. తీసుకోకపోతే ఎక్కడ, ఎలా పని చేస్తుంది? ఏమైపోతుంది అడ్మినిస్ట్రేషన్? ఈరోజు ఒక ఉద్యోగి సరైన పద్ధతిలో తన బాధ్యతలు నిర్వర్తించకపోతే మనం ఎలా కార్యక్రమాలు నిర్వహిస్తాం ? అని అడుగుతున్నాను.

అలాగే నల్గొండ జిల్లా, రంగారెడ్డి జిల్లాలలో కూడా జరిగింది. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలో ఆకుల రాజయ్య అనే మహానుభావుడు పేద ప్రజలైన ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన ఏడు వేల ఎకరాల భూమిని తక్కువ ధరకు లాగేసుకున్నాడు. ఈరోజు భూస్వామి వ్యవస్థ పోయి రియల్ ఎస్టేట్ వ్యవస్థ నడుస్తోంది. పేదల భూములను తక్కువ ధరలకు తీసేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు, మధ్య దళారీల వ్యవస్థ నడుస్తోంది. ఆయన క్రయ విక్రయాలు చేస్తు వేల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నాడు. ఆ విషయం హ్యూమన్ రైట్స్ కమిషన్ దృష్టికి తీసుకపోవడం జరిగింది. వాళ్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లేఖ వ్రాశారు. లేఖ రాసి ఏడు మాసాలైంది, ఆ లేఖ ప్రతి నాదగ్గర వుంది. దానికి ఇంతవరకూ జవాబు రాలేదు. రెవెన్యూ విభాగంలో అధికారులు ఏమి చేస్తున్నారు, నిద్రబోతున్నారా? ఏడు మాసాలకు కూడా జవాబు రాదా? ఇదేనా ప్రభుత్వ విధానం? చాలా స్పష్టంగా లెక్కలున్నాయి. హ్యూమన్ రైట్స్ కమిషన్ లేఖ రాసి ఏడు మాసాలైనా జవాబు రాకపోతే ఇక సామాన్యునికి జవాబు వస్తుందా? మనం ఎటువైపు పోతున్నాం . మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేయదలుచుకున్నాను. అధ్యక్షా, మహారాష్ట్రలో ఒక చక్కటి చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టం ప్రకారం – ఎవడైతే పది, ఇరభై సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తున్నాడో అలాంటి వాడే వ్యవసాయ భూములను కొనుక్కోవడానికి అవకాశం ఉంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వాడు వ్యవసాయ భూములను కొనుక్కోవడానికి హక్కు లేదు. మీరు కూడా మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం లాంటి చట్టాన్ని మన రాష్ట్రంలో తీసుకొస్తారా? అటువంటి చట్టం తీసుకొచ్చి పేద వారి మాన, ప్రాణాలను కాపాడడానికి ఆలోచన చేస్తారా? చట్టాన్ని తీసుకొచ్చే విషయాన్ని పరిశీలించండి. మహారాష్ట్ర చట్టం ఏమిటో

ఒకసారి చూడమని కోరుతున్నాను. హ్యూమన్ రైట్స్ కమిషన్ కేసు వుంటే వాళ్లు A.G.P(. Authorised General Power of Patta ) చేసుకుని వాళ్లు క్రయవిక్రయాలు చేస్తుంటే ఇది రెవెన్యూ క్రిందకు వస్తుందా, అసలు భూస్వామ్య చట్టం క్రిందకు రాదా? ఆవిధంగా రాకుండా ఇబ్బంది పెడుతుంటే ఎలా? వీటిపై సరైన పద్ధతిలో అధికారులు స్పందించడానికి మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఈరోజు అసైన్డ్ భూములు ఏవిధంగా అన్యాక్రాంతం అవుతున్నాయనే విషయాన్ని చూస్తే – చట్టపరంగా రాజకీయ బాధితులకు ఇస్తే వెంటనే అమ్ముకునే హక్కుంది . స్వాతంత్ర్య సమర యోధులకు ఐదు సంవత్సరాల తర్వాత అమ్ముకునే హక్కుంది. కావున ఇది కూడా పరిశీలించాలని కోరుతున్నాను. ఇప్పటికీ వారికి లేనటువంటి పరిస్థితి. ప్రభుత్వం యస్‌సి, యస్‌టి లకు ఇచ్చిన భూములకు హద్దులు చూపించకుండా రద్దు చేసే ప్రయత్నం చేస్తున్నారు. చాలా ఉదాహరణలున్నాయి. 1991 లో చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి ప్రాంతంలోని కె.వి. పురం మండలంలో మూడు వేల ఎకరాల భూములు బినామీ పేర్ల మీద వున్నాయి. దాన్ని రద్దు చేసి నిజమైన పేదవాళ్లకు ఇవ్వమంటే అక్కడ వున్న ఎమ్మార్వో ఏమి చేశారంటే – బినామీ కుటుంబాల పేరు మీద ఇచ్చి తప్పులు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. వాస్తవంగా ఇక్కడ ఏమి జరుగుతోంది? అర్హులకు ఇవ్వమంటే బినామీ పేర్లతో అనర్హులకు ఇస్తున్నటువంటి పరిస్థితి కొనసాగుతోంది. అదే విధంగా శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, కందిర్గాం లో 30 ఏళ్లుగా జమీందారీ భూమి 250 ఎకరాలుంది. ఈ విషయం క్రింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. మాపార్టీలో పై స్థాయిలో వుండే దాసరి నాగభూషణం గారి నుంచి క్రింది స్థాయిలో వుండే అందరి వరకూ ఈ పోరాటంలో పాల్గొన్నారు. 30 సంవత్సరాల పోరాటం ఇది. మా సిపిఐ పార్టీకి వున్న చిత్తశుద్ధిని మీకు తెలియజేస్తున్నాను. పట్టు విడవకుండా పోరాటం చేయడంవల్ల ప్రభుత్వం పట్టా ఇచ్చే సమయంలో భూస్వామి స్టే తెచ్చుకున్నారు. ఆఖరికి ఈ విషయంలో సాధించగలిగాం . సుప్రీంకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. వాస్తవమే, పేద కౌలుదారుల పోరాటం న్యాయసమ్మతమైనదే, భూస్వాములు నిజంగా కాజేస్తున్నారని సుప్రీంకోర్టు కూడా గుర్తించింది. నాలుగు సంవత్సరాల తర్వాత స్టే తీసుకొచ్చారు భూస్వామి. అయితే గవర్నమెంటు ఆ స్టే ను వెకేట్ చేయడానికి ప్రయత్నించకపోతే ఎలా? గత ప్రభుత్వం కావచ్చు, ఈ ప్రభుత్వం కావచ్చు, అది ప్రభుత్వ బాధ్యతారాహిత్యం కాదా? అని అడుగుతున్నాను. ఇదేనా బాధ్యతంటే ? భూఆక్రమణలకు వెళితే మాపార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ తో సహా 17 మందిపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు. ముఖ్యమంత్రిగారికి, రెవెన్యూ మినిష్టర్‌గారికి ఈ విషయంపై చెప్పాం, కానీ అది అరణ్యరోదనగా వుంది. ఇప్పటి వరకు దానిపై స్పందన లేని పరిస్థితి వుంది. అరెస్ట్ జరిగి ఇప్పటికి 8 నెలలు గడచినా దానిపై చర్యలు లేవు. సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వానికి కనువిప్పు కాలేదు. స్పందన లేదు.

కరీంనగర్ జిల్లాకు సంబంధించి బెజ్జంకి ప్రాంతంలోని గుగ్గిళ్ల లో ఐఎంఎల్ సీడ్ కంపెనీ పేరుతో రిజిస్టర్ చేసుకుని, భూసంస్కరణ చట్టానికి మినహాయింపు పొంది, ఇప్పుడు ఆ కంపెనీని రద్దు చేసుకున్నారు. ఇప్పుడు ఆ కంపెనీ రద్దయిపోయి ఎ.జి.పి. ద్వారా ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఆ భూమిని అమ్ముకున్నారు. ఎకరం రూ. 10 లక్షలు అమ్ముతున్న పరిస్థితి వుంది. అప్పుడు పత్రికా వార్తలను చూసిన జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించారు. నోటీసులు ఇచ్చారు, violation of Ceiling Act అని. వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. వెంటనే రియల్ ఎస్టేట్‌లో అమ్ముకునే ప్రక్రియ ఆగిపోయింది. కాని రెవెన్యూ డిపార్టుమెంటులో వున్న క్రింది స్థాయి అధికారుల నిర్లక్ష్య వల్ల దానికి మళ్లీ ఇప్పుడు ప్రాణం వచ్చే అవకాశం వుంది. సరే, మొన్న పోరాటం చేశాం, దానిపై ట్రిబ్యునల్ ఇప్పడు నోటీసు ఇచ్చింది. భూసంస్కరణల చట్టానికి తూట్లు పొడిచి, దానికి భిన్నంగా వాయిలేషన్స్ చేసిన వారిని శిక్షించకుండా తిరిగి మా మీద కేసులు పెట్టే పరిస్థితి వస్తే చట్టం ఏమి చేస్తున్నట్లు? చెప్పీ చెప్పీ విధిలేక పోరాటానికి వెళ్లాం . మెమోరాండమ్ ఇవ్వలేదా?

ప్రభుత్వ దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకరాలేదా? తీసుకరాకుండానే ఒకేసారి పోరాటానికి వెళ్లామా? అలాంటిదేమీ లేదే .

మ.12.30

చిత్తూరు జిల్లా కాళహస్తి మండలంలో ప్రభుత్వ భూమిని పాత డేట్ వేసి ఎస్‌సిలకు పట్టాలు ఇచ్చారు. రాజకీయవాదులకు ఇస్తే ఎజిపిలకు అమ్ముకుంటున్నారు. ఇది చాలా అన్యాయం అని జిల్లా కలెక్టరు నాగార్జునగారు పరిశీలించి వాస్తవమైన వారికి ఇవ్వాలిని ఎమ్ఆర్ఒకి ఉత్తర్వులు ఇచ్చారు. వెంటనే గత ప్రభుత్వంలో వారిని ట్రాన్స్‌ఫర్ చేయించారు. నిజాయితీగా ఉంటే వారికి రక్షణ లేదు. ప్రభుత్వం చిత్తుశుద్ధితో చేయాలి. కాళహస్తి పురంలో అమ్మపాలెం మండలంలో ఎస్‌సిలకు 13 ఎకరాలు భూమి ఉంటే , దానిని ల్యాండ్‌లార్డ్స్ ఆక్రమించుకొని , ఎస్‌సిలు ఆ భూమిలోకి వెళ్లకూడదని నిషేధాజ్ఞలు పెట్టి 13 సంవత్సరాలైంది. సిసిఎల్ఎకు దానిగురించి క్లారిఫికేషన్‌కోసం పంపితే 13 సంవత్సరాలైనా క్లారిఫికేషన్ ఇవ్వలేదు. సిసిఎల్ఏ అంత నత్త నడక నడుస్తుంది. అక్కడ ఫైల్సు చాలా పెండింగులో ఉన్నాయి. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ నిద్రలో ఉందా, పని చేస్తుందా? శ్రీ కాకుళంలోని మూరలంకలోని అటవీ భూమిలో పేదవారు, ఎస్‌సి, ఎస్‌టి వారు రెండు సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని ఉన్నారు. ఫారెస్ట్ వారు వచ్చి హెచ్చరికలు లేకుండా ఆ గుడిసెలను కాలపెట్టారు. ఆ పరిస్థితి వస్తే ఎలా? అక్కడ హద్దులు నిర్ణయించని పరిస్థితి ఉంది. సరూర్ నగర్ మండలంలోని మల్లాపూర్‌లో శిఖం భూమి ఉంది. దానిలో ఎవరికీ హక్కు లేదు. మేము అక్కడికి వెళ్లే సరికి పోలీసులు, రెవిన్యూ వారు వచ్చి మీకు హక్కు లేదని అంటున్నారు. తరువాత మా పార్టీ వాళ్లు వెళ్లే సరికి రియల్ ఎస్టేట్ వారు కాంపౌండ్ కట్టారు. ఎవరు కట్టారని అడిగితే పోలీసు వారు, రెవిన్యూ అధికారులను మా వాళ్లను కొట్టి , జైలులో పెట్టించారు. ఈ విషయం రెవిన్యూ మినిస్టరుగారి వర్క్‌షాప్‌లో వారి దృష్టికి తీసుకువెళ్లాము. అది శిఖం భూమి అని తేలింది. 8 రోజులలో చర్య తీసుకుంటామన్నారు. కాని ఇప్పటి వరకు ఆ కాంపౌండ్ వాల్ కట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై ఎందుకు చర్య తీసుకోలేదు.? ఇది ప్రభుత్వ బలహీనత కాదా? ఎందుకు వెనుకంజ వేస్తుంది? మాపై కేసులు పెట్టి, జైలుకు పంపడానికి ప్రభుత్వానికి వీలవుతుంది. ముఖ్యమంత్రిగారు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు, మంత్రిగారు మాట్లాడుతూ మేము ఇళ్లు కట్టిస్తున్నామని, గుడిసెలు వేయడం ఎందుకని అన్నారు. ఇళ్లు కట్టిస్తే మేము గుడిసెలు ఎందుకు వేస్తాము? గ్రామాలలో సమస్య లేదు. మండల కేంద్రాలలో ఇళ్ల స్థలాల సమస్య ఉంది. అలాగే పట్టణాలు, నగరాలలో సమస్య ఉంది. అది మీరు అంగీకరిస్తే మంచిది. మీరు ఒప్పుకోకపోతే మేము ఏమి చెప్పలేము. రాజకీయ లబ్ధి కొరకు పోరాడుతున్నామని ఇంకొకరు అంటున్నారు. మాకు ఏమి రాజకీయాలు? మీరు అధికారంలో నుండి పోతే మేము ఎప్పుడు అధికారంలోకి వస్తామా అని తెలుగుదేశం పార్టీ వారు ఎదురు చూస్తున్నారు. అసలు మేము అధికారంలోకి రాము. పేద ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం మేము పోరాటం చేస్తున్నాము.

శ్రీ బొత్సా సత్యనారాయణః వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ ఇళ్లు, ఇళ్ల స్థలాల విషయంలో గ్రామాలలో సమస్యలు లేవని చెప్పారు సంతోషము. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాన్ని అంగీకరించినందుకు , అభినందించినందుకు ధన్యవాదాలు. పట్టణ ప్రాంతాలలో సమస్య ఉంది, మీరు వచ్చి అంగీకరిస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. పట్టణ ప్రాంతాలలో ఏసమస్యలు లేవని, నూటికి నూరు శాతం అందరికీ ఇచ్చామని, ఇంకా ఒక్కరు కూడా మిగలలేదని, మేము కాని, ముఖ్యమంత్రిగారు కాని ఎప్పుడూ చెప్పలేదు. ప్రభుత్వం చేస్తున్న ఆన్‌గోయింగ్ ప్రోగ్రామ్స్ జరుగుతున్నాయి. మిగిలిన కార్యక్రమాలుంటే అధికారుల దృష్టికి సంబంధిత నాయకుల దృష్టికి లేదా డిఆర్‌సి ఇన్‌ఛార్జ్ మంత్రిగారి దృష్టికి లేదా, స్థానిక అధికారులకు లేదా

జిల్లాలోని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకురండి. మీకు కూడా జిల్లా కలెక్టర్సు ద్వారా లేఖలు వ్రాయించాము. మీరు చెప్పిన దానిని డినై చేయడం లేదు. సమస్యల పరిష్కారం కొరకు సలహాలు, సూచనలు ఇస్తే తప్పకుండా అంగీకరిస్తాము.

శ్రీ చాడా వెంకట రెడ్డిః పట్టణాలకు సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యను మంత్రిగారు అంగీకరించినందుకు వారికి అభినందనలు. కర్నూలులో జగన్నాద కుంటలో 500 ఎకరాలు ఉంది. అక్కడ పేద వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అంటున్నాము. అక్కడ కూడా కేసులు పెట్టి, జైలుకు పంపించారు. అలా కాకుండా వారికి అక్కడ ఇళ్ల స్థలాలు ఇస్తే బాగుంటుంది. హోమ్ శాఖామంత్రిగారు చాలా అన్యాయంగా మాట్లాడారు. కమ్యూనిస్టులకు, మావోయిస్టులకు తేడా ఏమిటని అన్నారు. వారు కూడా భూ ఆక్రమణలు చేస్తున్నారని అన్నారు. మాకు ఈ భూ పోరాటాలు కొత్త కాదు. మా పార్టీ 1946 నుండి భూ పోరాటాలు చేసి అనేక భూములు సాధించిన ఘనత మాకుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత భూ పోరాటం చేస్తున్నామని అంటే కరెక్టు కాదు. ఈ విషయం అందరికీ తెలుసు. మావోయిస్టులు ఈ వ్యవస్థను ఒప్పుకునే పరిస్థితి లో లేరు. వారికి మాకు తేడా ఉంది. భూ పోరాటం గురించి ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి చెప్పాము. సిపిఐ, సిపిఎమ్ పార్టీలు కలిసి చర్చించాము. పరిష్కారం కావాలని అంటున్నాము. మేము ఆలోచిస్తున్నామని ఆ లైనులో ఉన్నామని అంటున్నారు. గత ప్రభుత్వం అది కూడా లేదు. మీరు ఆ లైనులో ఉన్నా అమలు కావడం లేదని మేము అంటున్నాము. మీరు ముందుకు వచ్చి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు ఇస్తే మేము పోరాటాలు చేయవలసిన అవసరం లేదు. పేదవారు ఈ భూ పోరాటాలు చేయడానికి ముందుకు వస్తున్నారు. పేద ప్రజలకు లాఠీ దెబ్బలు తినాలని సంతోషంగా ఉంటుందా చెప్పండి.

మ.12.40

చాలా అన్యాయం. కేసులు పెట్టినా అడిగేటటువంటి పరిస్థితి అంతకంటే దారుణం ఇంకొకటి లేదు. అలాగే ఇందాక నేను చెప్పినట్లుగా ఇళ్ల స్థలాలకు సంబంధించి కూడా ఈ రోజు నేను చెప్పినట్లుగా రియల్ ఎస్టేట్‌కి సంబందించి చాలా సమస్య వుంది. ఈ సమస్యను ప్రభుత్వం సీరియస్‌గా పట్టించుకోవలసిన అవసరమున్నది. అందుచేత పేదవాడికి సంబంధించి మేము ఒక ఉదాహరణను చెబుతాను. ఇందిరమ్మ వార్డ్సుకు సంబంధించినటువంటి సమస్య కూడా చెబితే అర్థం చేసుకోవచ్చు. అన్నం ఉడికింది కదా అని అన్ని మెతుకులూ ముట్టవలసిన అవసరం లేదు. ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. కరీంనగర్ డివిజన్‌లో, 16 డివిజన్‌లలో 3,957 ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన దానిలో మేము పరిశీలన చేయిస్తే అందులో సెలెక్ట్ చేసినటువంటి వారిలో దాదాపుగా 1,093 మంది అనర్హులని చెప్పి మేము నిర్ధారణ చేసి చెప్పాము. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాము.అర్హులకు ఇవ్వమన్నాము. అనర్హులకు ఇవ్వకండి. బిల్డింగ్‌లు వున్న వారికే మరలా ఎందుకు ఇస్తారు? లేని వాళ్లకు ఇవ్వమని చెప్పి అడిగాము. దాని పైన పరిశీలన చేయిస్తే ఇంకా పట్టా సర్టిఫికేట్‌లు ఇచ్చే పరిస్థితి లేదు. అందులో ఇచ్చిన వాళ్లకు కూడా 40 శాతం చేతులు మారిన పరిస్థితి వుందనే విషయాన్ని ఒకసారి లోతుగా అర్థం చేసుకోవలసిన అవసరం మనకు వుంది. అయితే ఇప్పుడు ఇళ్ల స్థలాలకు సంబంధించి నగరాలలో ఎట్లా వుందంటే ఇంకా ల్యాండ్ ఎక్విజిషన్ కానటువంటి స్టేజీలో వుంది. మొదటి విడత ఇందిరమ్మ, ఇందిరమ్మ వార్డులలో 70 ఎకరాలలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు లేనటువంటి పరిస్థితి వుంది. ఇప్పుడు ఎట్లా అయిందంటే బేస్‌మెంట్ స్థాయిలో 2,524 వుంటే, రూఫ్ లెవల్‌లో 90 వుంటే, పూర్తి అయినవి 94 వున్నాయి. ఈ రకంగా చూస్తే చాలా పూర్ ప్రోగ్రెస్ వున్నటువంటి పరిస్థితి వుంది. మొత్తం 16,697 మంజూరు అయితే అందులో చాలా అన్యాయంగా పూర్తి అయినవి 94. అందువల్ల చాలా పూర్

ప్రోగ్రెస్‌లో వుంది. ఇందిరమ్మ పథకం మొదటి ఫేజ్‌లో మంజూరు అయినవి 1,93,637 అయితే పూర్తి అయినవి 22,222 అంటే 11 శాతం. రూఫ్ లెవల్‌లో 13,292 అంటే ఆరున్నర శాతం వుందంటే ఎంత దయనీయంగా వుంది. చాలా మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు. ఇళ్లు కట్టుకోలేని పూర్ ప్రోగ్రెస్ వుంది. తరువాత ఇళ్లకు సంబంధించి కూడా యూనిట్ కాస్ట్ పెంచడం వల్ల కూడా సమస్య వుంది. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఇళ్లు మంజూరు చేసినవి 16,95,307 అయితే పూర్తి అయినవి 5,77,431 అంటే 25 శాతం పూర్తి అయినవి. రూఫ్ లెవల్‌లో 4,07,475 అంటే 24 శాతం పూర్తి అయినవి. దీనికి కారణాలు ఏమిటి? యస్‌సి., యస్‌టి., బలహీన వర్గాలలో కట్టుకున్న వాళ్లు చాలా తక్కువ. దీనికి కారణాలు అనేకం వున్నాయి. ఇటుకల ధరలు రెండింతలు అయ్యాయి. స్టీలు, మేస్త్రీలు, కూలీల ధరలు పెరిగాయి. ఇవన్నీ చూస్తే మేము చాలా సందర్భాలలో కూడా చెప్పాము. అయ్యా, మీరూ ఆలోచించండి. యూనిట్ కాస్ట్‌కు సంబంధించి పరిశీలిస్తే మంచిదని చెప్పాము. అందువల్ల యూనిట్ కాస్ట్ కనీసం 60 వేలైనా పెంచితే తప్ప సాధ్యం కానటువంటి పరిస్థితి లేదు. దీనిని కూడా ఆలోచించాలని గవర్నమెంట్ దృష్టికి తీసుకువస్తున్నాము. అలాగే ఆఖరుగా నాలుగైదు పాయింట్స్ మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాము. ప్రధానంగా భూసమస్యకు పరిష్కారం ఏమిటి? ఎలా పరిష్కారం చేయాలి? ఇళ్లకు సంబంధించి చాలా అవకతవకలు జరిగాయని చాలా స్పష్టంగా అర్థమవుతుంది. ఒక ఇల్లుకు రెండు బిల్లులు తీసుకుంటున్నారు. తప్పులు వున్నాయని, థర్డ్ పార్టీ విచారణ చేయిస్తున్నామని ఇట్లాంటివి అనేకం జరుగుతున్నాయి. అందువల్ల గ్రౌండ్ రియాల్టీస్‌కు సంబంధించిన వాస్తవాలను పరిగణనలోనికి తీసుకుంటే ఈ రోజు కొన్నింటిని ప్రధానంగా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తాము. కోనేరు రంగారావు కమిటీ భూసిఫార్సులను చాలా వరకూ మేము కూడా ఏకీభవిస్తున్నాము. వారు కూడా చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. చాలా సంతోషమని చెప్పారు. మేము వేసిన మంత్రిగారు ఇచ్చిన రిపోర్టుతో ఏకీభవించడం అనేది చాలా సంతోషం అని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. అవును, వాస్తవం వున్నప్పుడు వాస్తవం చెబుతాము, తప్పేంటి. ప్రతిదీ వ్యతిరేకించాలా? అందులో ఇందులో మంచి అంశాలు వున్నాయి కాబట్టి మంచిదని చెబుతాము. అందువల్ల ప్రతిదీ వ్యతిరేకించాలనేటటువంటి ఉద్దేశ్యం వుంటే అది మంచిది కాదు. డెమోక్రసీలో మంచిదని చెప్పడం కూడా ప్రజాస్వామ్యానికి చేయూతనిచ్చినట్లవుతుంది కాబట్టి ఆ రకమైన పద్ధతిలో చెప్పాము. అందుకని మేము ఏమి చెప్పామంటే దీనికి రెవిన్యూ డిపార్టుమెంట్ వుండగా మరలా ఏమిటండీ ప్రత్యేకమైన కమీషన్ అడుగుతున్నారని చెబుతున్నాము. రెవిన్యూ డిపార్టుమెంట్ ఎలా విఫలం అయిందో, ఎందుకు విఫలం అవుతుందో, ఎలా పనిచేయడం లేదంటే రెవిన్యూ డిపార్టుమెంట్‌కు అనేక పనులు వున్నాయి. పనుల వత్తిడి కూడా వుంది. మాకు రెవిన్యూ డిపార్టుమెంట్‌ను ఈజీగా తప్పు పట్టాలని కూడా లేదు. రెవిన్యూ డిపార్టుమెంట్‌కు వున్నన్ని పనులు, లా అండ్ ఆర్డర్ మొదలుకొని అనేక కార్యక్రమాలు, సర్వే కార్యక్రమాలు లేకుంటే జనాభా లెక్కల పనులు వాళ్లకు అప్పజెబుతారు. అందువల్ల దానికి సంబంధించి, ఈ భూమికి సంబంధించి ఒక ప్రత్యేకమైనటువంటి ప్రతిపత్తి కలిగినటువంటి రాష్ట్ర స్థాయిలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి కమీషన్ వుండాలని చెప్పి మేము చెబుతున్నాము. అలాగే జిల్లా స్థాయిలో కూడా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ముగ్గురు అధికారులతో, అన్ని రాజకీయ ప్రతినిధులతో ఒక కమిటీ వేయాలని చెప్పి మేము చాలా స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. అలాగే ఇవాళ వున్నటువంటి పరిస్థితులలో మేము ఇందాక చెప్పినట్లుగా ల్యాండ్ సీలింగ్‌కి సంబంధించి కూడా నొక్కి చెప్పాను. 1982లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు సంబంధించి మీరు సవరణలు తీసుకువస్తే దీని వెలుతురులో ఇంకా 10,15 లక్షల ఎకరాలు మీరు పంపిణీ చేయడానికి అవకాశం వుంది. మీరు పరిశీలిస్తే అర్థమవుతుంది. అలాగే ఇప్పటిదాకా నేను చెప్పినట్లుగా గత 31 సంవత్సరములుగా పెండింగ్‌లో వున్నాయో, వివిధ కోర్టులలో కేసులు పరిష్కారం కాకుండా కేసులు లిటిగేషన్‌లో వున్నాయో వాటి పరిష్కారానికి

సంబంధించి కూడా మీరు ఏమి చేస్తారనేది కూడా మీరు ఆలోచించండి. దానికి సంబంధించి ఇమ్మీడియట్‌గా న్యాయ నిపుణులతో మాట్లాడి ఒక ప్రత్యేకమైన కోర్టును తీసుకువచ్చి వీటిని పరిష్కరించేటటువంటి పరిస్థితి గురించి ఆలోచన చేయమని చెప్పి తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఇందాక చెప్పినట్లుగా భూ పంపిణీకి ప్రత్యేక కమీషన్‌ను వేయాలి. భూమంత్రిత్వ శాఖ వుంటే కూడా మంచిది. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఆరోగ్య శాఖను మూడు విభాగాలుగా చేశారు. పంచాయితీ రాజ్‌ను రెండు విభాగాలు చేశారు. వాళ్ల శాఖను కూడా ఈ రకంగా చేశారు. అందువల్ల దీనికి సంబంధించి ఒక మంత్రిత్వ శాఖను వేస్తే తప్పేంటి? ఇన్ని లక్షల ఎకరాల భూములకు సంబంధించి ....

చైర్మన్ : కంక్లూడ్ చేయండి

శ్రీ చాడా వెంకట రెడ్డి : మంచి వ్యాల్యుబుల్ సజెషన్స్ ఇస్తున్నాము అధ్యక్షా.

CHAIRMAN : Yes, Yes, definitely valuable suggestions.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, దీనికి సంబంధించి, భూవివాదాలకు సంబంధించి హైకోర్టులో ఒక ప్రత్యేక బెంచ్ నెలకొల్పాలి. అలాగే అసైన్డ్ భూములకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పు ఏదైతే వుందో దానిని అమలుజరపాలి. దేనికి సంబంధించి గవర్నమెంట్ సుప్రీంకోర్టుకు వెళ్లిందో దానిని వాపసు తీసుకోవాలి. సుప్రీంకోర్టుకు వెళ్లడం అంటే ఈ ప్రభుత్వం బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పోయిందనే ఆలోచన వస్తుంది. ఇది కాన్‌సెప్ట్‌కు విరుద్ధం. గవర్నమెంట్ ఆలోచన చెప్పి ప్రభుత్వానికి నా సూచన చేస్తున్నాను. దానిని కూడా గమనిస్తే మంచిదని ఈ సందర్భముగా చెబుతున్నాను. అలాగే దేవాలయ భూములు పేదలకు చెందేటట్లుగా చట్టం తీసుకురావాలి. చట్టం ఇప్పుడు సెలెక్ట్ కమిటీలో వుంది. దానిని వీలైనంత తొందరలో తీసుకువచ్చి ఏదైతే కౌలుదారులు, సన్నకారు, చిన్న రైతులు వున్నారో వాళ్లకు సంబంధించి ఇచ్చే దాని గురించి కూడా ఆలోచించాలి. లంక భూములు, సముద్ర భూములు, బంజరు భూములు పేదలకే చెందేటట్లుగా చూడాలి. అలాగే నిరుపయోగమైన చెరువు భూములు పేదలకు పంచడానికి ఏదైతే వుందో సుప్రీంకోర్టు దానిని కొంత స్టే చేసి పెట్టింది. దానిని కూడా రియల్ ఎస్టేట్‌కు తీసుకుపోతున్నారు. నేను చెప్పాను కదా ఉదాహరణకు సరూర్‌నగర్ మండలంలో మల్లాపూర్ విలేజ్‌లో కూడా బ్రహ్మాండముగా కాంపౌండ్ వేయించుకున్నారు. అందువల్ల దానిని కూడా ఆలోచించి నిరుపయోగంగా చెరువులు, కుంటలు ఏవైతే వున్నాయో దానికి సంబంధించి మనం సవరణ చేయడానికి ప్రయత్నిస్తే మంచిదని మేము ఈ రకంగా మా అభిప్రాయం చెబుతున్నాము. అలాగే రాష్ట్రములో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూముల వివరాలను సర్వే నెంబరుతో సహా ఒక శ్వేత పత్రమును ప్రకటించాలని చెప్పి తమరి ద్వారా నేను అడుగుతున్నాను. అలాగే రాష్ట్ర వ్యాప్తముగా సమగ్ర భూసర్వే నిర్వహించాలి. సర్వే రికార్డులన్నీ పంచాయితీ కార్యాలయాలలో వుంచే ప్రక్రియ చేస్తే మంచిదని చెబుతున్నాను. అలాగే వ్యవసాయ భూములను కూడా ఎస్‌ఈజెడ్.,లకు కేటాయించవద్దు. ఇతర అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఈ భూములు సేకరించే దగ్గర వ్యవసాయ కార్మికులకు ఉపాధి ప్యాకేజీలు ఇవ్వాలి. ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఈ విధమైనటువంటి అనేక డిమాండ్స్‌ను నేను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. భూముల సమస్యకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ముందుకు వచ్చి మేము చర్చకు సిద్ధముగా వున్నామని చెప్పారు, చాలా సంతోషం. అందువల్ల దీనికి సంబంధించి ఈ చర్చ జరగడం ఒక భాగం. దీనికి పరిష్కారం జరగాలి. దీనికేదైనా ఒక మార్గం అన్వేషించాలి. దీనికి ఒక తుది నిర్ణయం జరగాలి. అందువల్ల

ఈ సెషన్‌లోనే దీనికి సంబంధించి ప్రభుత్వం కేటగోరికల్‌గా చేయాలి. భూ సంస్కరణల చట్టానికి సంబంధించి అసైన్డ్ ల్యాండ్స్‌కు, అడవి బంజర్లకు సంబంధించి చాలా చోట్ల మా దగ్గర మేము ఎప్పుడూ ఆక్రమణలకు పోయినప్పుడు వివాదం వచ్చింది. చాలాచోట్ల రెవిన్యూ మధ్య, అడవి బంజర్ల మధ్య వివాదం వచ్చింది. అందువల్ల రెవిన్యూ, అడవి బంజర్లకు ల్యాండ్స్‌కు సంబంధించిన భూవివాదాలను పరిష్కారం చేసుకోడానికి ఆలోచన చేయాలి. ఇలాంటి సమస్యలకు సంబంధించి చర్చించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి పరిష్కారానికి సరైనటువంటి దిశలో ఆలోచన చేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, తమరికి నమస్కారాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.50

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

చైర్మన్: ఒక్క నిమిషం వినండి. Please sit down.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఈ విధంగా చేస్తే సమయం వృధా అవుతుంది. Let him start.

("We want Statement" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చెయ్యసాగారు)

This is not proper.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి రెడీగా ఉంది. స్టేట్‌మెంట్ ప్రిపరేషన్‌కి మంత్రి గారు వెళ్లారు. వారికి ఓపిక లేకపోతే ఎట్లా? Statement is getting prepared. Kindly have patience. ఏమి లేకుండా ఇష్యూ చేస్తామంటే ఎట్లా? ఇంపార్టెంట్ సబ్జెక్ట్ పై డిబేట్ జరుగుతుంది. మంత్రి గారు స్టేట్‌మెంట్ ప్రిపరేషన్‌లో ఉన్నారు. He is preparing it.

CHAIRMAN: Narsimha Reddy garu, please continue.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: సభ ఆర్డర్ లో లేదు సార్. వారిని కూర్చోబెట్టండి.

(అంతరాయం)

CHAIRMAN: Don't worry.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: అధ్యక్షా, భూ సమస్య పైన నిన్నటి నుండి చర్చ జరుగుతుంది. ఏదైనా ఉత్పత్తి చెయ్యవచ్చు కాని భూమిని మాత్రం ఉత్పత్తి చెయ్యలేము. ఇది నగ్న సత్యం. మనం ఎవరమూ కాదనలేని సత్యం.

అధ్యక్షా, ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు వలస వస్తున్నారు. పట్టణాలలో ఇళ్ల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణ ప్రాంతంలో ఉన్న ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఏమంటారు? వాళ్లు ఒక వైపు ఇళ్లు కట్టిస్తామని చెబుతున్నారు. ఇళ్లు అనౌన్స్ చేసి కూడా ఇవ్వడం లేదు. ఇళ్ల సమస్య కొరకు కమ్యూనిస్ట్ సోదరులు పెద్ద పోరాటం చేస్తున్నారు. చాలా మంది అరెస్ట్ అయ్యారు, చాలా మంది లాఠి దెబ్బలు తిన్నారు. భూసమస్య పోరాటం ఈరోజుది కాదు. ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీలు సాయుధ పోరాటం చేసి భూ సమస్య కొరకు వారు అండర్‌గ్రౌండ్‌కి వెళ్లారు. చాలా మంది చదువుకున్న మేధావులు

పీపుల్స్ వార్డ్‌కి వెళ్లి, నక్సలైట్లుగా మారి ఆయుధాలు పట్టుకుని భూ సమస్య కొరకు పోరాటం చేస్తున్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనది. మేము పరిష్కారం చేస్తున్నాము, చాలా భూములు పంచుతున్నాము, ఇంకా పంచుతామని కాంగ్రెస్ పార్టీ చెబుతుంది. కాని సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. దళితుల ఇళ్లలో సంక్షోభం క్రియేట్ చేస్తున్నారు. ప్రభుత్వం అంకెల గారడితో పయనిస్తుంది తప్ప సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావడం లేదని మనవి చేస్తున్నాను. గత మూడు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి గారు, హైదరాబాద్ నగరానికి యాభై వేల ఇళ్లు, రంగారెడ్డి జిల్లాలో యాభై వేల ఇళ్లు ఇస్తామని అనౌన్స్ చేసారు. వెయ్యి రూపాయల నుండి పది కొండు వేల రూపాయలు హైదరాబాద్ జనం యం.ఆర్.ఒ ఆఫీసులో కట్టారు. ఇప్పుడు గవర్నమెంట్ చేతులు ఎత్తేసింది. భూమి లేదు, మేము ఇళ్లు కట్టించలేమంటున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? ఆనాడు ముఖ్యమంత్రి గారు యాభై వేల ఇళ్లు కట్టిస్తామని స్వయంగా అనౌన్స్ చేశారు. కాబట్టి ఆ మాటకు కట్టుబడి ఉండాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మీ పరపతి పెరుగుతుంది, మీ వాల్యూ పెరుగుతుంది. ఆ యాభై వేల ఇళ్లు హైదరాబాద్ ప్రజలకు కట్టి ఇవ్వండని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఇవ్వాళేమో పైసలు వాపసు ఇస్తామని అంటున్నారు. యం.ఆర్.ఒలు, ఆర్.డి.ఒలు ఒత్తిడి చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో జనాభా విపరీతంగా పెరిగిపోతుంది. ముఖ్యమంత్రి గారు క్యాబినెట్ ఇప్పుడు హైదరాబాదును గ్రేటర్ హైదరాబాద్ చేసింది. ఉన్న హైదరాబాదుకు దిక్కు లేదు గాని గ్రేటర్ హైదరాబాద్ చేస్తే ఇంకా ఎన్ని ఇళ్లు కావాలో తెలియదు. ఎంత మందికి అవకాశం వస్తుందో తెలియదు. ఈ విషయం పై ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. ఒక వైపున అసైన్డ్ భూములు తీసుకోవడం కొరకు 35 బిల్ ఒకటి పెట్టారు. ఇప్పుడు ఈ భూములు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ రోజు అసైన్డ్ భూములు గిరిజనులకు, హరిజనులకు, పేద వర్గాల వారికి ఇస్తే ఇప్పుడు ఆ భూములు లాక్కోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇదంత ఎవరికి ఇస్తున్నారు. పెద్దలకి, బడా వ్యక్తులకి ఇస్తున్నారు. వారికి అనుకూలంగా ఉన్న వారికి ఇస్తున్నారు. అసైన్డ్ భూముల గురించి ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. దళితులకిచ్చిన అసైన్డ్ భూములను తీసుకునే దాంట్లో మేము ఇంటర్‌ఫియర్ అవ్వమని ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాని ప్రతి చోట దళితుల భూములను గుంజుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, హైదరాబాద్, రంగారెడ్డి సివార్లరో పట్టాలు అన్నీ బలవంతంగా యం.ఆర్.ఒ ఆఫీసు వాళ్లు తీసుకుంటున్నారు. బుద్వేల్ గ్రామంలో 270 ఎకరాల భూమిని దళితుల నుండి లాక్కుంటున్నారు. 1973లో ఇరవై సూత్రాల పథకం క్రింద లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు. వారి దగ్గర పాస్ బుక్కులు కూడా ఉన్నాయి. ఇందిరా గాంధి గారు ఇరవై సూత్రాల పథకం క్రింద ఇస్తే, ఈ ప్రభుత్వం ఏమో దానికి పంగనామాలు పెడుతుంది. ఇరవై సూత్రాలు లేవు, ఏ సూత్రం లేదు, భూములన్నీ గుంజుకుంటున్నారు. 270 ఎకరాలు దళితుల నుండి తీసుకున్నారు.

శ్రీమతి పి. సబితా రెడ్డి : ఎప్పుడు తీసుకున్నారో ఆ డేట్ చెప్పండి.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అధ్యక్షా, 66 మంది దళితులకిచ్చారు. రాళ్లు, రప్ప, కంప ఆ భూములలో ఉంటే, క్లీన్ చెసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఎవరికీ చెప్పకుండా వాళ్ల పట్టాలను రద్దు చేసి టూరిజం డిపార్ట్‌మెంట్‌కి ఇస్తున్నారు. అక్కడ చుట్టూ రాళ్లు పాతారు. ఆ స్థలాన్ని టూరిజం డిపార్ట్‌మెంట్‌కి ఎందుకిచ్చారో అర్థం కావడం లేదు. అక్కడ పెద్ద హోటల్స్ కడతారంట, ఏవేవో కడతారంట. ఈ విధంగా పబ్లిక్ పర్పస్ పేరు మీద దళితుల భూములను గుంజుకుంటున్నారు. బుద్వేల్‌లో 270 ఎకరాలు తీసుకున్నారు. కీసరగుట్ట మండలం చీరాల గ్రామంలో సర్వే నెం. 239 లో ఒక ఎకరం ఇరవై గుంటలు పుష్పమ్మ అనే దళిత

నుండి అదే విధంగా బి.దాస్ అనే దళితుడి దగ్గర నుండి ఒక ఎకరం పదిహేడు గుంటల తీసుకున్నారు. వీళ్ల దగ్గరున్నటువంటి మూడు ఎకరాల భూమి కూడా కీసరగుట్ట ఎం.ఆర్.ఒ గారు గుంజుకున్నారు. వాళ్లకు నలుగురు పిల్లలున్నారు. వాళ్ల పిల్లల పెళ్లిళ్లు ఎట్లా చెయ్యాలి? ఉన్న భూమినేమో గుంజుకున్నారు. వాళ్లకు పట్టా బుక్స్, పాస్ బుక్స్ ఉన్నాయి. వాళ్లు దళితులు. వాళ్ల వద్ద నుండి యం.ఆర్.ఒ బలవంతంగా గుంజుకున్నారు.

మ.1-00

దానికి మీరేమి సమాధానం చెబుతారు. వారి నలుగురి పిల్లల పెళ్లిళ్లు ఎవరు చేస్తారు? మీ కాంగ్రెస్ పార్టీ, లేక ప్రభుత్వం చేస్తుందా? వారిని ఎవరు కాపాడాలి. వారికి కాళ్లూ, చేతులు లేని కొడుకు ఉన్నాడు. వారిని ఎవరు సాకాలి? ఎందుకు ఈవిధంగా దౌర్జన్యం చేస్తున్నారు? ప్రజలు మీరు ప్రభుత్వాన్ని నడిపించమని అధికారం ఇచ్చారు కానీ మీ ఇష్టప్రకారం భూములు అమ్ముకోవడానికి, పేదవారి భూములను గుంజుకోవడానికి కాదు. మీకు అధికారమిచ్చి ప్రజలు మిమ్మల్ని పరిపాలన చేయమన్నారు కానీ, ప్రజల భూములను గుంజుకోమని చెప్పలేదు. ఆ ప్రజలే వచ్చే ఎన్నికలల్లో వారి శక్తి చూపుతారు. చక్కగా బుద్ధి చెబుతారు. ఈ విధంగా అధికార మదంతో ఉన్నందుకు, దానికి ప్రజలు తగిన సమాధానం చెబుతారు. దళితులను ఉద్ధరిస్తామని చెప్పి వారి ఓట్లు పొంది మీరు అధికారంలోకి వచ్చి వారికే అన్యాయం చేస్తున్నారు, ఇది చాలా ప్రమాదం . జాగ్రత్తగా ఉండండి. ఈ విషయాలు మీకు చాలా నష్టం కలిగిస్తాయి కావున మీరు ఆలోచించుకోండి.

ఇందిరమ్మ పేరు, రాజీవ్ గాంధీ పేరు మీరు వాడుకుంటున్నారు. వారి కుటంబాన్ని అప్రతిష్ఠ తెచ్చే పనులు చేస్తున్నారు కావున మీరు ఆలోచించుకోమని మనవిచేస్తున్నాను. అదే విధంగా వక్ఫ్ భూములను కూడా అమ్ముకుంటున్నారు. వక్ఫ్ భూములు, దేవాలయ భూములు ఏవి దొరికితే అవి అమ్ముకోవడమే మీ పని. ఇది ఎంత అన్యాయం? ల్యాంకోవారికి 108 ఎకరాల భూమిని అమ్మారు. వారు ఆ స్థలంలో 96 అంతస్తుల కాలనీ కడతారట. అలాగే ఇన్ఫోసిస్‌కు, విప్రోకు, శాలివాహన బిల్డర్స్‌కు అమ్ముతున్నారు. మణికొండలోని వక్ఫ్ భూములను కూడా అమ్ముతున్నారు. ఆ భూములను మణికొండ జాగీర్దార్ వీరికి ఇనాంగా ఇచ్చారు. ఇనాం భూములను మీరు కోట్లాది రూపాయలకు అమ్ముకుంటున్నారు. వక్ఫ్ భూములను, దేవాలయ భూములను వేటిని కూడా వదలడంలేదు. మీరు ఏ భూములను వదులుతారు? ఎందుకు ఈ విధంగా దౌర్జన్యం చేస్తున్నారు?

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, మిత్రులు నరసింహారెడ్డిగారు అవగాహనతో మాట్లాడుతున్నారో, అవకాశం వచ్చింది కదా అని మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు. మణికొండలోని భూములను ల్యాంకో సంస్థకు ఇచ్చారని చెబుతున్నారు. మేం వారికి ఊరికే దారాధత్తంగా ఇచ్చింది కాదు. ప్రభుత్వం చెప్పిన ప్రకారం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేయడంకోసం, అభివృద్ధి చేయడంకోసం ఇస్తున్నాం. మేం ఇందిరమ్మ రాజ్యం పేరు పెట్టి దళితులకోసం, పేద ప్రజలకోసం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రాధాన్యమైన ఏ ఏ రంగాలను విస్మరించిందో, అట్టడుగునున్న వర్గాలను అలాగే ఉంచడానికి ప్రయత్నం చేసిందో వారి అభివృద్ధికే మేం కార్యక్రమాలు చేస్తున్న విషయం మీకు తెలుసు. మేం చేస్తున్న కార్యక్రమాలు పూర్తిగా అమలు జరిగితే వారి ఉనికికే ప్రమాదం కలుగుతుందని వారు ఆందోళన చేస్తున్నారు తప్ప మరేమీ కాదు. ప్రభుత్వాన్ని విమర్శించాలి కాబట్టి విమర్శించడం కాదు. ప్రజల్లో అపోహలు సృష్టించడం కోసం

మాట్లాడుతున్నారు తప్ప మరేమీ లేదు. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా చుట్టుపక్కల ఇండ్లు కడతామని చెప్పి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలో గృహాలకోసం యాభై వేల మంది గృహాల కోసం దరఖాస్తు చేసుకుంటే ఇప్పటికే ముప్పై ఏడు వేల మంది అర్హులను గుర్తించాం. ఇప్పటికే ఇరవై వేల మందికి గృహాలు నిర్మించాం. ఈ నెలాఖరుకు వారందరికీ ఇండ్లు అందచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

అంతే కాదు వారు మాట్లాడుతూ ఇప్పుడు ప్రభుత్వం చేతులెత్తేసిందని మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం చేతులెత్తే ప్రభుత్వం కాదు. మేం ఏఏ కార్యక్రమాలు చేస్తామని చెప్పామో, అటువంటి కార్యక్రమాలను చిత్తశుద్ధితో చేసే ప్రభుత్వం మాది. ప్రజలకిచ్చిన వాగ్దానాలను తూచ తప్పకుండా అమలుచేస్తున్నాం. ఈ ప్రభుత్వంలాంటి ప్రభుత్వం భారతదేశంలోనే లేదని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. హైదరాబాదులో ఏ ఏ కార్యక్రమాలు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారో, వారు చెప్పిన ప్రకారం ఆయా కార్యక్రమాలు చేస్తామని, చేసి తీరతామని, అందులో మిమ్మల్ని కూడా భాగస్వాములను చేస్తామని తెలుపుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డిః అధ్యక్షా, మంత్రి సత్యనారాయణగారు వోక్స్‌వ్యాగన్ గురించి చెబితే వినేవాడిని గానీ ఇవన్నీ చెబితే ఏమి లాభం? ఆ విషయాలు చెబితే బాగుంటుంది. కానీ వారికి ఇవన్నీ చెప్పడం న్యాయం కాదు. చేతులెత్తే ప్రభుత్వం కాదు మీది, చేతులు తీసే ప్రభుత్వం మీది. మీరు చేతులు తీస్తారు. మీరు మీ చేతితోనే మీ చేతులు నరుక్కుంటారు. దానికి మేమేం చేయగలుగుతాము.

ఈనాడు వక్ఫ్ ల్యాండ్‌ను, మణికొండలోని జాగీర్దారు భూములను ముస్లింలకు ఇచ్చిన భూములను కోట్లాది రూపాయలకు అమ్ముకుంటున్నారు. ఈ డబ్బులన్నీ ఎక్కడికి పోతున్నాయి? వక్ఫ్ బోర్డువారు, ముస్లిం నాయకులు, తెరాస నాయకులు ఆ భూముల మీద మిమ్మల్ని కోర్టుకు లాగుతాం, మీ అంతు చూస్తాం, మిమ్మల్ని వదలిపెట్టమని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఏ పరిస్థితుల్లోనూ భూములను మీ ఇష్టం వచ్చినట్లు దారాధత్తం చేసుకోనివ్వమని చెబుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎన్.దివాకరరావునుంచి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః నర్సింహారెడ్డిగారూ, ఒక్క నిమిషం వినండి. I request you to address the Chair. Please don't get into arguments. దయచేసి నన్ను ఉద్దేశించి మాట్లాడండి.

శ్రీ నాయని .నర్సింహారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులను సభ్యత నేర్చుకోమని చెప్పండి. మేం మాట్లాడుతున్నప్పుడు డిస్ట్రబ్ చేయడం మంచిది కాదు.

(Interruptions from Sri Akbaruddin Owaisi)

సర్, మణికొండ భూములను, జాగీర్దారు ఇచ్చిన భూములను ప్రభుత్వం కోట్లాది రూపాయలకు అమ్ముకుంటున్నారు. అదొక్కటే కాదు. కోకాపేటలో గిరిజనుల భూములను, పట్టా భూములను తీసుకొని అక్కడ గోల్డ్ మైన్ ప్రాజెక్టు కడతారట. అమీన్‌పేట వద్ద మెడిసిటీ వారు ఐటీసీ కోసం ప్రత్యేకంగా ఆర్థిక మండలి ఏర్పాటు చేస్తారట. షామీర్‌పేటలో హోటల్ కడతారట. బద్వేల్‌లో ఎన్ఆర్ఐ టౌన్‌షిప్ కడతారట. పటాన్‌చెరు మండలోని అమీన్‌పూర్‌లో మెడికో టూరిజం కోసం ఏర్పాటుచేస్తారట. ఏమిటిది? ఈ ల్యాండ్ ఎవరిది? నేను వద్దని చెప్పడం కాదు. పేదల భూములను, ముస్లింల భూములను గుంజుకోవద్దు. మీ ప్రభుత్వ భూమి ఉంటే

అమ్ముకోండి. కానీ మిగతా భూములను అమ్మే అధికారం మీకు ఎవరిచ్చారు? భూములను అమ్మడంకోసం మీకు ఓటు వేశారా? పరిపాలన చేయమని మాత్రమే ఓటువేశారు. భూములు అమ్మమని మీకు అధికారం ఇవ్వలేదు. పేదలకు న్యాయం చేయమన్నారు. ఈ విధంగా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా చుట్టుపక్కల ఉన్న స్థలాలన్నీ దళితులకు, పేదలకు, ముస్లింలకు సంబంధించినవి. వాటినమ్మి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నాను. మీరు ఈ విధంగా భూములు అమ్మితే తెలంగాణ ప్రజలు ఊరుకోరు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని మీకు, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని నేను హెచ్చరిస్తున్నాను.
మ.1.10

డిఫెనెట్‌గా ఈ నాడు మీరు అనుకుంటున్నారు సొమ్ము ఒకరిది సోకు ఒకరిది. ఈ ల్యాండ్ డబ్బులు ఖజానాలో వేసుకుంటే ఎవరు వూరుకోరు. ఈ విధంగా మీరు నిర్ణయం తీసుకుంటే తస్మాత్ జాగ్రత్త. ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని చెప్పి నేను మనవిచేసుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు 300 ఎకరాలు ఎన్ని సంవత్సరాలు అనుభవించారు అండీ, ఇవాళ సరెండరు చేస్తారండీ, ముఖ్యమంత్రిగారు, ఎంపిగా ఉన్నారు, ఎంఎల్ఏగా ఉన్నారు, ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత, 2 సంవత్సరాలు అయిన తరువాత నా దగ్గర సర్‌ప్లస్ ల్యాండ్ వున్నదని చెప్పి సరెండర్ చేశారు. నిజంగా సరెండర్‌చేస్తే మరి ఇన్ని సంవత్సరాలు అనుభవించారు. దానికి నష్టపరిహారం ప్రభుత్వం ముఖ్యమంత్రిగారి దగ్గర తీసుకోవాలి. 300 ఎకరాలు ముఖ్యమంత్రిగారి దగ్గర వుంటే దానికి తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. ముఖ్యమంత్రిగారు స్వయంగా రాష్ట్రానికి రథసారథి కాబట్టి వారు స్వయంగా నేను నష్టపరిహారం ఇస్తానని చెప్పి డిక్లేర్ చేయాలని చెప్పి నేను వారిని కోరుతున్నాను. పరిశ్రమలు చాలా వరకు మూతపడిపోతున్నాయి. అవి ప్రయివేటు అయిపోతున్నాయి. ప్రభుత్వం మాత్రం పట్టిపట్టనట్లుగా ఉన్నది. దీనితోటి నిరుద్యోగ సమస్య బాగా పెరిగిపోయింది. వీళ్లు వచ్చిన తరువాత ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోఉన్న 9 సంవత్సరాల కాలంలో ఒక్క పరిశ్రమ రాలేదు. ఇవాళ మూడు సంవత్సరాలు అయినది ఒక్క పరిశ్రమ రాలేదు. ఐ.టి. తెచ్చామని చెబుతున్నారు. ఐ.టి. ఇంజనీరింగ్ బాబులకే వస్తుంది. సామాన్య జనానికి ఏమి లాభం జరగదు. కాబట్టి దీని విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని ఇళ్ల సమస్య, బీదల సమస్య, నిరుద్యోగ సమస్య ఇవి అన్ని కూడా పరిష్కారం చేసేదానికి మీరు ముందుకు రావాలని చెప్పి నేను మీతోటి కోరుతున్నాను.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, వారు ఏమి అంటున్నారు, పరిశ్రమలు మూతపడుతున్నాయి, పరిశ్రమలు ఏమి రావడం లేదు. ఒక వైపు డెవలప్‌మెంటు వద్దు, మీరు ల్యాండ్ లాక్కుంటున్నారు అంటున్నారు. ప్రాజెక్ట్సు తేవద్దు అని ఒక వైపు అంటున్నారు. కాంట్రడిక్టరీగా మాట్లాడుకుంటూ ఇక్కడేమో నిరుద్యోగసమస్య బాగా పెరిగిపోతుంది. మీరు పరిశ్రమలు తేవడం లేదని అంటున్నారు. పరిశ్రమలు తెచ్చింది ఎవరు, ఐ.టి.ని మేము ప్రోత్సహించ లేదా, ఈ రోజు మా ముఖ్యమంత్రిగారు నిరుద్యోగసమస్య పరిష్కారం కావాలని చెప్పి మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టారు తెచ్చింది అందరికి తెలిసిన విషయమే. బెస్టు పాలసీ ఇన్‌ద కంట్రి వున్నది. పరిశ్రమలు దాని ద్వారా ఈ రోజు ఎప్పుడు లేని విధంగా పెట్టుబడులు మాకు వస్తున్నాయి. 3 సంవత్సరాలలో 10 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయి. లక్షా 28 వేల మందికి మేము ఎంప్లాయిమెంటు క్రియేట్ చేశాము. వారికి ఈ విషయాలు తెలియచేస్తున్నాను.

డా.జి.విజయరామారావు (ఘనాపూర్): అధ్యక్షా, పరిశ్రమల మంత్రిగారు, మేము భూమి సేకరిస్తున్నది కేవలం ఉద్యోగా అవకాశాలు కల్పించేందుకే ప్రయత్నం చేస్తే మీరు అడ్డుపడుతున్నారు, మేము

భూమి సేకరించకపోతే ఉద్యోగాలు ఎట్లా ఇస్తాము, పరిశ్రమలు ఎట్లా వస్తాయని వారు చెబుతున్నారు. ఇక్కడ ఒక్క అంశం, తూప్రాను మండలంలో కాళ్లకల్లు గ్రామంలో హరిజనులకు, బిసిలకు ఇచ్చిన భూమి, కార్ల ఫ్యాక్టరీ కొరకు మీరు సేకరించారు. రోడ్డుకు ఆ ప్రక్కన రెండు వేల ఎకరాలు భూస్వాములు దగ్గర వుంటే దానిని సేకరించమంటే సేకరించలేదు. మా దళితులకు సంబంధించిన, బిసిలకు సంబంధించిన వందల వేల ఎకరాలు నిర్దాక్షిణ్యంగా పరిశ్రమల పేరు మీద మీరు సేకరించడం లేదా? ఇది దళితులను అన్యాయం చేయడం కాదా? సభను తప్పు దారి పట్టించడం కాదా?

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, ఎంఎల్ఆర్ కార్ల కంపెనీ ఒక ప్రెస్టేజియస్ ప్రాజెక్టు, మొట్టమొదటసారి మన రాష్ట్రానికి వచ్చింది. ఫస్టుకారు ఆంధ్రప్రదేశ్‌లో తయారు అవుతుంది అంటే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి చొరవ వల్ల అని నేను చెబుతున్నాను. అక్కడ మీరు డెవలపెమెంట్ కావద్దు అంటూ తుప్రాన్ మీరు అక్కడ ఎంపిగా ఉన్నారు, మీరు అక్కడ నుంచి ఎంఎల్ఏగా వున్నారు. మీకు లేదా అక్కడ డెవలప్‌మెంటు చేయాలని. ఈ రోజు వాళ్లు అందరు ముందుకు వచ్చి భూములు ఇస్తున్నారు. అక్కడ కలక్టరు, జాయింట్ కలక్టరు, ప్రజాప్రతినిధులు అందురు కూర్చొని మాట్లాడినాక బెస్టు ప్యాకేజి ఇస్తున్నాము. 5 లక్షల రూపాయలు ఒక ఎకరానికి ఇచ్చి, ఒక ఉద్యోగం ఇచ్చి, కన్సంట్ అవార్డు, హాస్పైట్ కూడా ఇస్తున్నాము. మీకు తెలియక పోతే తెలుసుకోండి. ఈరోజు నేను , మీరు వెళద్దాము మా నియోజక వర్గానికి నరసింహరెడ్డిగారిని కూడా తీసుకొని వెళదాము, జనం ముందు కూర్చుందాము, వాళ్లేమంటారు, మిమ్ములను సమర్థిస్తారా? నన్ను సమర్థిస్తారా, రాజశేఖరరెడ్డిగారిని సమర్థిస్తారా, అక్కడకు పోయి అడుగుదాము. మనం ఇక్కడ మాట్లాడితే కాదు. వాళ్లు పెట్టుబడి పెట్టడానికి వందల కోట్లు రూపాయలు తీసుకొని వస్తే వాళ్లకు ఎక్కడ కావాలో ఇచ్చే అవకాశం ఉండాలి. మనకు డెవలప్‌మెంటు వద్దా ? ఎక్కడ బోజనం అండీ, ఎవరు బోజనం అండీ, మీరు చేస్తున్నారు భోజనం, అనవసరంగా మీరు కల్లచేసుకోవద్దు. డెవలప్‌మెంటును అడ్డుకోవద్దని చెప్పండి.

మ.1.20

శ్రీ నాయని నర్సింహారెడ్డిః గీతారెడ్డి గారు మా ఫ్లోర్‌లీడర్ని మీరు ఎమ్ఎల్ఏగా, ఎమ్పీగా వుండి ఏమిచేశారన్నారు. ఆయన గిరిజనుల భూలు గుంజుకోలేదు. మీరు చేశారు ఆ కార్యక్రమం. తమరు గుంజుకునే కార్ల ఫ్యాక్టరీ పెట్టారు. ఆ పక్కనే ప్రైవేట్ భూములున్నా వాటి జోలికి పోకుండా దళితుల, బీద వారి భూములు గుంజుకున్నారు మీరు కార్ల ఫ్యాక్టరీ పెట్టాలంటే పేదవాళ్ల భూములే దొరికాయా? మీరు రాష్ట్రంలో ఇంత చౌకగా భూములు పెద్ద బడా వ్యాపారులకు మీరు రూపాయికి ఎకరా చొప్పున కట్టబెడుతున్నారు. గతంలో ఇంత చౌకగా భూములు ఇచ్చిన సంఘటనలు లేవు. కాబట్టి గిరిజనులకు కోనేరు రంగారావు గారి కమిటి మంచి సిఫారసులు చేసింది. కోనేరు రంగారావు గారు క్యాబినెట్ మినిస్టర్. కాని ఆయన ఇచ్చిన రిపోర్టును మీరు రెస్పెక్ట్ చేయటం లేదు. దానిని ఇంకా ఎవరో మెంబర్ దగ్గరకు పంపించారు. దానిని యాక్సెప్ట్ చేయకుండా అలా చేయటం ఒక దళితుణ్ణి అవమానించటమే. అలా అవమానించటం సబబు కాదు. కాబట్టి మీరు ఇప్పటికైనా కోనేరు రంగారావు కమిటీ రిపోర్టును సీరియస్‌గా తీసుకొని అసెంబ్లీలో పెట్టి చర్చించండి. దాని ద్వారా దళితులకు, గిరిజనులకు, బీద వారికి న్యాయం చేయండి. వారు 40 సిఫారసులు ఇచ్చారు. రాజ్యాంగంలో పొందుపరచిన గిరిజనుల హక్కులను రక్షించేందుకు ప్రతిపాదనలు చేశారు.9.91 గిరిజనులకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన విషయాలపైన చర్యలు తీసుకోవాలని, 9.3 గిరిజనేతరులకు ఇచ్చే రాతపూర్వక సాక్ష్యాలన్నీ మౌఖిక సాక్ష్యాలుగా ఫిర్యాదు ఇవ్వాలని, 9.7 గిరిజనేతరుల భూములను క్రమబద్ధీకరించటానికి ఆదేశాలివ్వాలని, వాటిని తిరగదోడే సెటిల్‌మెంట్ అప్పీల్‌ను, 9.9 1950 నుంచి గిరిజనులకు ఇచ్చిన

భూములను కలెక్టర్ అనుమతితో పరిశీలించాలని, 9.13 ప్రజానీకం లేని చోట, ప్రజలు లేని గ్రామాలలో గిరిజనులకు మాత్రమే ఆబాది భూములివ్వాలని, ఆ విధంగా గిరిజనులకు అనుకూలంగా వారు మంచి రెకమెండేషన్స్ చేశారు. గిరిజనేతరులు దానిలో వుంటే నిబంధనలను వెతికి ఎల్ ఆర్‌టి చట్టం ప్రకారం 9.15 గిరిజనులకు 50 శాతం కన్నా ఎక్కువ భూపరిమితిని షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఇవ్వాలని, 9.21 హైకోర్టులో ఏడుగురు న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రాజెక్టులు గిరిజనుల భూముల ద్వారా పోతున్నప్పుడు సెటిల్‌మెంట్ పట్టాలిచ్చేటట్లు, నష్టపరిహారం చెల్లించాలని ఈ విధంగా గిరిజనులకు అనుకూలంగా వారు చాలా నిర్ణయాలు తీసుకున్నారు. కాబట్టి వాటినన్నింటినీ ఇంప్లిమెంట్ చేయాలని నేను కోరుతున్నాను. కమ్యూనిస్టులు చేసిన పోరాటాన్ని మేం పూర్తిగా సమర్థిస్తున్నాం. వారు భూమిలేని, ఇళ్లస్థలాలు లేని నిరుపేదలకు వాటిని ఇవ్వాలని కొట్లాడుతున్నారు. మీ విప్ గారు మాట్లాడుతూ మేం ఎనో వేల ఎకరాలు ఇచ్చామన్నారు. మీరివ్వలేదని నేను అనడం లేదు. ఇంకా ఇళ్లస్థలాలు లేనివారు చాలామంది వున్నారు. వారందరినీ ఆదుకోండి. వారు ఈ సమాజంలో వుండడం పాపమా? వారు ఇంకా పేదరికంలోనే మగ్గాలా? వారికి న్యాయం చేయవద్దా? తెలుగుదేశం వాళ్లు ఏమీ చేయలేదన్నారు కనుకనే వారు ఇక్కడ కూర్చున్నారు. మీరు అక్కడ కూర్చున్నారు. ముఖ్యమంత్రిగారు గతంలో ప్రతిపక్షనాయకులుగా వున్నప్పుడు జరిపిన పాదయాత్రలో చాలా వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలు ఏమయ్యాయి? ఇవ్వాళ కమ్యూనిస్టులు అదే అడుగుతున్నారు. వేరే ఏమీ అడగడం లేదు. మేమూ అదే అడుగుతున్నాము. గిరిజనులకు, దళితులకు ఇంకా పేద ప్రజానీకానికి మరియు వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ముస్లింలకు న్యాయం చేయమని అడుగుతున్నాము. ఇంకేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. మాకు ఇవ్వమని అడగడం లేదు. కాని ఇవ్వాళ ప్రభుత్వం పెద్ద పెద్ద బడా వ్యాపారులకు కారు చౌకగా భూములు కట్టబెడుతూ పేద దళిత, గిరిజన బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం చేయకుండా తగిన న్యాయం చేయకపోతే రేపు ఎలక్షన్లలో మీకు ఫుల్‌స్టాప్ పడుతుంది. అక్కడున్న మీరు ఇక్కడికి వస్తారు. మేం తెలంగాణా జండా ఎగరేస్తాం. అప్పుడు మీ పరిస్థితి చాలా గందరగోళం అవుతుంది. కాబట్టి మీరు మంచి పనులు చేసి మళ్లీ రావాలి.

శ్రీ కె.జానారెడ్డిః తెలంగాణా వస్తే అక్కడ వారు ఇక్కడెట్లా వుంటారు? ఇక్కడ వుండటానికి వీలు లేదు కదా?

శ్రీ నాయని నరసింహా రెడ్డిః అయ్యా హోం మినిస్టర్ గారూ, మీ జిల్లాలో ఫ్లోరైడ్‌తో ప్రజలు బాధపడుతున్నారు. వారి గురించి కొట్లాడండి సారూ..........

చైర్మన్ః నరసింహా రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి...........

శ్రీ నాయని నరసింహా రెడ్డిః అధ్యక్షా, తెలుగుదేశం నేతలు ఏమీ తక్కువ తినలేదు. వారు కూడా బాగా తిన్నట్లు పత్రికలలో వచ్చింది. ఇది నిజమో కాదో, మీ కాంగ్రెస్ పార్టీకి దమ్ము, ధైర్యముంటే వారి మీద ఎంక్వయిరీ చేయించండి. వారి దగ్గర నుండి మీరు ఆ డబ్బు తీసుకోండి. చంద్రబాబు గారి దగ్గర వెయ్యి ఎకరాలు, బలరామకృష్ణమూర్తి గారి దగ్గర 300 ఎకరాలు, ఇంకా ...... గారి దగ్గర900 ఎకరాలు వున్నాయట అవన్నీ ఎంక్వయిరీ చేయించండి.

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం )

అధికారం మీ చేతుల్లో వుంది ఆ లిస్ట్ అంతా మీ దగ్గరే వుంటుంది.....కమ్యూనిస్టులు చేసే పోరాటం నిజమైన పోరాటం. దానిని సీరియస్‌గా ఆలోచించండి. పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చే ప్రయత్నం చేయండి. మా టిఆర్ఎస్ తరపున పూర్తిగా మద్దతు ఇస్తున్నాము. మీరు ఇవ్వకపోతే కమ్యూనిస్టులతో పోరాటంలో మేం కూడా భాగస్వాములమై ఈ పోరాటాన్ని బలపరుస్తామని చెబుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, తేది 18.07.2007న మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పతకం వెంకటేశ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమారు 30 మంది కార్యకర్తలతో 8 వాహనాల్లో బయలుదేరారు. తిరుమల టోల్‌గేట్‌వద్ద సుమారు 15 మంది కార్యకర్తలు పతకం వెంకటేశ్‌ను బాలాజీనగర్ కాలనీకి తీసుకువెళ్లారు. బాలాజీనగర్ కాలనీ గేటు వద్ద సుమారు 50/ 60 మంది కార్యకర్తలు పతకం వెంకటేశ్‌ను కాలనీలో వున్న టిటిడి కమ్యూనిటీ హాల్ వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పతకం వెంకటేశ్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చారు. శ్రీ శివానంద కిశోర్, సెక్యూరిటీ ఆఫీసర్ పై జరిగిన దానిని తెలుసుకొని వారి వద్దకు వచ్చి తిరుమల కొండపైన ఎటువంటి ఊరేగింపులు చేయడాన్ని నిషేధించారని వారించారు. అందుచేత పతకం వెంకటేశ్ అనుచరులు టిటిడి కమ్యూనిటీ హాలులో సమావేశాన్ని నిర్వహించారు. ఈలోగా స్థానిక పోలీసులు వచ్చి పతకం వెంకటేశ్ మరియు ఇతర కార్యకర్తలతో మాట్లాడి వారిని అక్కడినుంచి పంపించివేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టిటిడి చైర్మన్ గారుసెక్యూరిటీ ఆఫీసర్ని పిలిపించివిచారణ చేసి స్థానిక పోలీసు స్టేషన్లో పతకం వెంకటేశ్ మరియు ఇతరులపై ఫిర్యాదు చేయవలసిందిగా ఆదేశించారు. ఆ సెక్యూరిటీ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదుపై తిరుమల టు టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైం నెంబర్లు 31/2007, అండర్ సెక్షన్స్ 143,147,186,188,286,336,506, ఐపిసి 204 క్రింద కేసు నమోదు చేయబడింది. సాయంత్రం సమారు 7.00 గంటల ప్రాంతంలో పోలీసులు అల్లూరి చిన్ని, ప్రసాద్, షణ్ముగం, పెంచలయ్య, మునిరాజులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

మ.1.30

ఈ అరెస్టులకు టిటిడి దేవస్థాన యాజమాన్యం పూర్తిగా సహకరించింది. అరెస్టు అయిన ముద్దాయిలను ఈరోజు అనగా 19.7.2007 న ....

(ఈ దశలో - హౌస్‌లో స్టేటుమెంటు కాపీలు సర్క్యులేట్ చేయకుండా హోం మినిస్టర్ ఏవిధంగా స్టేట్‌మెంటు చదువుతారు, స్టేటుమెంటు కాపీలు కావాలంటూ టిడిపి సభ్యులు వెల్‌లోకి వచ్చారు. )

CHAIRMAN : Home Minister garu, can you circulate a copy of the Statement ? దయచేసి అందరూ కూర్చోండి. మీకు స్టేటుమెంటు అక్కర్లేదా?

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, వారు అడిగిన విషయానికి సంబంధించి ఇంకొక రెండు పంక్తులున్నాయి, వాటిని పూర్తి చేసి జవాబు చెబుతాను. ఈ అరెస్టులకు టిటిడి దేవస్థాన యాజమాన్యం పూర్తిగా సహకరించింది. అరెస్ట్ అయిన ముద్దాయిలను ఈరోజు అనగా 19.7.2007 నాడు 11.00 గంటల ప్రాంతంలో సెకండ్ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మిగిలిన ఇద్దరు ముద్దాయిల కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

CHAIRMAN : Home Minister garu, can you circulate a copy of the Statement ? స్టేటుమెంటు కాపీ కావాలని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి : మీద్వారా గౌరవ సభ్యులకు, సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది...

ఛైర్మన్ : ఇప్పుడు హోం మినిష్టర్‌గారు చదువుతున్న స్టేటుమెంటును మీరంతా ఒక నిముషం వినండి. Will you able to listen atleast ? మినిష్టర్‌గారూ, మీరు కాపీ సర్క్యులేట్ చేయగలరా?

శ్రీ కె. జానారెడ్డి : అప్పుడే గౌరవ సభ్యులందరికీ, ఇతర మిత్రులందరికీ మినిష్టర్ రోషయ్యగారు రిక్వెస్ట్ చేశారు. మీకు తగినటువంటి పూర్తి అంశాలతో స్టేటుమెంటు ఇవ్వడానికి సమయం ఇవ్వండని కోరాం . అయితే ఇప్పుడే హౌస్‌లోనే కావాలని గౌరవ సభ్యులు కోరారు. ఇంత అర్జెంటుగా వారి కోరిక మేరకు చాలా తొందర తొందరగా స్టేటుమెంటును తయారుచేయడం జరిగింది, చేతితో వ్రాసుకుని వచ్చాం . ఈ స్టేటుమెంటు కాపీలు రేపు మీకందరికీ అందజేస్తాం . వారు కోరిన విధంగా, మీరు ఆదేశించిన విధంగా ఈ స్టేటుమెంటు ఇవ్వడం జరుగుతుంది.

CHAIRMAN : O.K., Statement can be provided tomorrow. Now, the House is adjourned to meet again tomorrow at 8.30 a.m.

**(The House then adjourned at 1.34 p.m. to meet again at 8.30 a.m. on 20-07-2007)**